RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ | 02 అక్టోబర్ 2025 గురువారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:104

## దసరా శుభాకాంక్షలు



దసరా పండుగ(విజయదశమి) సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో దసరాకు ప్రత్యేక స్థానం ఉందన్నారు.

చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా దసరా పండుగను విజయదశమి పేరుతో దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నారని అన్నారు.

తెలంగాణ సబ్బండ వర్గాల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు.

శమిపూజ చేసి జమ్మి ఆకును బంగారంగా భావించి అలాయ్ బలాయ్ తీసుకోవడం.. పెద్దల ఆశీర్వాదం తీసుకోవడం.. శుభసూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవడం తెలంగాణకు ప్రత్యేకమని సీఎం గుర్తు చేశారు.

తెలంగాణ అప్రతిహత విజయాలతో అభివృద్ధి సాధించాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలతో ఈ పండుగ జరుపుకోవాలని ముఖ్యమంత్రి ఆ దుర్గామాతను ప్రార్థించారు.

## విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొంగులేటీ





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** విజయదశమి సందర్భంగా బుధవారంనాడు హైదరాబాద్ లోని నివాసంలో కుటుంబ సమేతంగా ఆయుధ పూజ నిర్వ హించిన మంత్రి పొంగులేటీ శ్రీనివాస్ రెడ్డి ఈ పందర్భంగ మాట్లాడుతూ ఈ ఆయుధ పూజ వెనుక ఒక గొప్ప సందేశం ఉంది. మనకు ఆహారం అందించే హలం, మనం ప్రయాణించే వాహనం, దేశాన్ని కాపాడే ఆయుధం సాధనం ఏదైనా అది దైవస్వరూపమే. అర్జునుడు వనవాసంలో దాచిన తన ఆయుధాలను విజయదశమి రోజునే తిరిగి పొందారని, అందుకే ఈ రోజు విజయం, శౌర్యం, ధర్మయుద్ధం యొక్క ప్రతీకగా నిలిచిందని చరిత్ర మనకు తెలియజేస్తుంది. దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యంతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా విరాజిల్లుతూ, అన్ని రంగాల్లో ప్రగతి సాధిస్తూ దేశానికే ఆదర్శంగా నిలవాలని కోరుకుంటూ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రజాబలం

**02 అక్టోబర్ 2025 గురువారం**


## ఐక్యరాజ్యసమితి పెద్దరికం ఏమైంది

ప్రపంచంలో అశాంతి పడగవిప్పి బుసలు కొడుతున్నది. గాజాలో రక్తపాతమైనా,-ఇజ్రాయి ల్-హమాస్‌ల పోరాటమైనా, ఇరాన్‌పై అమెరికా, -ఇజ్రాయిల్ దాడులైనా, భారత్‌లోని పహల్గాంలో పాక్ ఉగ్రవాదులు సాగించిన నరమేథమైనా, రష్యా-, ఉక్రెయిన్ దేశాల మధ్య సంవత్సరాల తరబడి కొనసాగుతున్న భీకర యుద్ధం ఇలా ఏదీ తీసుకున్నా ప్రపంచంలో అశాంతి పవనాలు వీచేలా చేస్తున్నాయి.అమెరికా అ ధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన లక్ష్య సాధన కోసం ప్రపంచ దేశాలపై అధిక సుంకాలు విధించి ట్రేడ్ వార్‌కు తెర తీశారు. నేపాల్ వంటి దేశాలు ప్రజాగ్రహజ్వాలల్లో చిక్కుకున్నాయి. గతంలో శ్రీలంక, బంగ్లాదేశ్ వంటి దేశాల్లో ప్రజల తిరుగుబాటుతో ప్రభుత్వాలే పతనమయ్యాయి. ఈ దెబ్బకు ప్రపంచంలో పలు దేశాలు ఆర్థికంగా చితికిపోయాయి. ఒక వైపు యుద్ధాలతో.. మ రో వైపు అగ్రరాజ్యాల ఆధిపత్య ధోరణులతో ప్రపంచ శాంతికి తీవ్ర విఘాతం కలుగుతున్నది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపుల పర్వం.. భారత్‌కు చైనాను దగ్గరయ్యేలా చేసింది. మూడు బలమైన దేశాలైన భారత్, రష్యా, చైనాలు ఏకమైతే అమెరికాకు దీర్ఘకాలంలో ఎదురయ్యే సమస్యల గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. బ్రిక్స్ దేశాల బలోపేతం ఏక ధృవ ప్రపంచ విచ్ఛిన్నానికి మార్గం సుగమం చేస్తుంది. ట్రంప్ విధిస్తున్న టారిఫ్‌ల వల్ల ప్రపంచ వాణిజ్య రంగం అతలాకుతలం కావడమే కాకుండా ట్రేడ్ వార్ వల్ల వివిధ దేశాల మధ్య సం బంధాలు దెబ్బతింటున్నాయి. ఇటీవల ఖతార్‌పై ఇజ్రాయిల్ ఆకస్మికంగా వైమానిక దాడులు జరపడం ఆశ్చర్యం కలి గించింది. దీంతో వర్తమాన ప్రపంచం అశాంతికి నిలయంలా మారిపోయింది.ఈ పరిస్థితులను ఇలాగే వదిలేస్తే మూడో ప్రపంచ యుద్ధాన్ని ఏరికోరి ఆహ్వానించడమే అవుతుంది. శాంతి భద్రతలు కరువైతే యుద్ధోన్మాదం విలయతాం డవం చేయక తప్పదు. ఎక్కడైతే శాంతి సుస్థిరతలకు భంగం వాటిల్లుతుందో, అక్క డ అభివృద్ధి కుంటుపడుతుంది. ఇప్పటి వరకు జరిగిన యుద్ధాలు, పలుదేశాల మధ్య సంఘర్షణలు ఈ విషయాన్ని స్ప ష్టంగా తెలియజేసున్నాయి. ప్రపంచంలోని ఇప్పటికీ చాలా దేశాల్లో ప్రజలు జీవించడానికి కనీస మౌలిక సదుపాయాలు లేవు. ఆకలి, దరిద్రం, నిరుద్యోగం, నిరక్షరాస్యత, అవినీతి వంటి పలు అంశాలు ప్రజలను పట్టి పీడిస్తున్నాయి. మూలిగే నక్కపై తాటి పండు పడిన చందంగా సామ్రాజ్య విస్తరణ కోసం వివిధ దేశాల మధ్య జరిగే యు ద్ధాల వలన ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. ఇక భా రతదేశం కూడా అనేక దండయాత్రలకు గురైంది. స్వాతంత్ర్యానంతరం కూడా చై నా, పాకిస్తాన్ దేశాలతో భారతదేశం అనేక ఇబ్బందులకు గురికావడం చూస్తునే ఉన్నాం. భారతదేశం ప్ర పంచంలో అత్యధిక జనాభా గల ప్రజాస్వామ్య దేశం. అణ్వస్త్ర సామర్థ్యం కలిగిన బాధ్యతాయుతమైన దేశం. ప్రపంచ దేశాలతో వి స్తృ తమైన వాణిజ్య సంబంధాలు కలిగి, 4.19 ట్రిలియన్ డాలర్లతో నాల్గవ బలమైన ఆర్థిక వ్యవస్థగా అవతరించిన భారత్‌కు ఇతర దేశాల సమస్యలను పరిష్కరించగల నేర్పు, ఓర్పు ఉన్నాయి. అం దుకే రష్యా, ఉక్రెయిన్ల మధ్య యుద్ధాన్ని నిలువరించడానికి భారత్ మధ్యవర్తిత్వం వహించాలని కొన్ని ప్రపంచ దేశాలు భావిస్తున్నాయి. రష్యా చమురును కొనుగోలు చేసే దేశాల్లో భారత్ ముందు వరుసలో ఉంది. అందువల్లే రష్యా-, ఉక్రెయిన్ల మధ్య యుద్ద విరమణకు మన దేశం పూర్తి స్థాయిలో చొరవ తీసుకునే అవకాశం ఉండడం లేదు.రష్యా వద్ద భారత్ చమురు కొనుగోలు చేయడమే ఉక్రెయిన్-, రష్యాల మధ్య యుద్ద విరమణ జరగకపోవడానికి కారణమని ట్రంప్ చేస్తున్న వ్యాఖ్యలు అర్థ రహితం. నోబెల్ శాంతి బహుమతి కోసం ఆరాటపడుతున్న రష్యా-, ఉక్రెయిన్ యుద్ధం విషయంలో మాత్రం ఏం చేయలేకపోతున్నారు. అయితే ఈ ఏడాది చి వర్లో లేదా వచ్చే ఏడాది ప్రథమార్థంలో ర ష్యా, ఉక్రెయిన్ యుద్ధానికి చరమగీతం పా డే అవకాశముంది. ఇదే గనుక జరిగితే ప్ర పంచం ఒక గండం నుంచి బయటపడిన ట్లే. ఇక భారత్ భవిష్యత్తులో ప్రపంచంలో శాంతి స్థాపన విషయంలో కీలక భూమిక పోషించే అవకాశముంది. పాలస్తీనా విషయంలో భారత్ తన విదేశాంగ విధానం మార్చుకుని ఇజ్రాయిల్‌కు మద్దతు పలకడాన్ని పలు రాజకీయ పక్షాలు ఇప్పటి వ రకు విమర్శించాయి. అయితే గాజాపై ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులకు వ్యతిరేకంగా, పాలస్తీనాకు మద్దతుగా ఇటీవల ఐక్యరాజ్య సమితిలో భారత్ ఓటు వేయడం గమనార్హం. భారత్ శాంతి కాముక దేశమ ని ఈ పరిణామం నిరూపించింది. ప్ర పంచ వ్యాప్తంగా భారత్‌కు పెరుగుతున్న ఆ దరణ దృష్ట్యా.. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు వీటో హక్కు దక్కాల్సిన అవసరముంది. ఐక్యరాజ్య సమితి ఆ విర్భావ సమయంలో 51 దేశాలకు సభ్యత్వముంటే ఇప్పుడా సంఖ్య 193కు పె రిగింది. భద్రతా మండలిలో 15 సభ్య దేశాలుంటే.. వీటిలో అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్స్, బ్రిటన్‌లు శాశ్వత సభ్య దేశాలుగా అధికారం చెలాయిస్తుండడంతో ఐక్యరాజ్యసమితి ప్రేక్షక పాత్రలా మారిపోయింది. ప్రపంచంలో శాంతి స్థాపనే ధ్యేయంగా ఉ న్నత ఆశయాలతో ఏర్పడిన ఐరాస సంస్థ ఇలా నిస్తేజంగా మారడం ఘోరవైఫల్యం కింద లెక్కకట్టొచ్చు. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన హసీనా ప్ర భుత్వాన్ని కూల్చినప్పుడు ప్రపంచ దేశాల ను శాసిస్తున్న పెద్దరికం ఎక్కడికి పోయింది? గాజా విషయంలో ఐక్యరాజ్యసమితి పాత్ర ఎంత? దశాబ్దాల తరబడి భారత్ పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదంతో యుద్ధం చేస్తున్నా మౌనంగా ఉండడంపై ఐరాస సమాధానం చెప్పాల్సిందే. ప్రస్తుత ప్రపంచ పోకడలు అత్యంత ప్రమాదకరంగా తయారయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రపంచ సమస్యల పరిష్కారం విషయంలో భారత్‌కు తగిన ప్రాధాన్యత ఇ వ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న వి షయం తెలుసుకోవాలి.

# చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక

**విజయ దశమిప్రజలందరికీ విజయ దశమి దసరా శుభాకాంక్షలు**

**- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

**సెక్రటేరియట్ లోని తన ఛాంబర్లో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

**పూజలో పాల్గొన్న ఆర్ అండ్ బి,సినిమాటోగ్రఫీ శాఖల ఉన్నతాధికారులు**



హైదరాబాద్: విజయదశమి పురస్కరించుకుని డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్ లో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి,సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి,ఆర్ అండ్ బి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎం.డి సిహెచ్.ప్రియాంక,ఆర్ అండ్ బి ఈఎన్సి లు మోహన్ నాయక్,జయ భారతి,సి.ఈ లు రాజేశ్వర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,బి.వి రావు,లింగారెడ్డి,కిషన్ రావు,పలువురు ఆర్ అండ్ బి అధికారులు,రాష్ట్ర సచివాలయ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,జనరల్ సెక్రటరీ ప్రేమ్ పలువురు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.."విజయ దశమి శుభ సందర్భంగా ఆర్ అండ్ బి,సినిమాటోగ్రఫీ శాఖల అధికారులు,ఉద్యోగులు,తెలంగాణ ప్రజలందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. చెడుపై..మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ పర్వదినాన్ని జరుపుకుంటాం. ప్రజా ప్రభుత్వంలో ఆ దుర్గామాత ఆశీర్వాదాలతో ప్రతి ఇంట్లో సుఖశాంతులు, ఐశ్వర్యం నెలకొనాలని,ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అమ్మ వారిని ప్రార్థిస్తున్నాను." అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.అంతకు ముందు మినిస్టర్స్ క్వార్టర్స్ లోని తన క్యాంపు కార్యాలయంలో వాహన,ఆయుధ పూజ నిర్వహించారు. మంత్రి స్టాఫ్, గన్ మెన్ లు,పోలీస్ ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్రానిదే

- × రాష్ట్రంలో బీసీఈ ముస్లింలకు సంబంధించినదే.
- × ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ కు మాత్రమే ఆనాడు పరిమితం చేశారు.
- × ఈనాడు వాళ్లకు రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తున్నారు.
- × దీనికి బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది..
- × బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు



కరీంనగర్ (హైదరాబాద్ ) అక్టోబర్ 1 స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా అభ్యర్థుల ఎంపిక కార్యక్రమం మొదలైంది, ముందు జడ్పీటీసీ అభ్యర్థులను డిక్లేర్ చేయాలి. ఏకగ్రీవంగా ఉన్న చోట బి.ఫాం ఇవ్వాలి. వార్డు మెంబర్ నుండి జడ్పీటీసీ దాకా అన్ని స్థానాల్లో బీజేపీ పోటీ చేస్తుంది. అత్యధిక స్థానాలను సాధిస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు తెలిపారు. కరీంనగర్ లో మీడియాతో మాట్లాడుతూకాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓట్లు అడిగే అర్హత లేదు. స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన పార్టీ బీఆర్ఎస్. కేంద్ర నిధులను దారి మళ్లించి గ్రామాలను దెబ్బతీశారు. నాడు సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి కల్పించారని విమర్శించారు.. తాజామాజీ సర్పంచులు పడిన యాతన వర్ణణాతీతం. పంచాయతీలకు కరెంట్ బిల్లులు కూడా కట్టలేని దుస్థితి తెచ్చారు. కాంగ్రెస్ అనేక వాగ్దానాలు చేసింది. రైతు భరోసా ఇయ్యడం లేదు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద కేంద్రం క్రమం తప్పకుండా రైతుల అకౌంట్లో నిధులు జమ చేస్తోంది. ఉచితంగా బియ్యం అందిస్తోంది. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే. రోడ్లు, నర్సరీలు, ఇంటింటికీ నీళ్లు సహా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులతో జరుగుతున్నవే.బీఆర్ఎస్ రాష్ట్రాన్ని దోపిడీ చేస్తే.... కాంగ్రెస్ పార్టీ మోసాలు చేస్తోంది. బీజేపీ మాత్రం అభివృద్ధిపైనే మాట్లాడుతోందన్నారు. బీజేపీని ఆదరించాలని కోరుతున్నా. గ్రామాలకు రూ.40 వేల కోట్లు ఎరువుల పేరుతో సబ్సిడీ ఇస్తోంది. ఎరువుల పంపిణీ చేతగాక కృత్రిమ కొరతకు పూర్తి బాధ్యులు కాంగ్రెస్ దే. మొన్ననే లక్ష మెట్రిక్ టన్నుల యూరియా వచ్చింది. ఖరీఫ్ సీజన్ లో పూర్తిస్తాయిలో ఎరువులను పంపిణీ చేస్తున్నాం. బీజేపీని గెలిపిస్తే కేంద్ర నిధులు తీసుకొస్తామని తెలిపారు.. గ్రామాలు బాగుపడాలంటే బీజేపీని గెలిపించండి. 42 శాతం రిజర్వేషన్ల సవరణ అప్పుడే చేస్తే ఈ సమస్య వచ్చేది కాదు. స్థానిక ఎన్నికలు నిర్వహించాలనే చిత్తశుద్ధి లేదు కాబట్టే రెండేళ్ల జాప్యం చేశారు. హైకోర్టు ఆదేశించినందునే తప్పనిసరై ఇష్టం లేకపోయినా ఎన్నికలు నిర్వహిస్తున్నారు. కేంద్ర నిధుల కోసమే నిర్వహిస్తున్నారు. బీజేపీ బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉంది. ఎన్నికలు జరగాలన్నదే బీజేపీ అభిమతం. కోర్టుకు కాంగ్రెస్ నేతలే వెళ్లినట్లున్నారు. రాజ్యాంగ బాధ్యతను కాంగ్రెస్ తీసుకోవాలి. ఎన్నికలు జరిపి తీరాలని కోరుతున్నా.దేశంలో రిజర్వేషన్లకు సంబంధించి వివిధ రాష్ట్రాల్లో అనేక సామాజిక సమస్యలుంటాయి. రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్రానిదే. రాష్ట్రంలో బీసీఈ ముస్లింలకు సంబంధించినదే. ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ కు మాత్రమే ఆనాడు పరిమితం చేశారు. కానీ ఈనాడు వాళ్లకు రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తున్నారు. దీనికి బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. స్థానిక ఎన్నికలపై కోర్టు ఏ విధంగా స్పందిస్తోందో వేచి చూడాలి. కోర్టు తీర్పును ముందుగా ప్రిడిక్ట్ చేయలేం.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో బీఆర్ఎస్ అవినీతి పాల్పడింది. ఈ ప్రాజెక్టు మొత్తం విచారణ చేయాలి. కానీ మేడిగడ్డ, సుందిళ్లకే పరిమితం చేయడం సరికాదు. ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదిక ప్రకారం వాటిని రిపేర్ చేయాలి. పార్టీ ఫిరాయింపులకు బీజేపీ వ్యతిరేకం. పార్టీని వీడేటప్పుడు రాజీనామా చేయాలన్నదే మా అభిమతం.

# 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలిచ్చాం: చంద్రబాబు



విజయనగరం అక్టోబరు 1 ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా తమ ప్రభుత్వం ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని, మానవతా దృక్పథంతో సంక్షేమ పాలన అందిస్తోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. విజయనగరం జిల్లా దత్తి గ్రామంలో నిర్వహించిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని, లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.ప్రతి నెలా ఒక గ్రామానికి నేరుగా వచ్చి పింఛన్ల పంపిణీని పర్యవేక్షిస్తున్నానని, అందులో భాగంగానే దత్తి గ్రామానికి వచ్చానని చంద్రబాబు తెలిపారు. దేశంలోని 29 రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్ వంటి పెద్ద రాష్ట్రంలో కేవలం రూ.500 మాత్రమే పింఛను ఇస్తున్నారని, కానీ ఏపీలో మాత్రం తాము అత్యధికంగా అందిస్తున్నామని పోల్చి చెప్పారు. రాష్ట్రంలో ప్రతి వంద మందిలో 13 మందికి పింఛను అందుతోందని, అందులో 59 శాతం మహిళలేనని వివరించారు.కూటమి ప్రభుత్వం ప్రకటించిన "సూపర్ సిక్స్" పథకాలను సూపర్ హిట్ చేశామని, అన్ని హామీలను అమలు చేస్తున్నామని ఆయన అన్నారు. మహిళల కష్టాలు తీర్చేందుకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. "స్త్రీ శక్తి" పథకం కింద ఆగస్టు 15న ప్రారంభించిన ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కేవలం 45 రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా 10 కోట్ల మంది మహిళలు వినియోగించుకున్నారని తెలిపారు. డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చిందే తెలుగుదేశం ప్రభుత్వమని గుర్తుచేశారు.రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని చంద్రబాబు అన్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం విజయనగరం జిల్లా గజపతినగరం మండలం దత్తి గ్రామంలో 'పేదల సేవలో' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు నేరుగా పెన్షన్లు అందజేశారు. కిడ్నీ వ్యాధిగ్రస్తుడు పొంతూరు అప్పలరాజు ఇంటికెళ్లి పింఛను అందించారు. 'సూపర్ సిక్స్ సూపర్ హిట్'గా మారిందని, దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమమని ముఖ్యమంత్రి తెలిపారు. ఉదయం 11 గంటలకే రాష్ట్రవ్యాప్తంగా 82 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తయ్యిందని అధికారులు తెలిపారు.విశాఖపట్నం నుంచి హెలికాప్టర్‌లో దత్తి గ్రామానికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రజ వేదికలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ప్రసంగించారు. గ్రామంలోని వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తదితరులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల సమస్యలు విన్నారు. ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. "అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందిస్తున్నాం. 63 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నాం. హెల్త్ ఇన్సూరెన్స్ కూడా తీసుకొచ్చాం" అని చెప్పారు. ఏటా రూ.32,143 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు.గత వైసీపీ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. తమ ప్రభుత్వం ప్రజాభివృద్ధికి కట్టుబడి ఉందని చెప్పారు. పెన్షన్ పెంచడం, ఒకటో తేదీ సెలవు రోజు ముందు రోజు పంపిణీ చేయడం వంటి చర్యలు దేశ చరిత్రలో మొదటిసారి అంటూ ప్రస్తావించారు. "పేదల సేవ దేవుని సేవ" అనే సూత్రంతో పని చేస్తున్నామని, ఈ పథకం పేదలకు అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. దేశంలో 29 రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్‌లో కేవలం రూ.500 పెన్షను మాత్రమే ఇస్తున్నారని, ఆంధ్రంలో మాత్రం వందలో 13 మందికి (59% మహిళలు) పెన్షన్లు అందుతున్నాయని వివరించారు.ఒక్క పెన్షన్లతోనే సరిపోకుండా 'సూపర్ సిక్స్ సూపర్ హిట్' పథకాలన్నీ అమలు చేశామని చెప్పారు. దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు అందించామని, ఇప్పుడు ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు ఇస్తున్నామని తెలిపారు. స్త్రీ శక్తి పథకం కింద ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, 45 రోజుల్లో 10 కోట్ల మంది మహిళలు ప్రయోజనం పొందారని పేర్కొన్నారు. "రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చు" అని గుర్తు చేశారు. ఆదాయాన్ని పెంచడంపై దృష్టి సారించిన సీఎం, "రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది. రైతు ఆదాయం పెరగాలి" అని అన్నారు. ఒకప్పుడు రైతును పట్టించుకోలేదని, ఆహారపు అలవాట్లు మారాలని సూచించారు. విజయనగరం జిల్లా పేదరికంలో ఉందని, తగిన సాగునీరు లేదని, కానీ కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని తెలిపారు. రైతు భరోసా పథకం కింద ఇప్పటికే ఒక్కొక్క రైతుకు రూ.6 వేలు వేశామని, మరో రూ.14 వేలు వేస్తామని ప్రకటించారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని, ఏడాదిలోనే మెగా డీఎస్సీ నిర్వహించామని చెప్పారు. "యువతకు అండగా ఉంటా. ఉద్యోగాలు కల్పించే బాధ్యత నాది" అని స్పష్టం చేశారు. ఇప్పటికే రైతు భరోసా కింద ప్రతి రైతుకు రూ.6,000 జమ చేశామని, త్వరలోనే మరో రూ.14,000 అందిస్తామని హామీ ఇచ్చారు. యువతకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత తనదని చెబుతూ, ఏడాదిలోనే మెగా డీఎస్సీ నిర్వహించామన్నారు. ఈ 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలిచ్చామని తెలిపారు. రాష్ట్రానికి ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, వీటి ద్వారా 9 లక్షల ఉద్యోగాలు వస్తాయని సీఎం ధీమా వ్యక్తం చేశారు.

# మండలిలో బలం కోసం కసరత్తు

విజయవాడ, అక్టోబరు 1, ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని పూర్తిగా నిర్వీర్యం చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలాన్ని కూడా తీసుకొని గట్టిగానే పోరాడుతోంది. ఏపీ శాసనసభలో ఆ పార్టీకి సంఖ్యా బలం తక్కువ. కానీ శాసనమండలి వేదికగా ప్రభుత్వ నిర్ణయాలను తప్పుపడుతోంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పావులు కదుపుతోంది. ముఖ్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లులను అడ్డుకుంటుంది. ఈ క్రమంలో తాజాగా రాజకీయ హింసలో బలైన ఓ వ్యక్తి కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలనుకున్న కూటమి ప్రభుత్వానికి శాసనమండలిలో చుక్కెదురు అయ్యింది. ఆ బిల్లును శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంది. ఈ క్రమంలోనే కూటమి పునరాలోచనలో పడింది. 2019లో వైసీపీఅధికారంలోకి వచ్చిన తర్వాత ఇదే పరిస్థితి ఎదురయింది. శాసనసభలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన బలం ఉంది. కానీ శాసనమండలిలో మాత్రం తెలుగుదేశం పార్టీ హవా కొనసాగింది. ఈ క్రమంలో మూడు రాజధానులకు సంబంధించిన బిల్లు శాసనమండలిలో ఆమోదానికి నోచుకోలేదు. టిడిపి ఎమ్మెల్సీలు అడ్డుకోవడంతో ఆ పరిస్థితి ఎదురయింది. దీనిని తీవ్ర అవమానంగా భావించారు అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి. ఏకంగా శాసనమండలి రద్దుకు శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించారు. కేంద్ర ప్రభుత్వం వద్ద ఆ నిర్ణయం పెండింగ్లో ఉండిపోయింది. అయితే ఇప్పుడు అదే పరిస్థితి టిడిపి కూటమికి ఎదురు కావడంతో.. ఏం చేయాలన్న ఆలోచనలో ఉంది కూటమి ప్రభుత్వం.అయితే తాజాగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఏసురత్నం కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయ హింసలో చనిపోయిన వ్యక్తి కుమారుడికి ఉద్యోగం ఇవ్వడంలో తప్పు లేదని వ్యాఖ్యానించారు. దీంతో ఆయన విషయంలో చర్చ ప్రారంభం అయ్యింది. ఆయన పార్టీ మారే ఉద్దేశంతో ఉన్నారని ప్రచారం జరుగుతోంది. ఎప్పుడైతే బిల్లుకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పావులు కదిపిందో.. అప్పుడే టిడిపి కూటమి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలను ఆకర్షించే ప్రయత్నం చేసిందని టాక్ వినిపిస్తోంది. ఈ క్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఏసురత్నం ఈ తరహా వ్యాఖ్యలు చేయడం హాట్ టాపిక్ అవుతోంది. ఏసు రత్నం పోలీస్ శాఖలో పనిచేసేవారు. వడ్డెర కులానికి చెందిన ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి 2019లో పోటీ చేశారు. ఓటమి చవి చూడడంతో జగన్మోహన్ రెడ్డి ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. అయితే తాజాగా మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. ఆయన మనసు మారినట్లు సమాచారం.వచ్చే శాసనసభ సమావేశాల నాటికి శాసనమండలిలో టిడిపి కూటమికి స్పష్టమైన ఆధిక్యత లభించేలా పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఏడుగురు ఎమ్మెల్సీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. మరికొందరు పదవీ విరమణ చేశారు. ఇంకొందరు కూటమితో టచ్ లో ఉన్నారు. దీంతో ఓ నలుగురు ఎమ్మెల్సీలను ఇటు వైపు లాక్కుంటే.. తప్పకుండా శాసనమండలి కూటమి చేతిలోకి రావడం ఖాయం. అయితే తాజాగా వైసీపీ ఎమ్మెల్సీ ఏసురత్నం వ్యాఖ్యలతో ఒకరు ఖాయమని తెలుస్తోంది. మిగతా ముగ్గురు ఎవరన్నది తేలాల్సి ఉంది.

## శిద్ధా రాఘవరావుకు రాని గ్రీన్ సిగ్నల్

ఒంగోలు, అక్టోబరు 1, మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు తెలుగుదేశం పార్టీలో చేరాలనుకున్నారు. అయితే ఆయన చేరికకు మాత్రం గ్రీన్ సిగ్నల్ దొరకలేదని తెలిసింది. అందుకే శిద్ధా రాఘవరావు రాజకీయాలకు దూరంగా ఉంటున్నారని తెలిసింది. శిద్ధా రాఘవరావు ప్రస్తుతం తన వ్యాపారాలకే పరిమితమయ్యారు. ప్రకాశం జిల్లాలో గ్రానైట్ సంస్థల వ్యాపారాన్నినిర్వహిస్తూ ఆయన సమయాన్ని గడుపుతున్నారు. అదే సమయంలో తన సామాజికవర్గానికి చెందిన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అంతే తప్ప రాజకీయ కార్యక్రమాల్లో మాత్రం ఆయన పాల్గొనడం లేదు. ఆయన ఆర్థికంగా స్థితిమంతుడు కావడంతో పాటు వైశ్య సామాజికవర్గానికి చెందిననేత కావడంతో సహజంగా రాజకీయ పార్టీలు ఆయన చేరికకు స్వాగతం చెబుతాయి. 2014 ఎన్నికల్లో శిద్ధా రాఘవరావు దర్శి నియోజకవర్గం నుంచి పోటీ చేసి టీడీపీ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. తర్వాత చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో స్థానం దక్కించుకున్నారు. ఐదేళ్ల పాటు శిద్ధా రాఘవరావు మంత్రిగా ఉన్నారు. తర్వాత 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. తర్వాత శిద్ధారాఘవరావుకు చెందిన గ్రానైట్ కంపెనీలపై భారీగా జరిమానాలను విధించింది. దీంతో శిద్ధా రాఘవరావు కుటుంబం టీడీపీని వదిలి పెట్టి వైసీపీలో చేరింది. వైసీపీలో పెద్దగా యాక్టివ్ గా లేకపోయినప్పటికీ శిద్ధా రాఘవరావు వైసీపీలో చేరడంతో మొన్నటి ఎన్నికల్లో దర్శి నియోజకవర్గం నుంచి గొట్టిపాటి కుటుంబానికి చెందిన గొట్టిపాటి లక్ష్మికి చంద్రబాబు సీటు కేటాయించారు. దీంతో శిద్ధా రాఘవరావును ఒంగోలు పార్లమెంటుకు పోటీ చేయించాలని చూసినా కుదరలేదు. ఇక 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శిద్ధా రాఘవరావు రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఒక దశలో చంద్రబాబు నాయుడును కలిసి తిరిగి టీడీపీలో చేరాలని భావించినా అందుకు కీలక నేత ఒకరు అంగీకరించలేదని సమాచారం. వైసీపీకి రాజీనామా చేశారు. శిద్ధా రాఘవరావు రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు.

వైశ్య సామాజికవర్గం కార్యక్రమాల్లోనే ఆయన పాల్గొంటున్నారు. దీంతో పాటు కూటమి ప్రభుత్వంలోని నేతలతో ఆయన టచ్ లో ఉంటున్నారని, అయితే ఆయన చేరిక మాత్రం ఇప్పట్లో ఉండదని మాత్రంచెబుతున్నారు. మొత్తం మీదశిద్ధా రాఘవరావు ఇప్పుడు ఏ పార్టీలో లేకుండా ఆయన తన పని తాను చూసుకుంటున్నారు.

# పెట్టుబడుల కోసం పరుగో... పరుగు

విశాఖపట్టణం అక్టోబరు 1, విశాఖలో అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సు జరగనుంది. ప్రతిష్టాత్మకంగా నిర్వహించి ఏపీకి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఇప్పటికే సీఎం చంద్రబాబు, నారా లోకేష్ బృందం సింగపూర్లో పర్యటించింది. అక్కడి పారిశ్రామికవేత్తలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించింది. అయితే తాజాగా విశాఖలో పెట్టుబడుల సదస్సుకు సంబంధించి ఢిల్లీ పర్యటనకు వెళ్తున్నారు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్. మధ్యాహ్నం కి ఢిల్లీ చేరుకొని.. ఢిల్లీలో భారత పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. ఐటిసి మౌర్యలో జరిగే సిఐఐ పార్ట్నర్షిప్ సమ్మిట్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారు. అక్కడే పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక విజ్ఞప్తి చేస్తారు. సీఐఐ ఆధ్వర్యంలో విశాఖలో జరగనున్న పెట్టుబడుల సదస్సుకు తరలిరావాలని కోరనున్నారు.విశాఖ పెట్టుబడుల సదస్సును ఏపీ ప్రభుత్వంప్రతి ష్టాత్మకంగా తీసుకుంటోంది. ముందుగానే సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే సీఎం చంద్రబాబు బృందం సింగపూర్ లో పర్యటించి అక్కడి పారిశ్రామికవేత్తలతో సమావేశం అయింది. విశాఖలో జరిగే పెట్టుబడుల సదస్సుకు వస్తే ఏపీ ప్రభుత్వం అన్ని విధాల ప్రోత్సాహాలు అందిస్తామని చెప్పారు సీఎం చంద్రబాబు. అంతకుముందు లండన్ లో పర్యటించారు నారా లోకేష్. అలాగే దావోస్ పర్యటనకు కూడా వెళ్లారు. ఆ సమయంలో కూడా దిగ్గజ పారిశ్రామికవేత్తలతో సమావేశం అయ్యారు. వారితో ప్రత్యేక రోడ్డు షో నిర్వహించారు. వాటి ఫలితాలు ఇప్పుడిప్పుడే కనిపిస్తున్నాయి. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. విశాఖ సదస్సుతో భారీగా పెట్టుబడులు తేవాలన్నది ప్రభుత్వ ప్రణాళికగా తెలుస్తోంది.మరోవైపు ఏపీ మంత్రుల బృందం దక్షిణ కొరియాలో పర్యటించింది. విశాఖలో నిర్వహించనున్న పారిశ్రామిక పెట్టుబడుల సదస్సుకు తరలి రావాలని అక్కడి ప్రతినిధులను కోరారు మంత్రులు. మంత్రులు నారాయణ, బీసీ జనార్దన్ రెడ్డి తో పాటు సీనియర్ అధికారులు ఈ బృందంలో ఉన్నారు. దక్షిణ కొరియా రాజధాని సియోల్ లో ఎల్జి కంపెనీ ప్రతినిధులతో మంత్రుల బృందం సమావేశం అయింది. మరోవైపు విద్యుత్తు వస్తువుల తయారీకి సంబంధించి ఎల్ ఎస్ గ్రూప్ కంపెనీ ప్రతినిధులతో కూడా సమావేశం అయింది. మెడికల్, స్మార్ట్ సూట్ తయారీలో అగ్రగామిగా ఉన్న సు ఆల్ సంస్థ చైర్మన్ చివోంగు లీతో కూడా సమావేశం అయ్యింది మంత్రుల బృందం. వారంతా విశాఖ పెట్టుబడుల సదస్సుకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు మంత్రుల బృందం చెబుతోంది. మొత్తానికైతే విశాఖలో పెట్టుబడుల సదస్సును ప్రతిష్టాత్మకంగా తీసుకుంది ఏపీ ప్రభుత్వం. సీఎం చంద్రబాబు తో పాటు మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. మరి ఈ పెట్టుబడుల సదస్సులో ఏ స్థాయిలో.. పరిశ్రమలు ఏర్పాటుకు దిగ్గజ పారిశ్రామికవేత్తలు ముందుకొస్తారో చూడాలి.

క్వాంటం కంప్యూటింగ్ అంతా రెడీ

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు .. రాష్ట్ర వృద్ధి లక్ష్యాలను, పెట్టుబడుల ఆకర్షణ విధానాలను ఢిల్లీ వేదికగా జరిగిన సదస్సులో పారిశ్రామిక లోకానికి వివరించారు. ఢిల్లీలో జరిగిన కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ పార్టనర్షిప్ సమ్మిట్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు.. ఏపీలో ఉన్న పెట్టుబడి అవకాశాలను వెల్లడించారు. ఈ సందర్భంగా సన్రైజ్ ఆంధ్రప్రదేశ్ డాక్యుమెంటరీని సీఎం చంద్రబాబు ఆవిష్కరించిన తర్వాత మాట్లాడారు. ఆదాయాన్ని సృష్టించడం ద్వారానే ప్రజలకు మెరుగైన సేవలను అందించగలమని పేర్కొన్న చంద్రబాబు.. తద్వారా పేదరికాన్ని సమూలంగా నిర్మూలించగలమని స్పష్టం చేశారు. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ 8.25 శాతం వృద్ధిరేటును సాధించిందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 15 నెలల్లోనే పలు కీలక విధానాలను తీసుకువచ్చిందని వెల్లడించారు. సులభతర వాణిజ్యం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందని తేల్చి చెప్పారు. ఏపీ ఇప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్కు మారినట్లు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్లో ఏడోసారి సీఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహించబోతున్నట్లు తెలిపిన చంద్రబాబు.. రాష్ట్రాలను ప్రమోట్ చేయడానికి, పెట్టుబడులను ఆకర్షించడానికి సీఐఐ ఒక శక్తిమంతమైన వేదిక అని వెల్లడించారు.భారత్ నుంచి దావోస్ వెళ్తున్న నాయకుల్లో తాను ముందుంటానని.. సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రపంచ పారిశ్రామికవేత్తలతో తాము సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. రాష్ట్రాల భాగస్వామ్యం లేకుండా భారత దేశ వృద్ధి సంపూర్ణం కాదని ఈ సందర్భంగా చంద్రబాబు తేల్చి చెప్పారు. స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 నినాదంతో తాము ముందుకెళ్తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 2.47 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యాన్ని పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ లక్ష్య సాధన కోసం 10 నిర్దిష్ట విధానాలను అనుసరిస్తున్నామని చెప్పారు.ఆంధ్రప్రదేశ్లో ప్రస్తుతం ప్రైవేటు వ్యక్తుల భాగస్వామ్యంతో కూడిన సమ్మిళిత వృద్ధిరేటు (పీ4 విధానాన్ని) విధానం అమలు చేస్తున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. వెయ్యి కిలోమీటర్ల తీర ప్రాంతం ఆంధ్రప్రదేశ్కు ఉన్న అతిపెద్ద బలమని.. రాష్ట్రంలో ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. మరిన్ని ఎయిర్పోర్టులు నిర్మించాలని తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఏపీని ఉత్తమమైన లాజిస్టిక్స్కు కేంద్రంగా మార్చే యోచనలో ఉన్నట్లు వెల్లడించారు. స్పేస్ సిటీ, ఎలక్ట్రానిక్ సిటీ, డ్రోన్ సిటీ, ఏరో స్పేస్ సిటీ ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. జనవరి నాటికి అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ ఏర్పాటు చేస్తామని.. 2 ఏళ్లలో రాష్ట్రంలోనే క్వాంటం కంప్యూటర్ల తయారీని చేపడతామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# పాపం సుజనా చౌదరి



విజయవాడ, అక్టోబరు 1, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే సుజనా చౌదరి హ్యాపీగా లేరని తెలుస్తుంది. ఒకప్పుడు తెలుగుదేశం పార్టీలో టిక్కెట్లను ఇప్పించిన వ్యక్తి ఇప్పుడు బీజేపీలో టిక్కెట్ కోసం అడుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత ఎన్నికల్లో విజయవాడ పార్లమెంటు స్థానాన్ని సుజనా చౌదరి ఆశించారు. కానీ తెలుగుదేశం పార్టీకి పొత్తులో భాగంగా వెళ్లింది. మరొకస్థానమయినా కేటాయిస్తారనుకున్నారు. కానీ చివరకు బీజేపీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి సుజనా చౌదరిని పరిమితం చేసింది. రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించిన సుజనా చౌదరి ఇప్పుడు కేవలం పశ్చిమ నియోజకవర్గానికే లిమిట్ కావాల్సివచ్చింది. పార్టీ అధ్యక్ష పదవిని ఆశించినప్పటికీ అది మాధవ్ కు దక్కడంతో ఆయన హతాశులయ్యారు.ఇక బీజేపీ నుంచి రాష్ట్ర మంత్రివర్గంలో తనకు చోటు దక్కుతుందని భావించినప్పటికీ అది కూడా చివరకు దక్కలేదు. నామమాత్రపు ఎమ్మెల్యేగానే ఆయన మిగిలిపోవాల్సి వచ్చింది. గెలిచారు కాబట్టి విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో అడపా దడపా పర్యటిస్తున్న సుజనా చౌదరి ఎక్కువ సమయాన్ని హైదరాబాద్ లోనే గడుపుతున్నారని అంటున్నారు. ఆయన ఢిల్లీ ప్రయాణాలు కూడా పెద్దగా చేయడం లేదు. ఒకనాడు ఢిల్లీలో బీజేపీ పెద్దల వద్ద దగ్గరగా మసిలిన సుజనా చౌదరి నేడు పశ్చిమ నియోజకవర్గంలోని బీజేపీ ద్వితీయ శ్రేణి నేతలతో ముచ్చటించుకోవాల్సి వస్తుంది. ఇది ఆయనలోని అసహనం బయటకు అప్పుడప్పుడు కనిపిస్తుంది. బీజేపీపై ఆగ్రహమా? కూటమి ప్రభుత్వంపై కోపమా? అన్నది తెలియదు కానీ మొత్తం మీద ఆయన అసంతృప్తిలో ఉన్నారు. ఇటీవల ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి కూటమి ప్రభుత్వంపై సంచలన కామెంట్స్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదిహేడు నెలలు గడుస్తున్నప్పటికీ గత వైసీపీ ప్రభుత్వ పాలనలానే నడుస్తుందని అన్నారు. అమరావతి రైతుల సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదిహేడు నెలలవుతున్నా వారి సమస్యలను పరిష్కరించలేదన్నారు. రుషికొండ ప్యాలెస్ నిర్మాణంపై గతంలో విపక్షంలో ఉన్నప్పుడు అనేక విమర్శలు చేశామని, అయితే అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలవుతున్నప్పటికీ దానిపై ఇంతవరకూ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఇలా సుజనా చౌదరి తమ అక్కసును ఇలా వెళ్లగక్కుతున్నారని అంటున్నారు. మరి సుజనా చౌదరి ఆంతర్యమేంటో తెలియదు కానీ మొత్తం మీద ఆయన కొంత అసహనంగానే ఉన్నట్లు కనిపిస్తుంది.

# వీరభద్రస్వామి మిస్

విజయనగరం అక్టోబరు 1, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత కొందరు నేతలు కనిపించడం మానేశారు. రాజకీయాల నుంచి తప్పుకున్నారా? లేక కావాలనే బయటకు రావడం లేదా? అన్నది అర్థం కావడం లేదు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో వైసీపీ నేతలు యాక్టివ్ గా లేరు. గతంలో మంత్రులుగా పదవులు వెలగబెట్టిన వారు, కీలకమైన పదవులు దక్కించుకున్న వారు సయితం గత పదిహేడు నెలలుగా ముఖం చాటేస్తున్నారు. జగన్ ఎన్ని సార్లు క్రియాశీలకంగా వ్యవహరించాలని చెబుతున్నప్పటికీ వారిలో మార్పు రావడం లేదు. వారిలో కోలగట్ల వీరభద్రస్వామి ఒకరు. విజయనగరం నియోజకర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి పేరు కూడా వినిపించడం లేదు. కనిపించడం లేదు. . 2019 ఎన్నికల్లో కోలగట్ల వీరభద్రస్వామి విజయనగరం నియోజకవర్గం నుంచి వైసీపీ ఎమ్మెల్యేగా గెలుపొందారు. నాడు టీడీపీ సీనియర్ నేత అశోక్ గజపతి రాజు కుమార్తె అదితి గజపతి రాజును ఓడించి శాసనసభలోకి అడుగుపెట్టారు. అయితే కోలగట్ల వీరభద్రస్వామి వైశ్య సామాజికవర్గం కావడంతో జగన్ మంత్రివర్గంలో తనకు స్థానం దక్కుతుందని భావించారు. కానీ నాడు మాత్రం కోలగట్ల వీరభద్రస్వామికి జగన్ కేబినెట్ లో చోటు దక్కలేదు. నాడు విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ కు ఆ సామాజికవర్గం కోటాలో మంత్రి పదవి లభించింది. దీంతో ఆయన కొంత అసంతృప్తికి లోనయ్యారు. అయితే తర్వాత డిప్యూటీ స్పీకర్ పదవిని జగన్ కోలగట్ల వీరభద్రస్వామికి ఇచ్చి కొంత శాంతపర్చగలిగారు. 2024 ఎన్నికల్లో మరోసారి పోటీ చేసిన కోలగట్ల వీరభద్రస్వామి అదే ఆదితి గజపతి రాజుపై ఓటమి పాలయ్యారు. అప్పటి నుంచి ఆయన పార్టీ కార్యక్రమాలకు దూరంగానే ఉంటున్నారు. కోలగట్ల వీరభద్రస్వామి దూరంగా ఉండటానికి జగన్ పై కోపం కన్నా అదే జిల్లాకు చెందిన బొత్స సత్యనారాయణపై కోపమేనని పార్టీ నేతలే అంటున్నారు. కోలగట్ల వీరభద్రస్వామి తనకు నాడు మంత్రి పదవి దక్కకపోవడానికి బొత్స సత్తిబాబు కారణమని బలంగా నమ్మారు. ఇప్పుడు కూడా జిల్లాలో ఆయనను ఎమ్మెల్సీని చేసి, శాసనమండలిలో లీడర్ ఆఫ్ అపోజిషన్ గా చేయడాన్ని జీర్ణించుకోలేని కోలగట్ల వీరభద్రస్వామి పార్టీతో అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారని తెలిసింది. ఆయన వచ్చే ఎన్నికల్లోనూ పోటీ చేసేందుకు ఆసక్తి చూపడం లేదని, అందుకే పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారన్న కామెంట్స్ బలంగా వినిపిస్తున్నాయి.

# కాంట్రావర్శీలకు అనంతపురం ఎమ్మెల్యే

అనంతపురం, అక్టోబరు 1 పెద్ద హీరో కొత్త సినిమా రిలీజవుతోందంటే చాలు? ఆ ఎమ్మెల్యేకి వణుకు పుడుతోందట. నా ప్రమేయం ఉన్నా? లేకున్నా? ఏదోఒక గొడవ కొంప మీదికి వస్తోందంటూ? తల పట్టుకుంటున్నారట ఆ శాసనసభ్యుడు. జూనియర్ ఎన్టీఆర్, పవన్కళ్యాణ్ మధ్య నలిగిపోతున్నారు. కూటమి ఎమ్మెల్యేలు కొందరు కేరాఫ్ కాంట్రవర్సీ అవుతున్నారు. ఇందులో సీనియర్స్, సూపర్ సీనియర్స్ సంగతి ఎలా ఉన్నా? కొత్తగా వచ్చిన వాళ్ళు కూడా ఆ విషయంలో తగ్గేదేలే అంటుండటంతో? పార్టీలకు తలనొప్పులు పెరుగుతున్నాయి. అలాంటి వాళ్ళలో ఫస్ట్లైన్లో ఉంటున్నారు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్. రాప్తాడు మండలం బండమీద పల్లికి చెందిన దగ్గుపాటి.. తెలుగుదేశం పార్టీలో మొదటి నుంచి కీలకంగా ఉండేవారు. ఎంపీపీగా గెలిచారు. అయినా? 2024 ఎన్నికలకు రెండు నెలల ముందు నుంచి మాత్రమే ఆయన పేరు బాగా తెరపైకి వచ్చింది. టీడీపీ అధిష్టానం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వడం, కూటమి వేవ్లో గెలిచేయడం చకచకా జరిగిపోయాయి. అయితే.. గెలిచాకే దగ్గుపాటికి అసలైన సవాళ్ళు ఎదురవుతున్నాయి. మద్యం దుకాణాలు, సివిల్ మ్యాటర్లు, భూ పంచాయతీలు.. ఇలా ఒకటేంటి, అన్ని రకాల దందాల్లో ఆయన అనుచరులు తలదూర్చి దొరికిన కాడికి దోచుకుంటున్నారన్న ప్రచారం జోరుగా జరుగుతోంది.ఎమ్మెల్యే అనుచరులు పలువురి పేర్లు బయటికి వచ్చాయి కూడా. అదే సమయంలో ఎమ్మెల్యే మాట్లాడిన పలు ఆడియో కాల్స్ వెలుగు చూసి కలకలం రేపాయి. మరీ ముఖ్యంగా ఒకటైతే? కేవలం అనంతపురం నియోజకవర్గాన్నే కాకుండా మొత్తం రాష్ట్రాన్నే ఒక కుదుపు కుదిపేసింది. జూనియర్ ఎన్టీఆర్ నటించిన వార్ 2 సినిమా రిలీజ్ సందర్భంగా లీకైన ఆడియో కాల్ సంచలనం రేపింది. జూనియర్ ఎన్టీఆర్ని కించపరిచేలా ఒక అభిమానితో ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడిన మాటలు బయటికి లీకై? రచ్చకు దారితీశాయి. వాటిని ఎమ్మెల్యే దగ్గుబాటి వెంటనే ఖండించినా? ఈ వివాదం మొత్తం రెండు రాష్ట్రాల్లో జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్కు కోపం తెప్పించింది. ఎన్టీఆర్ అభిమానులు దగ్గుపాటి ఇంటిని ముట్టడించారు. దాదాపు నెలరోజుల పాటు ఆ వివాదం నడిచింది. ఇక తాజాగా వివాదం డిప్యూటీ సీఎం పవన్కళ్యాణ్కు సంబంధించినది. పవన్ నటించిన ఓజీ సినిమా విషయంలో కూడా వివాదంలో ఇరుక్కున్నారు ఎమ్మెల్యే దగ్గుపాటి. ఆయన పేరుతో? హీరో పవన్కు ఎక్స్లో శుభాకాంక్షలు తెలియజేయడమే కాకుండా ఈ సినిమా సూపర్ హిట్ అంటూ కామెంట్స్ వచ్చాయి. అదే సందర్భంలో అనంతపురం నగరంలోని అన్ని థియేటర్లు మన అదుపులోనే ఉన్నాయి, అన్నింటిలోనూ పవన్ కళ్యాణ్ సినిమాలు ఆడించాలంటూ అదే ఎక్స్ ఖాతా నుంచి మెసేజ్లు వచ్చాయి. దాంతో మొన్నటికి మొన్న ఎన్టీఆర్ సినిమాను వ్యతిరేకించడం, ఇప్పుడు పవన్ కళ్యాణ్ సినిమాకు అనుకూలంగా కామెంట్స్ చేయడం ఏంటంటూ? వివాదం మొదలైంది.అందునా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే కావడంతో దీనిపై రివర్స్ ట్రోలింగ్ మొదలైంది. ఈ విషయం తెలిసి ఒక్కసారిగా కంగుతిన్నారట ఎమ్మెల్యే. తనకు బీభత్సంమైన డ్యామేజ్ జరుగుతోందని గుర్తించి తానసలుఎలాంటి ట్వీట్స్ చేయలేదని క్లారిటీ ఇచ్చారు. వెంటనే ఆయన సోషల్ మీడియా టీం ఈ విషయం మీద పోలీసు కంప్లయింట్ కూడా ఇచ్చింది. ఎమ్మెల్యే పేరుతో ఎవరో.. ఫేక్ అకౌంట్ క్రియేట్ చేశారని, ఆ ఫేక్ నుంచే ఇలాంటి మెసేజ్లు పెడుతున్నారన్నది ఫిర్యాదు సారాంశం. ఇలాంటి మెసేజ్లను ఎవరూ నమ్మవద్దని ఆయన పదేపదే చెప్పుకోవాల్సి వచ్చింది. ఈ విషయంలో ఎమ్మెల్యే ప్రమేయం లేకున్నా ఆయన ఇరుక్కున్నారన్నది సన్నిహితుల మాట. ఇటు ఎన్టీఆర్ సినిమాకు నెగెటివ్, అటు పవన్ కళ్యాణ్ సినిమాకు పాజిటివ్ కామెంట్స్తో? అనంతపురం ఎమ్మెల్యేకు సినిమా గండం పొంచి ఉందన్న టాక్ వినిపిస్తోంది. ఆయన ప్రమేయం ఉందా లేదా అన్న చర్చను పక్కనపెడితే? పెద్ద హీరోల సినిమా విడుదలైన ప్రతిసారి ఆయనకు మాత్రం తిప్పలు తప్పడం లేదని చెప్పుకుంటున్నారు.

## దక్షిణ కొరియాలో నాలుగో రోజు కొనసాగుతున్న మంత్రి నారాయణ పర్యటన

సీయోల్ స్మార్ట్ సిటీల నిర్మాణం అధ్యయనం,రాష్ట్రానికి పెట్టుబడుల సాధన కోసం దక్షిణ కొరియాలో పర్యటిస్తున్న మంత్రి నారాయణ పర్యటన నాలుగో రోజు కొనసాగింది. సియోల్ సమీపంలో జరుగుతున్న స్మార్ట్ లైఫ్ వీక్ ఎక్స్ పో 2025 ను మంత్రి నారాయణ,సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు సందర్శించారు. వరల్డ్ స్మార్ట్ సిటీస్ ఆర్గనైజేషన్,సియోల్ మెట్రోపాలిటన్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు జరుగుతున్న ఎక్స్ పో నీ సందర్శించారు. ఫ్యూచర్ సిటీస్ లో ంఐ(ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్)థీమ్ తో ఎక్స్ పో జరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా 200 నగరాల నుంచి 300 ప్రముఖ కంపెనీలు,60,000 మంది హాజరు అవుతున్నారు. భవిష్యత్ స్మార్ట్ సిటీల నిర్మాణం,సుస్థిర ప్రజా జీవనంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్,రోబోటిక్ టెక్నాలజీని ఎలా ఉపయోగించాలని దానిపై ఎక్స్ పో నిర్వహణ జరిగింది. సిటీ నెట్ సీఈవో చాంగ్ జే బక్(ఇష్టజీనిణ తీజీవ - ఎనీని) తో మంత్రి నారాయణ సమావేశమయ్యారు.

# సమ్మె బాటలో వైద్య ఉద్యోగులు

ఏలూరు, అక్టోబరు 1, ఏపీలో వైద్య సేవలు నిలిచిపోనున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓపీ సేవలు నిలిపివేతకు పిలుపునిచ్చింది ఆంధ్ర ప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సంఘం. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు సమ్మెబాట పట్టేందుకు సిద్ధమయ్యారు. అందులో భాగంగా ఈరోజు నుంచి పీహెచ్సీలలో ఓపి సేవలో నిలిపివేస్తామని ప్రకటించారు. తమ సమస్యలను పరిష్కరించకపోతే దశలవారీగా ఇతర సేవలను సైతం నిలిపివేస్తామని హెచ్చరిస్తున్నారు. దీంతో ప్రజలు ఇబ్బంది పడే అవకాశం ఉంది. ప్రధానంగా గిరిజన, మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ వైద్యులు సేవలు నిలిపివేస్తే ఇబ్బందికర పరిస్థితులు తప్పవు.తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న వైద్యులు గత కొద్దిరోజులుగా కోరుతూ వచ్చారు. జీవో 99 ద్వారా తగ్గించిన ఇన్ సర్వీస్ పీజీ కోటాను తిరిగి ఇవ్వాలని, ప్రమోషన్లు కల్పించాలని, 104 సంచార చికిత్స అలవెన్సులు, నేషనల్ ఇంక్రిమెంట్లు, గిరిజన ప్రాంతాల్లో పనిచేసే వారికి 50 శాతం ప్రాథమిక వేతనాన్ని గిరిజన భత్యంగా ఇవ్వాలని డాక్టర్ల సంఘం డిమాండ్ చేస్తూ వస్తోంది. అయితే ఈ డిమాండ్లతోనే ఇప్పటికే వైద్య శిబిరాలతో పాటు సంచార సేవలను సైతం బహిష్కరించారు. ప్రభుత్వం తమ డిమాండ్లకు స్పందించకపోతే జిల్లా కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు, దీక్షలు చేపడతామంటున్నారు. అక్టోబర్ మూడున విజయవాడలో రాష్ట్రవ్యాప్తంగా పీహెచ్సీ వైద్యులతో పెద్ద నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆ రోజు నుంచి నిరవధిక దీక్షలు కూడా మొదలు పెట్టనున్నారు.అయితే ఇప్పటికే శాఖా పరమైన విధుల బహిష్కరణలో ఉన్నారు ప్రభుత్వ వైద్యులు పీహెచ్సీలకు ఆన్లైన్లో నివేదికలు పంపడం ఇప్పటికే మానేశారు. అధికారిక వాట్సాప్ గ్రూప్ లను కూడా బహిష్కరించారు. వైద్య శిబిరాలతో పాటు సంచార సేవలకు దూరంగా ఉంటున్నారు. ఈ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కు ఇప్పటికే అందించారు ప్రభుత్వ ఆసుపత్రుల డాక్టర్ల సంఘం ప్రతినిధులు. అయితే అత్యవసర విభాగం కావడంతో ఏపీ ప్రభుత్వం కూడా అప్రమత్తం అయ్యింది. ఎట్టి పరిస్థితుల్లో సమ్మెకు వెళ్లేందుకు వీలులేదని? అవసరం అనుకుంటే ఏస్మా ప్రయోగానికి కూడా సిద్ధంగా ఉన్నట్లు ప్రభుత్వం సంకేతాలు ఇస్తోంది.ఏపీ సివిల్ సర్వీసెస్ నియమావళి, అత్యవసర సేవల నిర్వహణ చట్టం ప్రకారం సమ్మెలు, సమ్మె నోటీసులు ఇవ్వడం నిషేధం. అత్యవసరమైన వైద్య సేవలకు ఎవరైనా ఆటంకం కలిగిస్తే అది సర్వీసు నియమావళిని ఉల్లంఘించినట్లు అవుతుంది. ఎస్మా ప్రకారం అది శిక్షించదగ్గ నేరం కూడా. అందుకే ఏపీ ప్రభుత్వం సీరియస్ గా ఉన్నట్లు సమాచారం. ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతూనే.. ఎస్మా ప్రయోగానికి సిద్ధంగా ఉన్నట్లు సంకేతాలు పంపుతోంది. ప్రస్తుతం వర్షాలు పడుతున్న దృష్ట్యా రోగాలు ప్రబులుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో సమ్మె చేయడం తగదని ప్రభుత్వం చెబుతోంది. మరి దీనిపై ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యులు ఎలా స్పందిస్తారో చూడాలి.

# బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలతో మంత్రి పొన్నం భేటీ



హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లోని అధికార నివాసంలో మంత్రి పొ?న్నం ప్రభాకర్ బీసీ నేతలతో కీలక సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు,ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు

తదితర అంశాల పై చర్చ జరిగింది. న్యాయపరమైన అంశాల్లో రిజర్వేషన్ల పై ఎలా ముందుకు వెళ్ళాలో సమావేశంలో చర్చించారు. 8 వ తేది నాడు కోర్టులో రిజర్వేషన్ల అంశంపై గెలిచి తీరుతాము . 42 శాతం రిజర్వేషన్లు

ఇచ్చి ఎన్నికలకు వెళ్తున్నాం. తమిళనాడు లో తరహాలో ఇక్కడ కూడా రిజర్వేషన్లు అమలు అవుతాయని అన్నారు.

తమిళనాడు లో ఇటీవల కోర్టు తీర్పు గవర్నర్,రాష్ట్రపతి వద్ద ఉన్న పెండింగ్ బిల్లులు మూడు నెలలకు మించి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసుకోవచ్చని ఉందనీ కోర్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణ లో కూడా రిజర్వేషన్లు అమలు జరుగుతుందని అన్నారుజ

ఈ సమావేశంలో పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, సీనియర్ నాయకులు వి. హనుమంతరావు, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్

యాదవ్, ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు ఈర్లపల్లి శంకరయ్య, ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ,మినరల్స్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# వంగాతో దీపికా చాలెంజ్...

హైదరాబాద్ అక్టోబరు 1, (న్యూస్ పల్స్) ఈమధ్య కాలం లో వివాదాలకు కేర్ ఆఫ్ అడ్రస్ గా మారిన హీరోయిన్స్ లో ఒకరు దీపికా పదుకొనే. పాన్ ఇండియా లెవెల్ లో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ని సంపాదించుకున్న హీరోయిన్స్ లో ఒకరు ఈమె. ఇప్పటి వరకు మన సౌత్ లో కేవలం ప్రభాస్ 'కల్కి' చిత్రంలో మాత్రమే నటించింది. అంతకు ముందు ఈమె దర్శకులను కానీ, నిర్మాతలను కానీ ఇబ్బంది పెట్టినట్టు ఎక్కడా మనం చూడలేదు. కానీ రీసెంట్ సమయం లో సందీప్ వంగ మరియు కల్కి నిర్మాతలు బహిరంగంగా ఈమెపై మండిపడుతూ , అసహనం తో ట్వీట్లు వేయడం అందరినీ షాక్ కి గురి చేస్తుంది. కారణం ఏమిటంటే ఈమె డిమాండ్స్ హద్దులు దాటుతుందని, రెమ్యూనరేషన్ కి బదులుగా లాభాల్లో భారీ వాటాలను అడుగుతుందని, పని గంటలు కూడా బాగా తగ్గిస్తేనే కాల్ షీట్స్ ఇస్తానని, ఇలా రకరకాల షరతులు పెట్టి ఆ రెండు సినిమా మేకర్స్ కి చిరాకు రప్పించడం వల్లే ఈమెని తప్పించారని టాక్.ఈ రెండు సంఘటనలు ప్రభాస్ సినిమాలకు మాత్రమే జరగడం గమనార్హం. దానిని బట్టీ చూస్తుంటే ప్రభాస్ కి దీపికా పదుకొనే కి పడట్లేదని స్పష్టంగా అర్థం అవుతుంది అంటూ సోషల్ మీడియా లో నెటిజెన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మరోపక్క ఈమె అల్లు అర్జున్, అట్లీ సినిమా నుండి కూడా తప్పుకుంది అంటూ వార్తలు వినిపిస్తున్నాయి. ఇదంతా పక్కన పెడితే రీసెంట్ గానే ఈమె సంస్థ 2000 సంవత్సరం నుండి 2025 వరకు ఇండస్ట్రీ లోకి అడుగుపెట్టి అత్యంత ప్రేక్షాధారణ సంపాదించుకున్న నటీనటుల జాబితాలను ప్రకటిస్తూ అవార్డ్స్ ఈవెంట్ ఏర్పాటు చేసింది. ఈ జాబితా లో దీపికా నాల్గవ స్థానం లో నిల్చింది. మొదటి మూడు స్థానాల్లో షారుఖ్ ఖాన్, అమీర్ ఖాన్ మరియు హృతిక్ రోషన్ రోషన్ నిలిచారు. ఆ తర్వాతి స్థానాల్లో అమితాబ్ బచ్చన్, రణబీర్ కపూర్, సల్మాన్ ఖాన్, ఐశ్వర్య రాయ్ మరియు అనుష్క శర్మ వంటి వారు నిలిచారు.ఈ జాబితా లో తనకు దక్కిన స్థానం గురించి దీపికా పదుకొనే మాట్లాడుతూ, పరోక్షంగా ఇటీవల కాలం లో తనపై వచ్చిన ఆరోపణలకు కూడా సమాధానం చెప్పింది. ఆమె మాట్లాడుతూ 'నా కెరీర్ లో ఇప్పటి వరకు ఎన్నో సక్సెస్ లు చూసాను, ఫెయిల్యూర్స్ చూసాను. ఈ ప్రయాణం లో నేను ఎన్నో గొప్ప విషయాలు నేర్చుకున్నాను. ఎంతో గొప్పవాళ్లను చూసాను, వెన్నుపోటు పొడిచేవాళ్ళను కూడా చూసాను. నా వెనుక చేరి మాట్లాడుకునే వాళ్ళు ఇప్పటికీ చాలా మంది ఉన్నారు. నా సక్సెస్ తోనే వాళ్లకు సమాధానం చెప్తూ వచ్చాను. ఈ ప్రయాణం లో నాకు తోడున్న అభిమానులకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు' అంటూ చెప్పుకొచ్చింది దీపికా పదుకొనే.

# దేశవ్యాప్తంగా పెరుగుతున్న ఫ్లూ కేసులు

హైదరాబాద్ అక్టోబరు 1, దేశవ్యాప్తంగా ఊ3ఔ2 ఫ్లూ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. ఇది సాధారణ ఫ్లూ లాగా అనిపించే ఒక రకమైన ఇన్ఫ్లూఎంజా వైరస్, కానీ దాని లక్షణాలు ఎక్కువ కాలం ఉంటాయి. ఈ వైరస్ బారిన పడిన వ్యక్తులు అధిక జ్వరం, నిరంతర దగ్గు, గొంతు నొప్పి, శరీర నొప్పులు వంటి లక్షణాలను అనుభవిస్తారని వైద్యులు అంటున్నారు. ఇది చాలా సందర్భాలలో తగ్గినా, కొంతమంది వ్యక్తులకు ఇది మరింత ప్రమాదకరం కావచ్చని హెచ్చరిస్తున్నారు.ఎవరికి ఎక్కువ ప్రమాదం ఉంటుందంటే ఫ్లూ బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ ఉన్నవారిని ప్రభావితం చేస్తుంది. వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు, ఉబ్బసం, మధుమేహం లేదా గుండె జబ్బులు వంటి ముందస్తు వైద్య పరిస్థితులు ఉన్నవారు ఈ వైరస్ బారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. మీరు 5 సంవత్సరాల కంటే తక్కువ లేదా 65 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉంటే ప్రత్యేక శ్రద్ధ వహించండి. ఈ వ్యక్తులకు సాధారణం కంటే తక్కువ రోగనిరోధక శక్తి ఉంటుంది. కాబట్టి ఇన్ఫెక్షన్లు త్వరగా అభివృద్ధి చెందుతాయి. జాగ్రత్త పడకుంటే తీవ్రంగా మారవచ్చు.ఈ ఫ్లూ లక్షణాలు సాధారణ వైరల్ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే ఉంటాయి. కానీ అవి ఎక్కువ కాలం ఉంటాయి. రోగులు అధిక జ్వరం, గొంతు నొప్పి, దగ్గు, తలనొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, నిరంతర అలసట వంటి లక్షణాలు ఉంటాయని వైద్యులు సూచిస్తున్నారు. ను అనుభవిసరు. కొన్ని సందర్భాల్లో, వాంతులు, విరేచనాలు కూడా గమనించవచ్చు. జ్వరం కొనసాగితే, శ్వాస తీసుకోవడం కష్టమైతే, వెంటనే వైద్యుడిని సంప్రదించాలని వైద్యులు సలహా ఇస్తున్నారు.ఫ్లూ నివారణకు పరిశుభ్రత, అప్రమత్తత అవసరమని నిపుణులు అంటున్నారు. రద్దీగా ఉండే ప్రదేశాలలో క్రమం తప్పకుండా చేతులు కడుక్కోవడం, మాస్క్ ధరించడం, అనారోగ్య వ్యక్తుల నుండి దూరం పాటించడం చాలా అవసరం. దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు నోటిని కప్పుకోవడం, ఉపయోగించిన టిష్యూలను సరిగ్గా పారవేయడం వల్ల ఇన్ఫెక్షన్ వ్యాప్తి చెందకుండా నిరోధించవచ్చు. అంతేకాకుండా, సమతుల్య ఆహారం, తగినంత నిద్ర, తేలికపాటి వ్యాయామం రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ప్రతి సంవత్సరం, ముఖ్యంగా శీతాకాలం రాకముందే ఫ్లూ వ్యాక్సిన్ తీసుకోవాలని వైద్యుల సూచిస్తున్నారు.ఒక వ్యక్తికి చాలా రోజులుగా అధిక జ్వరం, నిరంతర దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటే, దానిని తేలికగా తీసుకోకండి. మందుల కోసం వైద్యుడిని సంప్రదించడం, అవసరమైతే పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యం. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, పిల్లల విషయంలో, వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి.

# ఫిలిప్పీన్స్‌లో భారీ భూకంపం.. 60 మంది మృతి

## ఫిలిప్పీన్స్‌లో 6.9 తీవ్రతతో భారీ భూకంపం

***సెంట్రల్ సెబు ప్రావిన్స్‌లో భూవిలయం***

***ప్రమాదంలో 60 మంది మృతి, పదుల సంఖ్యలో క్షతగాత్రులు***

***మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళన***

***భూకంప కేంద్రం బోగో నగరానికి సమీపంలో గుర్తింపు***

సెంట్రల్ ఫిలిప్పీన్స్‌ను భారీ భూకంపం కుదిపేసింది. సెబు ప్రావిన్స్‌లో మంగళవారం రాత్రి సంభవించిన ఈ ప్రకృతి విలయానికి ఇప్పటివరకు 19 మంది ప్రాణాలు కోల్పోగా, పదుల సంఖ్యలో ప్రజలు తీవ్రంగా గాయపడ్డారు.

మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

# ఇండియాకు ఆసియా కప్ ఎప్పుడొస్తుంది..

ముంబై, అక్టోబరు 1, (న్యూస్ పల్స్) పాకిస్థాన్ క్రికెట్ బోర్డు చీఫ్, ఆసియన్ క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) అధిపతి మోహ్సిన్ నఖ్వీ తీరు వివాదస్పదంగా మారుతోంది. ఆసియాకప్ ముగిసిన తర్వాత కప్పును ఇవ్వకుండా, తనతోనే అట్టి పెట్టుకుని విమర్శల పాలైన సంగతి తెలిసిందే. అలాగే విన్నర్లకు బహుకరించాల్సిన మెడల్స్ ను కూడా తన వెంటే తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. తాజాగా దీనిపై ఏసీసీ మీటింగ్ దుబాయ్ లో జరిగింది. ఈ సమావేశం వాడివేడిగా జరిగిందని తెలుస్తోంది. ఈ సమావేశానికి నఖ్వీతోపాటు బీసీసీఐ తరపున ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా, మాజీ కోశాధికారి ఆశీష్ హాజరయ్యారు. ఇక ఈ మీటింగ్ లో ట్రోఫీకి సంబంధించిన విషయాలు తప్ప, మిగతా విషయాలపై నఖ్వీ మాట్లాడినట్లు తెలుస్తోంది. నిజానికి ఆసియాకప్ భారత్ గెలుపొందిన విషయాన్ని కూడా తను గుర్తించడానికి సిద్దంగా లేదని అతని ప్రవర్తన బట్టి తెలుస్తోందని బోర్డు వర్గాలు తెలిపాయి.ఇక ఈ మీటింగ్ లో ఆసియాకప్పు ను తిరిగి ఏసీసీ ఆఫీస్ కు తీసుకు రావాలని, అలాగే విజేతలకు బహుకరించే మెడళ్లను కూడా ఇవ్వాలని నఖ్వీకి బీసీసీఐ అధికారులు చెప్పినట్లు సమాచారం. అక్కడి నుంచి ఇండియాకు సొంత ఖర్చులతో బోర్డు, తీసుకొస్తుందని ప్రతిపాదించగా, దానికి నఖ్వీ ఏలాంటి సమాధానం ఇవ్వలేదని సమచారం. దీనిపై ఆగ్రహానికి గురైన బోర్డు.. త్వరలో దుబాయ్ లోనే జరిగే సమావేశంలో నఖ్వీపై ఐసీసీకి ఫిర్యాదు చేయనున్నట్లు తెలుస్తోంది. నిబంధలను విరుద్ధంగా విజేతలకు బహుకరించే కప్పు, మెడల్స్ ను తన చిత్తానికి వచ్చినట్లు వెంట తీసుకెళ్లడంపై బోర్డు గుర్రుగా ఉంది. నిజానికి పీసీబీ చీఫ్ గా వ్యవహరిస్తున్న నఖ్వీ.. పాకిస్తాన్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నాడు. అయితే అతని చేతి నుంచి కప్పును అందుకునేందుకు భారత జట్టు సిద్దంగా లేదని కథనాలు వెలువడ్డాయి. నఖ్వీ కూడా ఇండియాకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పలుసార్లు పోస్టులు పెట్టాడు. భారత వ్యతిరేక వైఖరిని బహాటంగానే ప్రదర్శించాడు. ఇక ఆదివారం ఫైనల్ మ్యాచ్ ముగిశాక గంట సేపటివరకు బహుమతి ప్రదానోత్సవం ఆలస్యమైంది. చివరకు ఇండియా కప్పు లేకుండానే స్వదేశానికి చేరుకుంది. ఇక నఖ్వీ వైఖరిని ఎండగట్టేందుకు తాజాగా అతనితో దుబాయ్ లో బోర్డు పెద్దలు సమావేశమైన లాజికల్ ఎండ్ కు సమావేశం రాలేదు. త్వరలోనే మరో మీటింగ్ ఈ విషయంలో జరగనుందని, సమస్యకు పరిష్కారం త్వరలోనే దక్కుతుందని తెలుస్తోంది. ఇక ఐసీసీ అనుమతితోనే ఈటోర్నీని నిర్వహించారు. తాజాగా నఖ్వీ ప్రవర్తనపై ఐసీసీ వద్దే తేల్చుకుంటామని బీసీసీఐ పట్టుదలగా ఉంది.

ఐసీసీ వద్దకు పంచాయితీ

ఆసియా క్రికెట్ కౌన్సిల్ చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ ఆసియా కప్ ట్రోఫీని తనతో తీసుకెళ్లిపోయి క్రికెట్ ప్రపంచాన్నిగ్భ్రాంతికి గురిచేశారు.ఫైనల్ గెలిచిన తర్వాత మొహ్సిన్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని అందుకోవడానికి టీమ్ ఇండియా నిరాకరించింది, ఆ తర్వాత ఆయన ట్రోఫీతో హోటల్‌కు వెళ్ళిపోయారు.

నఖ్వీ పాకిస్తాన్ ప్రభుత్వంలో మంత్రి కూడా, ఇప్పుడు అతను పతకాలు, ట్రోఫీ తిరిగి ఇచ్చే విషయంపై స్పందించారు. విచిత్రమైన షరతు పెట్టారు.క్రికెట్‌బజ్ ప్రకారం, మొహ్సిన్ నఖ్వీ టోర్నమెంట్ నిర్వాహకులతో మాట్లాడుతూ, టీమ్ ఇండియా తమ ట్రోఫీ, పతకాలను తీసుకోవచ్చని, అయితే ఇది ఒక కార్యక్రమం నిర్వహించినప్పుడే సాధ్యమవుతుందని, అందులో అతను స్వయంగా భారత జట్టుకు పతకాలు, ట్రోఫీలను బహుకరిస్తానని చెప్పారు. భారత్, పాకిస్థాన్ మధ్య చెడిన సంబంధాల కారణంగా, అలాంటి కార్యక్రమం జరిగే అవకాశం దాదాపు లేదు.ఆసియా కప్ ఫైనల్ గెలిచిన తర్వాత టీమ్ ఇండియా చాలాసేపు మైదానంలోనే కూర్చుంది. గంటన్నర పాటు ఎదురుచూడాల్సి వచ్చింది, చివరకు చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ తన పట్టుదలతో ఆసియా కప్ ట్రోఫీని తీసుకుని మైదానం నుంచి బయటకు వెళ్ళిపోయారు :అఅఎ కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా అభ్యంతరం వ్యక్తం చేస్తూ మొహ్సిన్ నఖ్వీ పతకాలు, ట్రోఫీలను తనతో తీసుకెళ్ళడానికి ఎటువంటి అధికారం లేదని అన్నారు.దేవ్‌జిత్ సైకియా మాట్లాడుతూ,"పాకిస్తాన్ ప్రభుత్వంలో మంత్రి అయిన చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని అందుకోవడానికి మా జట్టు నిరాకరించింది. అందుకే మేము అతని చేతుల మీదుగా ట్రోఫీని తీసుకోము. అంటే అతను ట్రోఫీస పతకాలను తనతో తీసుకెళ్తాడని కాదు. ఇది చాలా దురదృష్టకరం, క్రీడా స్ఫూర్తిని దెబ్బతీసేది."ఆసియా కప్ ఫైనల్ తర్వాత, మొహ్సిన్ నఖ్వీ తనతోపాటు ఆసియా కప్ ట్రోఫీని తీసుకెళ్లారు.

అది ఇప్పటికీ ఆయన వద్దనే ఉంది. ఇప్పుడు ఆయన విధించే షరతులకు భారత్ అంగీకరించే అవకాశం లేనందున ఈ వివాదం మరికొన్ని రోజులు కొనసాగబోతోందని స్పష్టమవుతుది. ఆసియా కప్ ట్రోఫీ ఇప్పుడు భారతదేశానికి ఎలా తిరిగి వస్తుంది అంటే.. మొహ్సిన్ నఖ్వీ తన మొండితనాన్ని వదులుకుని, ఎటువంటి షరతులు లేకుండా భారత జట్టుకు ట్రోఫీ, పతకాలను అందజేస్తేనే. బీసీసీఐ అధికారికంగా, ఎఅఅకి ఫిర్యాదు చేస్తుంది.

# ఈ కామర్స్ సంస్థలపై నిఘా

ముంబై, అక్టోబరు 1, (న్యూస్ పల్స్) ప్రభుత్వం ఇప్పుడు షాంపూ, పప్పులు వెన్న, టూత్‌పేస్ట్ వంటి రోజువారీ వస్తువుల ధరలను నిశితంగా పరిశీలిస్తోంది. దీని కోసం, ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లను కూడా పరిశీలన పరిధిలోకి తీసుకువచ్చారు. ఊూ రేట్లలో కోత ప్రయోజనం వినియోగదారులకు పూర్తిగా, సరిగ్గా చేరేలా చూడడమే దీని లక్ష్యం.ఇటీవల అమలు చేసిన ఊూ కోత తర్వాత, దాదాపు 99% రోజువారీ వస్తువుల ధరలు తగ్గాలి. కొన్ని ఇ-కామర్స్ కంపెనీలు వినియోగదారులకు పూర్తి ప్రయోజనం చేకూర్చడం లేదని ఫిర్యాదులు వచ్చాయి. ప్రభుత్వం అనధికారికంగా అనేక ఇ-కామర్స్ ఆపరేటర్లకు ధరలలో పారదర్శకతను తీసుకురావాలని హెచ్చరించింది.ఆర్థికమంత్రిత్వ శాఖ సెంట్రల్ ఊూ అధికారులను 54 సాధారణ వస్తువుల ధరలపై నెలవారీ నివేదికలను సమర్పించాలని ఆదేశించింది. మొదటి నివేదికను మంగళవారం నాటికి సెంట్రల్ ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ బోర్డ్‌కి సమర్పించాల్సి ఉంది. జాబితా చేసిన వస్తువులలో షాంపూ, టూత్‌పేస్ట్, వెన్న, టొమాటో కెచప్, జామ్, ఐస్‌క్రీం, ఏసీ , టీవీ, సిమెంట్, డయాగ్నస్టిక్ కిట్‌లు, థర్మామీటర్లు, క్రేయాన్‌లు మొదలైనవి ఉన్నాయి.అనేక ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు ఊూ కోత తర్వాత ధరలలోని వ్యత్యాసాలను "సాంకేతిక లోపం" అని పేర్కొన్నాయి. అదే సమయంలో కొన్ని కంపెనీలు స్వయంగా ముందుకు వచ్చి వినియోగదారులకు ధరలను తగ్గించడం ద్వారా ప్రయోజనం చేకూరుస్తున్నామని పేర్కొన్నాయి. ఊూ కోత ప్రత్యక్ష ప్రయోజనం సామాన్య ప్రజలకు అందేలా ప్రభుత్వం "లాభార్జన వ్యతిరేక వ్యవస్థ" బలహీనంగా ఉన్నప్పటికీ ఇ-కామర్స్ ఆపరేటర్లపై నిఘా ఉంచింది.ప్రభుత్వం కఠినమైన నిఘా ప్రభావం వినియోగదారులపైనే కాకుండా ఇ-కామర్స్ కంపెనీల షేర్లు, పెట్టుబడిదారులపై కూడా అనుభవించవచ్చు. ఇ-కామర్స్ కంపెనీలపై పెరుగుతున్న నిఘా, ధరల కోత ఒత్తిడి వారి లాభాలను ప్రభావితం చేయవచ్చు. పెట్టుబడిదారులలో అనుమానం కారణంగా, స్టాక్‌లలో స్వల్పకాలిక హెచ్చుతగ్గులు ఉండవచ్చు. కంపెనీలు ధరలను పెంచలేకపోతే లేదా ఊూ కోత పూర్తి ప్రయోజనాన్ని వినియోగదారులకు అందించవలసి వస్తే, లాభాల మార్జిన్ తగ్గవచ్చు. దీర్ఘకాలంలో కంపెనీ ఆర్థిక ఆరోగ్యంపై ప్రభావం పడవచ్చు.

# మనసంతా అమ్మతో.

**భవానీల రాకతో కొండపై పెరిగిన రద్దీ..**

**పకడ్బందీ ఏర్పాట్లతో అందరికీ సంతృప్తికర దర్శనం**

**అధికార యంత్రాంగంపై భక్తుల ప్రశంసల వర్షంసాధారణ భక్తులకు తోడుగా**

... భవాని మాలధారుల రాకతో ఇంద్రకీలాద్రి పర్వతం జై భవాని నినాదాలతో మార్మోగుతోంది. రైల్వే స్టేషన్, బస్టాండ్ ప్రాంతాల నుంచే అధికార యంత్రాంగం ఒక నిర్ణీత పద్ధతిలో ఎక్కడా భక్తుల రద్దీ కారణంగా ట్రాఫిక్ అవరోధాలు ఎదురుకాకుండా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ, నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, నగర పోలీసు కమిషనర్ ఎస్వీ రాజశేఖర బాబు, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శీనానాయక్ లు ఇస్తున్న ఆదేశాలతో చక్కని సమన్వయంతో భక్తులకు అవసరమైన ప్రాథమిక అవసరాలను తీర్చేలా అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ అవకాశము కల్పించడంతో మహిళా భక్తుల సంఖ్య బాగా పెరిగింది. అమ్మ దర్శనం కోసం వచ్చే ప్రతి భక్తునికి సంతృప్తికర దర్శన భాగ్యం లభిస్తోంది. అధికార యంత్రాంగం నవరాత్రి ఉత్సవాలలో బాధ్యతలు నిర్వహిస్తున్న వివిధ శాఖలకు చెందిన ఇతర ప్రాంతాల అధికారులకు సైతం ఎప్పటికప్పుడు సూచనలు ఇస్తోంది. సాధారణ భక్తుల సంతృప్తికర దర్శనమే లక్ష్యంగా అధికారులు నిర్ణయాలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇచ్చింది. భక్తులకు సురక్షిత తాగునీరు, బిస్కెట్ ప్యాకెట్ల పంపిణీ, చిన్నారులకు వేడిపాలు, అత్యవసర వైద్య సదుపాయం వంటి ప్రాథమిక సదుపాయాల కల్పనలో అధికారులు పలు జాగ్రత్తలు తీసుకున్నారు. భవానీల కోసం ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఎంతో భక్తితో మాలధారణ చేపట్టిన భవానీలు మాలధారణ విరమణ సమయంలో ఎక్కడా అసంతృప్తి తలెత్తకుండా అమ్మ దర్శనం కోసం ఇంద్రకీలాద్రి పర్వతానికి వచ్చిన ప్రతీ ఒక్కరు భక్తి భావంతో దర్శించుకునేందుకు ఎటువంటి అవాంతరాలు లేకుండా ఆధ్యాత్మిక అలౌకిక ఆనందానుభూతులతో దర్శన భాగ్యం కల్పించడమే లక్ష్యంగా వివిధ శాఖలు తీసుకుంటున్న చర్యలతో భక్తులు తమ సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు

# కవిత రాజీనామా ఆమోదానికి బ్రేక్



హైదరాబాద్, అక్టోబరు 1, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. నిజామాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా కల్వకుంట్ల కవిత ఎన్నికయ్యారు. 2021లో ఆమె నిజామాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా గెలిచారు. నాడు బీఆర్ఎస్ అధికారంలో ఉండటంతో నిజామాబాద్ పరిధిలోని స్థానిక సంస్థలలో ఎక్కువ భాగం బీఆర్ఎస్ చేతిలోనే ఉండేవి. అలాగే ఎమ్మెల్యేలు కూడా ఎక్కువ సంఖ్యలో నాడు నిజామాబాద్ జిల్లాలో ఉన్నారు. దీంతో నిజామాబాద్ జిల్లా నుంచి స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా కల్వకుంట్ల కవిత సులువుగా ఎన్నికయ్యారు. పెద్దల సభలోకి అడుగు పెట్టారు. అయితే ఆమె ఇటీవల బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి తాను రాజీనామా చేస్తున్నట్లు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. కవిత పదవీకాలం మరో రెండేళ్ల సయం ఉంది. స్పీకర్ ఫార్మాట్ లోనే రాజీనామా ఆమోదించినప్పటికీ కల్వకుంట్ల కవిత రాజీనామా మాత్రం ఆమోదం పొందలేదు.అలాగే పార్టీ పరంగా వచ్చిన ఎమ్మెల్సీ పదవికి కూడా తాను రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. బీఆర్ఎస్ తనను సస్పెండ్ చేయడంతో తనకు పార్టీ పరంగా వచ్చిన పదవులను కూడా వదులు కున్నారు. అయితే ఇంత వరకూ ఆమె రాజీనామా మాత్రం ఆమోదం పొందలేదు. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఇప్పటికే కల్వకుంట్ల కవితతో ఫోన్ లో మాట్లాడి ఆవేశంతో నిర్ణయం తీసుకోవద్దని, ఆలోచించి రాజీనామాపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు. అయితే తాను ఆలోచించి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసినట్లు కల్వకుంట్ల కవిత చెప్పారని తెలిసింది. అయితే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ రాజీనామాను మాత్రం శాసనమండలి ఛైర్మన్ ఇప్పటి వరకూ ఆమోదించలేదు.తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ విడుదలయింది. ఈ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను సాధించిన తర్వాత మాత్రమే ఆమె రాజీనామా ఆమోదం పొందుతుందన్న కామెంట్స్ బీఆర్ఎస్ నేతలే అంటున్నారు. ఇప్పుడు రాజీనామా ఆమోదించినా స్థానిక సంస్థలలో బీఆర్ఎస్ బలంగా ఉందని, అందుకే లోకల్ బాడీస్ ఎన్నికల తర్వాత కవిత రాజీనామా ఆమోదించే అవకాశముందని చెబుతున్నారు. మరొకవైపు పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సొంత జిల్లా కావడంతో ఈ ఎమ్మెల్సీ స్థానానికి బాగా ప్రాధాన్యత ఏర్పడింది. సెప్టెంబర్ 3వ తేదీన కల్వకుంట్ల కవిత రాజీనామా చేసినప్పటికీ ఇప్పటి వరకూ ఆమోదించలేదన్నది బీఆర్ఎస్ వర్గాల వాదన. మొత్తం మీద స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటంతో ఇక ఫలితాల తర్వాత మాత్రమే రాజీనామా ఆమోదం పొందే అవకాశముందని అంటున్నారు. కవిత కూడా ఇదే రకమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు

లండన్ లో సంచలన వ్యాఖ్యలు

భారత రాష్ట్ర సమితి బహిష్కృత నేత.. జాగృతి అధినాయకురాలు కలవకుండా కవిత ప్రస్తుతం లండన్ లో ఉన్నారు. బతుకమ్మ సంబరాలలో పాల్గొంటున్నారు. ఇటీవల కాలంలో ఆమె తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కేంద్ర బిందువుగా మారారు. రోజుకో తీరుగా సంచలన వ్యాఖ్యలు చేస్తూ తెలంగాణ రాజకీయాలను షేక్ చేస్తున్నారు.లండన్ లో జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కల్వకుంట్ల కవిత.. ఒకసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలు కోరుకుంటే తాను పార్టీ పెడతానని స్పష్టం చేశారు. పార్టీ ఏర్పాటు విషయంలో తనకంటూ కొన్ని లక్ష్యాలు ఉన్నాయని కవిత వ్యాఖ్యానించారు. ఎన్నికలకు ఇంకా సమయం ఉంది కాబట్టి పార్టీ ఏర్పాటు విషయంలో ఆమె ఆచితూచి నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే కొంతమంది నేతలతో ఆమె సమాలోచనలు జరిపారు. ఇటీవల కాలంలో కూడా తన నివాసంలో ముఖ్య కార్యకర్తలతో ఆమె వరుసగా సమావేశాలు కూడా నిర్వహించారు. ఆ సమావేశాలలో ఆమె రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తారని ప్రచారం జరిగినప్పటికీ.. అది కార్యరూపం దాల్చలేదు.

భారత రాష్ట్ర సమితిపై కూడా కల్వకుంట్ల కవిత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 20 సంవత్సరాల పాటు తాను భారత రాష్ట్ర సమితిలో ఉన్నానని.. పార్టీ ఎదుగుదల కోసం తన కృషి చేశానని.. ఇప్పుడు ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేశారని కవిత వ్యాఖ్యానించారు. భారతీయ జనతా పార్టీ డిఎన్ఏ తనకు సరిపడదని.. కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లే ఉద్దేశం లేదని.. రాజకీయ కార్య క్షేత్రాన్ని ప్రజలు కోరుకున్న విధంగా ఏర్పాటు చేస్తానని కవిత పేర్కొన్నారు. కల్వకుంట్ల కవిత రాజకీయ పార్టీ పెడతారని మొన్నటి దాకా ప్రచారం జరిగిన నేపథ్యంలో.. కవితే నేరుగా స్పష్టం చేయడంతో.. ఇప్పట్లో ఆమె పార్టీ పెట్టే అవకాశాలు లేవని తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికీ సంచలన వ్యాఖ్యలతో మరోసారి కల్వకుంట్ల కవిత తెలంగాణ రాజకీయాలలో సంచలనంగా మారారు.

# తీన్మార్ మల్లన్న పై నెట్టింట సెటైర్లు



హైదరాబాద్, అక్టోబరు 1, ఏపీలో పక్కన పెడితే.. తెలంగాణలో రాజకీయ పార్టీలు కొత్తవి పుట్టుకొస్తున్నాయి. గతంలో వివిధ పార్టీలు మారిన వారు.. ఆ పార్టీల ద్వారా పదవులు పొందిన వారు కొత్త రాజకీయ క్షేత్రాలను ఏర్పాటు చేస్తున్నారు. అందులో తీన్మార్ మల్లన్న కూడా ఒకడు. గతంలో తీన్మార్ మల్లన్న బిజెపిలో చేరారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా ఎమ్మెల్సీ అయ్యారు. కొంతకాలానికి ఆ పార్టీకి వ్యతిరేక స్వరం వినిపించడం మొదలుపెట్టారు. చివరికి ఆ పార్టీ నుంచి బయటికి వచ్చారు. ఇప్పుడు ఎమ్మెల్సీగా కొనసాగుతూనే కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేశారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలున్న నేపథ్యంలో తన పార్టీని విస్తరించే పనిని మొదలుపెట్టారు. ఇందులో భాగంగానే జిల్లాల వారీగా కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. అధ్యక్షులను నియమిస్తున్నారు.తాజాగా తీన్మార్ మల్లన్న తన పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో భవిష్యత్తు విధివిధానాలను ప్రకటించారు. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. సమావేశం ముగిసిన తర్వాత కార్యకర్తలతో తీన్మార్ మల్లన్న బయటికి వచ్చారు.. ఈ సందర్భంగా అక్కడ నిర్వహించిన విలేకరుల సమావేశంలో తీన్మార్ మల్లన్న పార్టీ కార్యకర్తలు రెచ్చిపోయి మాట్లాడారు. ఒక కార్యకర్త అయితే వీరావేశంలో మాటలు మాట్లాడారు. తీన్మార్ మల్లన్న దేశానికి ప్రధానమంత్రి అవుతాడని.. తెలంగాణ నుంచి ఆ అదృష్టాన్ని పొందిన వ్యక్తి అవుతాడని పేర్కొన్నారు. అంతేకాదు తీన్మార్ మల్లన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ ఆ కార్యకర్త చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తున్నాయి.తీన్మార్ మల్లన్న పార్టీ కార్యకర్తలు చేసిన వ్యాఖ్యల పట్ల సోషల్ మీడియాలో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.." మొదట్లో బిజెపిలో ఉన్నాడు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరాడు. అందులో ఎమ్మెల్సీ అయ్యాడు. చివరికి పార్టీ తీసుకున్న విధానాలను ప్రశ్నించాడు. ఆ పార్టీ సస్పెండ్ చేసింది. పార్టీ నుంచి ఎమ్మెల్సీగా గెలిచి దానికి మాత్రం రాజీనామా చేయలేదు. ఇప్పుడేమో రాజకీయ పార్టీ పెట్టాడు. రాజకీయ పార్టీ పెట్టి కొద్ది రోజులు కూడా కాకముందే తన కార్యకర్తలకు భజనలు అలవాటు చేశాడు. తనని ఏకంగా ముఖ్యమంత్రిని చేసుకున్నాడు. ఇప్పుడు ప్రధానమంత్రిని కూడా చేసేసుకున్నాడు. ఇది మామూలు కామెడీ కాదు. వాస్తవానికి ఎవరైనా సున్నా నుంచి ఎదుగుతారు. తీన్మార్ మల్లన్న మాత్రం ఏకంగా ప్రధానమంత్రి పీఠానికి సూటి పెట్టాడని" నెటిజన్లు అంటున్నారు.ఓ సామాజిక వర్గం వారిని తీన్మార్ మల్లన్న తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ నేపథ్యంలోనే తీన్మార్ మల్లన్న ను ఉద్దేశించి ప్రధానమంత్రి అని వ్యాఖ్యలు చేసిన వీడియో బయటకి రావడంతో ఆ సామాజిక వర్గం వారు రెచ్చిపోతున్నారు. ఎమ్మెల్సీ గా ఉన్న వ్యక్తి ప్రధాన మంత్రి ఎలా అవుతాడంటూ ఎద్దేవా చేస్తున్నారు.

## ఆర్టీసీ బస్సులో డిఫెన్స్ మద్యం పట్టివేత

అనంతపురం : ఆర్టీసీ బస్సులో తరలిస్తున్న డిఫెన్స్ మద్యంను పోలీసులు పట్టివేసారు. బెంగళూరు నుంచి అనంతపురానికి ఆర్టీసీ బస్సులో మద్యం తరలింస్తున్నారు. డ్రైవర్తో పాటు మరో ఇద్దరు మద్యం తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం. దాంతో ఎక్సైజ్ పోలీసులు అనంతపురం శివారులో తనిఖీలు చేపట్టారు. ఆర్టీసీ బస్సులో 60 డిఫెన్స్ మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్ ఓబులనారాయణరెడ్డి ని అరెస్టు చేసారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో వున్నారు.

**శ్రీలంక జైలు నుంచి తిరిగివచ్చుని మత్స్యకారులు**

కాకినాడ నావిగేషన్ లోపంతో 56 రోజులు శ్రీలంకలో చిక్కుకుని కూటమి ప్రభుత్వం కృషితో జాఫ్నా జైలు నుంచి విడుదలై కాకినాడ చేరుకున్న నలుగురు మత్స్య కారులను పోర్టు కోస్ట్ గార్డ్ కార్యాలయం వద్ద సత్కరించారు.ఈకార్యక్రమంలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖర్,కర్రి పద్మశ్రీ, డీసీసీబీ ఛైర్మన్ తుమ్మలబాబు పాల్గొన్నారు.ఈసంద ర్భంగా కేంద్ర ప్రభుత్వ సాయంతో తమను వి డిపించిన సీఎం చంద్రబాబు చిత్రపటానికి మత్స్యకారులు పాలాభిషేకం చేశారు.

# మీరు ప్రయాణించే రోడ్డు గుంతలు పడిందా..? మొబైల్ తో ఆ సమస్య...

కరీంనగర్ అక్టోబరు 1, కరీంనగర్ జిల్లాలో ఒక వ్యక్తి రోడ్డు బాగా లేదని అక్కడే కూర్చొని నిరసన తెలిపాడు. ఇందుకు సంబంధించిన వార్త వైరల్ గా మారింది. అయితే చాలామంది అతడు చేసేది చాలా కరెక్ట్ అని సోషల్ మీడియాలో కామెడీ చేశారు. అయితే అతడు చేసే పనిని మనం కూడా చేసే అవకాశం ఉంటుంది. కానీ నిరసన ద్వారా కాకుండా ప్రభుత్వానికి రోడ్డు సమస్య తెలియజేయవచ్చు. అయితే సాధారణంగా ఈ సమస్య ప్రభుత్వానికి తెలపాలంటే కాస్త ఇబ్బందులే ఉంటాయి. కానీ ఆన్లైన్లో దీని గురించి తెలిపితే ప్రభుత్వం వెంటనే స్పందించే అవకాశం ఉంటుంది.ప్రతిరోజు ప్రయాణం చేసే సమయంలో గుంతలు పడే రోడ్లు.. ధ్వంసం అయ్యే రోడ్లు చూస్తూ ఉంటాం. కానీ రోడ్డు బాగా ఉండాలని కోరుకుంటాం. అయితే ఈ సమస్యను ఇతరులు ప్రభుత్వానికి చెబితే బాగుండు అని కొందరు అనుకుంటే.. మరికొందరు మాత్రం రకరకాల మాధ్యమాల ద్వారా ఈ విషయాన్ని తెలియజేస్తూ ఉంటారు. అయితే ఇకనుంచి ఆన్లైన్లో దీనిని తెలిపి రోడ్డు సమస్యను పరిష్కరించుకోవచ్చు. అందుకోసం మొబైల్ లోని ఈ వెబ్సైట్ను ఓపెన్ చేయాల్సి ఉంటుంది.ఉనీనీణశ్రీవ లోకి వెళ్లిన తర్వాత అఖ ణతీజీఎ అని టైప్ చేయాలి. ఇలా డిస్ప్లే అయినా మొదటి వెబ్సైట్లోకి వెళ్ళాలి. ఇక్కడ ఏ ప్రాంతంలో అయితే సమస్య ఉందో.. దాని గురించిన పూర్తి వివరాలు అందించాలి. అయితే అంతకుముందు రోడ్డు ఫోటోలు తీసుకోవాలి. ఇప్పుడు వెబ్సైట్లో పూర్తి వివరాలు అందించిన తర్వాత ఫోటో ఆప్షన్ వద్ద క్లిక్ చేసి రోడ్డు సమస్య ఉన్న ఫోటోలను అప్లోడ్ చేయాలి. ఇలా అప్లోడ్ చేసిన తర్వాత 15 లేదా 20 రోజుల్లో ఈ రోడ్డు సమస్య పరిష్కారం అయ్యే అవకాశం ఉంటుంది.ఎందుకంటే ఈ రోడ్డు సమస్య లపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కొందరిని నియమించింది. వీరికి ఇలాంటి ఫిర్యాదులు అందిన వెంటనే ఆయా గ్రామాలు లేదా పట్టణాల్లోకి సంబంధిత అధికారులు లేదా సిబ్బందిని పంపి రోడ్డు సమస్యను పరిష్కరిస్తారు. ఇది ప్రభుత్వానికి చెందిన వెబ్సైట్ కావడంతో ఇందులో పౌరులు ఎవరైనా ఫిర్యాదు చేసుకునే అవకాశం ఉంటుంది. అయితే ఫిర్యాదు చేసే సమయంలో ఆ సమస్య నిజమైనదిగా ఉండాలి. కొందరు తప్పుడు ఫోటోలు పెట్టి సమయాన్ని వృధా చేసే అవకాశం ఉంటుంది. అలా చేస్తే అప్లోడ్ చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుంది. అందువల్ల రోడ్డుకు సంబంధించిన ఎలాంటి సమస్య ఎదుర్కొంటున్నా.. ఈ విధంగా పరిష్కరించుకోవచ్చు.

# రెండు, మూడు రోజుల్లో జూబ్లీ నోటిఫికేషన్

హైదరాబాద్, అక్టోబరు 1, జూబ్లిహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాను మంగళవారం ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఈ జా బితాలో 3,98,982 మంది ఓటర్లు ఉన్నారు, ఇందులో 2,07,367 మంది పురుషులు, 1,91,590 మంది మహిళలు , 25 ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకారం, తుది ఓటర్ల జాబితాలో గత ఎన్నికల కన్నా 1.61 శాతం ఎక్కువ మంది ఓటర్లు నమోదయ్యాయి. ఈ జాబితాలో ఉన్న 3,98,982 ఓటర్లు మొత్తం 407 పోలింగ్ స్టేషన్లలో ఓటు హక్కు వినియోగించుకుంటారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో సగటుగా 980 ఓటర్లు ఉన్నారు. ఓటర్లు తమ పేర్లు తుది ఓటర్ల జాబితాలో ఉన్నాయో లేదో సరిచూసుకోవడానికి ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్ లేదా వోటర్ హెల్ప్‌లైన్ యాప్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. జాబితాలో పేర్లను చేర్చడానికి లేదా తీసివేయడానికి ఫిర్యాదులు దాఖలు చేయడానికి, ఫారం-6 (పేరు చేర్చడానికి), ఫారం-8 (పేరు, చిరునామా మొదలైనవి సరిచేయడానికి) ఉపయోగించవచ్చని ఈసీ తెలిపింది. కేంద్ర ఎన్నికల సంఘం అక్టోబర్ నాలుగు, ఐదు తేదీల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేయనుంది. బీహార్ కు అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయనున్నారు. అదే సమయంలో జూబ్లిహిల్స్ ఉపఎన్నిక షెడ్యూల్ కూడా విడుదల చేస్తారు. బీహార్ లోనూ మంగళవారమే పూర్తి స్థాయి ఓటర్ల జాబితాను విడుదల చేశారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేసి ఓటర్ల జాబితాను పూర్తిగా సంస్కరించారు. దాదాపుగా అరవై లక్షలకుపైగా ఓటర్లను జాబితా నుంచి తొలగించారు. మరణించిన వారు, శాశ్వతంగా వలసపోయిన వారు అలాగే.. రెండు ఓట్లు ఉన్న వారు ఇలా అందర్నీ తొలగించారు ఈ ప్రయత్నంపై వివాదం ఏర్పడినప్పటికీ అంతా పారదర్శకంగా చేస్తున్నామని ఈసీ ప్రకటించింది. అందుకే బీహార్ ఓటర్ల జాబితాపై ఏమైనా అభ్యంతరాలు వస్తాయేమోనని ఈసీ నాలుగు రోజుల సమయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. భారత రాష్ట్ర సమితి సిట్టింగ్ సీటు కావడంతో ఎలాగైనా సీటును నెలబెట్టుకోవాలని ఆ పార్టీ ప్రయత్నిస్తోంది. అభ్యర్థిగా దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతపేరును ఖరారు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నేతలంతా విజయం కకోసం రంగంలోకి దిగారు. ఇక కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున తమ పాలనపై వ్యతిరేకత రాలేదని నిరూపించుకునేందుకు గెలిచి తీరాల్సిన పరిస్థితిలో పడింది. ఇప్పటికే కంటోన్మెంట్ ఉపఎన్నికల్లో గెలిచారు. అందుకే జూబ్లీహిల్స్ లోనూ సానుభూతి పని చేయదని.. తమ పార్టీ పాలనను మెచ్చి తమకే ఓట్లు వేస్తారని అనుకుంటున్నారు. ఈ నియోజకవర్గంలో మజ్లిస్ కు మంచి బలం ఉంది. ఆ పార్టీ పోటీ చేస్తే ఓ రకంగా పోరు ఉటుంది. పోటీ చేయకపోతే.. ఎవరికి మద్దతు ఇస్తుందన్నదానిపై ఫలితం ఆధారపడి ఉంటుందని అంచనా వేస్తున్నారు.

త్రిముఖ పోటీ

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలపైన ప్రధాన పార్టీలు కోటి ఆశలు పెట్టుకున్నాయి. గెలిచేది ఒక్క నియోజవర్గమైనప్పటికీ ఆ లెక్కలు అధికారపార్టీ పనితీరుకు కొలమానంగా మారబోతున్నాయనే వాదనల నేపథ్యంలో అటు అధికార పార్టీతోపాటు ఇటు సిట్టింగ్ సీటు కోసం ప్రతిపక్ష బిఆర్ఎస్, మేము కూడా తగ్గేదే లేదంటూ బిజెపిలు ఇలా త్రిముక పోరుతో జూబ్లీహిల్స్‌లో ఢీ అంటే ఢీ అంటున్నాయి.

త్వరలో నోటిఫికేషన్ విడుదలకానున్న వేళ ఓటర్ల లెక్కలపై తాజాగా క్లారిటీ ఇచ్చేసింది ఎలక్షన్ కమిషన్. ఓటర్లు లెక్కలను బట్టే అభ్యర్థుల తలరాతలు మారిపోతాయి. ఇన్నాళ్లు ఊహాజనిత కథనాలు, కాకిలెక్కలు ఇక చాలంటూ తాజాగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఫైనల్ లెక్కలు విడుదల చేశారు ఎలక్షన్ కమిషన్ సీఈవో సుధర్శన్ రెడ్డి.అతి త్వరలో జరగబోయే జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికకు సంబంధించిన ఫైనల్ ఓటర్ల జాబితా ప్రకారం నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 3,99,000గా ఉందని ముఖ్య ఎన్నికల అధికారి సుధర్శన్ రెడ్డి ప్రకటించారు. జూలై 1, 2025ను అర్హత తేదీగా తీసుకుని సవరించిన జాబితాలో 2,07,382 మంది పురుషులు, 1,91,593 మంది మహిళలు, 25 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారని తెలిపారు.లింగ నిష్పత్తి ప్రకారం ప్రతి వెయ్యి పురుషులకు 924 మహిళలుగా ఉండగా, ఈ జాబితాలో 6,106 మంది యువ ఓటర్లు (18?19 సంవత్సరాలు), 2,613 మంది వృద్ధులు (80 ఏళ్లపైబడిన వారు), అలాగే 1,891 మంది వికలాంగులు ఉన్నారు. వీరిలో 519 మంది చూపు కోల్పోయిన వారు, 667 మంది కదలికల లోపం ఉన్న వారు, 311 మంది వినికిడి/మాట లోపం కలిగిన వారు ఉన్నారు. అంతేకాదు 722 మంది ఇతర కేటగిరీలకు చెందినవారు అండగా , విదేశీ ఓటర్లు 95 మంది ఉన్నారు.ఇటీవల సెప్టెంబర్ 2న విడుదలైన ప్రాథమిక జాబితాలో 3,92,669 ఓటర్లు ఉన్నారు. నిరంతర సవరణల తరువాత 6,976 మంది కొత్తగా చేర్చారు, 663 మందిని తొలగించారు.

దీంతో మొత్తం సంఖ్య 3,98,982కి చేరింది. సేవా ఓటర్లను కలుపుకుని తుది సంఖ్య 3,99,000 గా తేలింది. ఓటర్ల సంఖ్య ఆధారంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉపఎన్నిక నిర్వహణకు 139 కేంద్రాల్లో 407 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

## రెండో దశ నీట్ సీట్ల కేటాయింపు జాబితా విడుదల-

హైదరాబాద్, అక్టోబరు 1, తెలంగాణలో రెండో దశ ఎంబీబీఎస్, బీడీఎస్‌లో ప్రవేశాల కోసం ఎదురు చూస్తున్న వాళ్లకు గుడ్ న్యూస్. ఇప్పటికే తమకు కావాల్సిన కాలేజీలో సీట్లను ఎంపిక చేసుకున్న విద్యార్థులు వాటి ఫలితాల కోసం ఎంతగానో ఎదురు చూస్తున్నారు. వారి ఎదురు చూపులకు తగ్గట్టుగానే కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఆ రెండో దశ సీట్ల కేటాయింపు వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టింది. రెండో దశలో ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల కేటాయింపునకు సంబంధించిన వివరాలు తెలుసుకునేందుకు విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్‌లోకి లాగిన్ అవ్వాల్సిన పని లేదు. నేరుగా అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లి సెకండ్ ఫేజ్ సీట్ల కేటాయింపు వివరాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పీడీఎఫ్ ఉన్న వివరాల్లో మీ పేరు మీకు కేటాయించిన కాలేజీ వివరాలను చెక్ చేసుకోవచ్చు. డౌన్‌లోడ్ చేసిన సెకండ్ ఫేజీ ఎంబీబీఎస్, బీడీఎస్ జాబితా పీడీఎఫ్‌లో ర్యాంకులు, రోల్ నెంబర్ వారిగా కేటాయించిన కాలేజీల వివరాలు ఇచ్చారు. అందులో మీరు మీ మెరిట్ ఆధారంగా సాధించిన కాలేజీ గురించి చూడొచ్చు. ఇందులో ర్యాంకు, కేటగిరి, రిజర్వేషన్లు ఇతర ప్రాధాన్యతల ఆధారంగా కేటాయింపులు జరిగాయి. వాటిని చెక్ చేయవచ్చు. మీ పేరుకు ఎదురుగా అన్ని వివరాలు పొందుపరిచారు. మీరు డౌన్‌లౌడ్ చేసిన రెండో దశ ఎంబీబీఎస్, బీడీఎస్, పీడీఎఫ్‌ను ప్రింట్ తీసి పెట్టుకోవాలి. ఇందులో మీకు కేటాయించిన కాలేజీ నచ్చినట్టు అయితే తర్వాత ప్రక్రియ పూర్తి చేయాలి. ఆ కాలేజీకి వెళ్లి ఫీజు చెల్లించి మిగతా వివరాలు అందజేయాలి. అప్పుడే మీకు కేటాయించిన సీటు మీకు కన్ఫామ్ అవుతుంది. లేకుంటే గడువు లోపు ఈ పని పూర్తి చేయకుంటే మాత్రం సీట్లు క్యాన్సిల్ అయ్యే అవకాశం ఉంటుంది. మీరు నీట్ అప్లికేషన్ నింపేటప్పుడు ఇచ్చిన మెయిల్, ఫోన్ నెంబర్‌కి కూడా వివరాలు పంపించారు. ఒక్కసారి చెక్ చేసుకోండి. కొన్ని సార్లు మెయిల్‌లో వివరాలు స్పాన్‌లోకి వెళ్లి ఉంటాయి. అందులో కూడా చెక్ చేయాల్సిన అవసరం ఉంది. మీకు కేటాయించిన కాలేజీ పేరుతో మీకు అలాట్మెంట్ లెటర్ వచ్చి ఉంటుంది. దాన్ని డౌన్‌లోడ్ చేయాలి అంటే కచ్చితంగా అధికారిక వెబ్‌సైట్‌లోకి లాగిన్ కావాలి. అప్పుడే దాన్నిడౌన్ లోడ్ చేసుకోగలరు. కాలేజీకి వెళ్లినప్పుడు కచ్చితంగా ఇది ఇస్తేనే మీరు తర్వాత ప్రక్రియ పూర్తి చేయడానికి వీలవుతుంది. డౌన్‌లౌడ్ చేసిన తర్వాత ఎంబీబీఎస్ అభ్యర్థులు నలభై వేలు, బీడీఎస్ అభ్యర్థులు ఇరవై వేలు చెల్లించాలి. అలా చెల్లించిన తర్వాత మీ సీటును హోల్డ్ చేస్తారు. ఒక తేదీని మీకు ఇస్తారు. ఆ తేదీ లోపు మీరు కాలేజీకి వెళ్లి మిగతా ప్రక్రియ పూర్తి చేయాలి. ఆన్‌లైన్‌లో వివరాలు అందివ్వకుండా కూడా కాలేజీకి వెళ్లినా ప్రయోజనం ఉండదు. ఈ రెండింటిలో ఏది చేయకున్నా సరే మీ సీటును రద్దు చేస్తారు. తర్వాత విడత కౌన్సెలింగ్స్‌లో ఆ సీటును ఉంచుతారు. అందుకే కచ్చితంగా ఆన్‌లైన్ ఆఫ్‌లైన్ ప్రక్రియ పూర్తి చేయాలి. నచ్చిన సీటు రాని వాళ్లు తర్వాత విడత కౌన్సెలింగ్‌లో పాల్గొనవచ్చు.

## డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా నాపై కేసులు పెడుతున్నారు.

**తిరుపతిలో మిథున్ రెడ్డి మీడియా సమావేశం**

తిరుపతి ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఎదుర్కోడానికి నేను సిద్ధం . వెనక్కితగ్గే పరిస్థితి లేదని ఎంపి మిథున్ రెడ్డి అన్నారు. జైల్లో ఖైదీగా ఉండాల్సిన పరిస్థితి వచ్చింది . కోర్టు పెట్టిన ఆంక్షలు మేరకు పూర్తి స్థాయి వివరాలు వెల్లడించలేక పోతున్ననని అన్నారు. గతంలో ఎయిర్ పోర్ట్ లో జరిగిన సంఘటనపై నన్ను, చెవిరెడ్డి, బియ్యపు మధుసూదన్ రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో పెట్టారు. టీడీపీ అధికారంలో ఉంటే నాపై హరాస్మెంట్ కేసులు పెడుతూనే వస్తున్నారు. నాకు అండగా ఉన్న జగన్ మోహన్ రెడ్డి, పార్టీ కార్యకర్తలకు నా ధన్యవాదాలు. డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా నాపై కేసులు పెట్టి, ప్రభుత్వం చేసే తప్పులను కప్పి పుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. జైల్లో టెరరిస్టులను, ఉగ్రవాదులను పెట్టినట్లు నన్ను పెట్టారు . వేరొకరితో మాట్లాడే పరిస్థితులు లేకుండా చేశారు . సౌకర్యాల విషయంలో కోర్టు ఆదేశాలను జైలు అధికారులు అమలు చేయలేదు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి కోర్టు ఆదేశాలు అమలు చేయలేక పోయారని నమ్ముతున్నానని అన్నారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతరం నాపై ప్రత్యేక నిఘా ఉంచారు. విజయవాడలో సీసీ కెమెరాలను పర్యవేక్షించారని సమాచారంమని అన్నారు.

# స్థానిక సమరానికి పార్టీలు రెడీ

హైదరాబాద్, అక్టోబర్ 1, స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యుల్ విడుదల చేయడంతో గ్రామాల్లో రాజకీయాలు వేడె క్కాయి. పల్లెల్లో పట్టు సాధించుకునేందుకు రాజకీయ పార్టీలు తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. మెజార్టీ సీట్లు సాధించుకోవడమే లక్ష్యంగా ఎత్తుగడలతో ముందుకు సాగనున్నాయి. మొదటగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, ఆ తర్వాత సర్పంచ్ ఎన్నికలు జరగనుండటంతో నెలన్నర పాటు గ్రామా ల్లో ఎన్నికల వాతావరణం కనిపించనుంది.ఆ తర్వాత మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు కూడా నిర్వహించే అవకాశం ఉంది. దీంతో రాజకీయ పార్టీలన్నీ విమర్శలు, ప్రతి విమర్శలకు కత్తులునూరుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీకి కొంత మేర కలసివ స్తాయి. చేసిన అభివృద్ధి, సంక్షేమంతో పాటు భవిష్యత్‌లో చేయాల్సిన పనులు చెప్పుకోవడానికి అధికార పక్షానికి అవకాశం ఉం టుంది. ఇక ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వ వైఫల్యాలు, అమలుకాని ఎన్నికల హామీలపై ప్ర భుత్వాన్ని ప్రశ్నిస్తూ ఇరుకునపెట్టే ప్రయత్నం చేస్తుంటాయి. అధికార కాంగ్రెస్ పార్టీ, స్థానిక ఎన్నికల్లో విజయం సాధించేందుకు పటిష్టమైన ప్రణాళికలు రచిస్తున్నది. ఒక వైపు పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతానికి చర్యలు తీసుకుంటూనే మరో వైపు బీఆర్ఎస్, బీజేపీపైన విమర్శల జోరు పెంచు తోంది. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాళేశ్వరం, ఫార్ములా ఈ కారు రేసులో అవినీతి జరిగిందని, విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. బీఆర్ఎస్ హయాంలో రూ. లక్ష కోట్లకు పైగా అవినీతి జరిగిందని విమర్శలతో పాటు బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తోంది. పార్టీ అధికారంలోకి వచ్చాక అమలుచేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రచారాస్త్రాలుగా మల్చుకోవాలని భావిస్తున్నది. ప్రధానంగా రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న వరికి రూ. 500 బోనస్ , ధరణి స్థానంలో భూమాత పోర్టల్ తీసుకురావడం వంటి అంశాలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రభావం చూపుతాయని అధికార కాంగ్రెస్ పార్టీ అం చనా వేస్తున్నది.దీంతోపాటు ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత గృహవిద్యుత్, రూ. 500 లకే గ్యాస్, రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ వంటి అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయించింది. అంతేకాకుండా గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన, ఫోర్త్ సిటీకి ఫౌండేషన్, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య అభివృద్ధి, మూసీ నదీ ప్రక్షాళన, ఇం టిగ్రేటెడ్ స్కూల్స్ వంటి కార్యక్రమాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్తామని కాంగ్రెస్ నేత లు చెబుతున్నారు.ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని కూడా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయిం చారు. అయితే యూరియా సమస్యపై క్షేత్రస్థాయిలో కొంతమేర వ్యతిరేకత వచ్చినప్ప టికి.. కేంద్రంతో ఎప్పటికిప్పుడు సంప్రదింపులు నిర్వహించి యూరియా సమస్యను చాలా వరకు పరిష్కరించినట్టు భావిస్తున్నారు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ కూడా పార్టీ శ్రేణులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూనే ఉంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా సమస్యలపై నిరంతరం క్షేత్రస్థాయిలో ఉంటూ పార్టీ కేడర్‌కు దిశానిర్దేశం చేస్తోంది. బీఆర్ఎస్ అధికారం కోల్పోయాక .. ఆ తర్వాత వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క ఎంపీ సీటు గెలుచుకోకపోవడంతో కొంతకాలం స్థబ్దతగా ఉన్నప్పటికి.. ఇప్పుడు ప్రభు త్వంపై విమర్శలు జోరు పెంచింది.ప్రభు త్వం తీసుకొచ్చిన హైడ్రాతో పేదల బతుకులు ఆగమైనాయని, యూరియా కొరతను తీర్చడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని క్షేత్ర స్థాయిలో ఆందోళలను చేపడుతూ పార్టీలో మరింత కదలిక తీసుకొచ్చే ప్రయ త్నం చేస్తున్నారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గజ్వేల్‌లోని తన వ్యవసాయ క్షేత్రం నుంచే పార్టీ శ్రేణులను ఎన్నిక లకు సన్నద్ధం చేస్తున్నారు.ఇక కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు పార్టీ ముఖ్య నేతలు నిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తు న్నారు. తద్వారా పార్టీ శ్రేణులను పనిలో పెడుతున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేయడంలో ప్రభుత్వం విఫలమైందని 'బాకీ కార్డు' పేరుతో వినూత్న కార్యక్ర మాన్ని బీఆర్ఎస్ చేపట్టింది. యూరియా కొరతతో రైతులు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, అది తమకు స్థానిక సం స్థల ఎన్నికల్లో కలిసి వస్తుందనే అభిప్రాయం తో గులాబీ నేతలున్నారు. లోకల్‌బాడీ ఎన్నికల్లో ఈసారి సత్తా చాటాలని కమల దళం ఉవ్విళ్లూరుతోంది. ఎన్నికల హామీలు నేరవేర్చడం, ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా బీజేపీనే అంటూ ఆ పార్టీ నేతలు చెప్పుకుంటున్నారు. గ్రామాల్లో యువత మెజార్టీగా బీజేపీనే ఆదరిస్తున్నారని, పంచాయతీల్లో మెరుగైన స్థానాలు వస్తాయనే అంచనాతో ఉన్నారు. 20 నెలల కాంగ్రెస్ పాలనలో గ్రామాలకు చేసిందేమి లేదని, ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు కేంద్ర వాటా ఉందన్న విషయాన్ని ప్రజలకు వివరించనున్నారు. వీటితో పాటు జాతీయ రహదారులు, కేంద్రం నిధులతోనే జాతీయ ఉపాధి హామీ పనుల వంటివి అమలవుతున్నాయనే విషయాన్ని ప్రజలకు వివరించాలనే ఆలోచనతో ఉన్నారు. అసెంబ్లీలో 8 మంది ఎమ్మెల్యేలతో పాటు 8 మంది ఎంపీలు కూడా ఉన్నందున ఆయా నియోజక వర్గాల్లో బీజేపీకి అనుకూల పవనాలు వీస్తాయని ఆ పార్టీ నాయకులు ఆశిస్తున్నారు.స్థానిక ఎన్నికల్లో టికెట్ సాధించేందుకు ప్రధాన పార్టీలకు చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతలు తమ ప్రయత్నాలను స్పీడప్ చేశారు. రాష్ట్ర పార్టీ ముఖ్య నేతల దగ్గర లాబీయింగ్ పెరిగినట్టు తెలుస్తున్నది. రిజర్వేషన్ల ప్రకారం తమకు కలిసి వచ్చే ఆయా సామాజికవర్గాల నేతలు టికెట్లపై తమ వాదనలు పార్టీ ముఖ్యుల దగ్గర వినిపిస్తూ టికెట్లు తమకే ఇవ్వాలని విజ్ఞప్తులు చేసుకుంటున్నారు. రిజర్వేషన్ల ద్వారా ఈసారి జనరల్ స్థానాలు తగ్గడంతో ఆ సీట్లపై భారీఎత్తున ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ప్రధానంగా అధికార పార్టీలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తమ బంధువులు, వారసులను రంగంలోకి దింపేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు పార్టీ వర్గాలు చెప్తున్నాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు గ్రామాల్లో పట్టున్న నాయకులను బరిలో దింపాలనే ఆలోచనతో ఉన్నారు. అన్ని పార్టీలకు చెందిన ఆశావాహులు మాత్రం గ్రామాల్లో వివిధ కార్యక్రమాలకు హాజరవుతూ గత కొన్ని నెలలుగా హడావుడి చేస్తున్నారు.

# కొత్తవారికే సీట్లా...

# రిజర్వేషన్లతో తారుమారైన లెక్కలు

నిజామాబాద్, అక్టోబరు 1, ప్పుడు ఎప్పుడు అని ఎదురు చూసిన ఎన్నికల సైరన్ మోగింది. స్థానికం సమరానికి సన్నద్ధం కావాలని ఎన్నికల కమిషన్ పిలుపునిచ్చింది. మరోవైపు పంచా యతీ పోరుకు పట్టుదలతో కృషి చేయాలని ఆయా పార్టీలు కసరత్తు చేస్తున్నాయి. పంచాయతీ పోరుతో పల్లెల్లో ఎన్నికల వేడి కాస్తుంది. నువ్వా నేనా అనే రీతిలో పోటీదారులు సమరానికి సై అంటున్నారు.జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలను రెండు విడతలుగా నిర్వహించగా, పంచాయతీ ఎన్నికలను మూడు విడుత లగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లకు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర, జిల్లా అధికార యంత్రాంగం అప్పుడే ఎన్నికల ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. సమీక్షలు సమావేశాలతో కలెక్టర్ స్థాయిని మొదలుకొని డివిజన్ స్థాయి అధికారుల వరకు బిజీగా ఉన్నారు.ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్లు కొందరి ఆశావా వులకు నిరాశ మిగిల్చాయి. ఈ దఫా ఎన్నికల్లో తామే పోటీగా ఉంటామని భావించిన వారికి రిజర్వేషన్లు 'నో' అనే దిబ్బ కొట్టాయి. జనాభా గణాంకాల ప్రకారం ఈ దఫా ఎన్నికలు అనూహ్య రీతిలో రిజర్వేషన్లు మారిపోయాయి. ఈసారి స్థానికం ఎవరికి అనుకూలంగా ఉంటుందన్న చర్చ జోరుగా సాగుతోంది.మరోవైపు కమలనాథులు సైతం ప్రధాని మోదీ చరిష్మాతో అనుకూలమైన చోట్లల్ల పాగా వేసే ప్రయత్నం చేస్తు న్నారు. గత మాసం రోజుల నుండి ఎన్నికల నగరా కోసం వేచి చూసిన వాళ్లంతా ఎన్నికల కమిషన్ నుండి సైరన్ మోగడంతో పలు పార్టీలు తమ పంతాను మొదలుపెట్టాయి. రాష్ట్రవ్యాప్తంగా 565 జెడ్పిటిసి స్థానాలు, 5749 ఎంపీటీసీ స్థానాలకు గాను రెండు విడతలుగా ఎన్నికలు జరగనున్నాయి.అలాగే మూడు విడతలుగా పంచాయతీ పోలింగ్ జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా పంచాయితీ ఎన్నికల్లో 81,65,894 మంది పురుష ఓటర్లు ఉండగా, 85 లక్షల 36,770 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. మరో 54 ఇతరుల ఓటర్లు ఉండగా, ఒక కోటి 67 లక్షల 3165 మంది ఓటర్లు పంచాయతీ పూర్ లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరి అనుగ్రహాన్ని పొంది విజేతలుగా నిలిచేందుకు అభ్యర్థులు రంగంలోకి దిగనున్నారు.ఇప్పటికే కాంగ్రెస్ బి ఆర్ఎస్, బిజెపి, సిపిఐ సిపిఎం పార్టీలు సమర్థులైన అభ్యర్థుల వేటలో నిమగ్నులై ఉన్నారు. ఆయా ప్రాదేశిక నియోజకవర్గం స్థాయిలో ప్రజల్లో ఎవరెవరికి పట్టుంది అన్న విషయాలను పరిగణలో తీసుకొని వారిని అభ్యర్థు లుగా రంగంలోకి దింపేందుకు మూడు పార్టీల నేతలు సమాలోచనలు చేస్తున్నారు.ఇప్పటికే జెడ్పిటిసి ఎంపీటీసీ, ఎంపీపీ స్థానాలకు రిజర్వేషన్లను ఎన్నికల కమిషన్ ప్రకటించింది. దీంతోపాటు సర్పంచులకు వార్డు మెంబర్ల స్థానాలకు రిజర్వేషన్లు ప్రకటించింది. కామారెడ్డి జిల్లాలో బాన్సువాడ జెడ్పిటిసి స్థానం బీసీకి కేటాయించగా, భిక్కనూర్ బీసీకి కేటాయించారు. బిబిపేట్ బీసీ మహిళకు రాగ, బిచ్కుంద అన్ రిజరవ్డ్ కు, బీర్కూర్ అన్ రిజర్వుడుకు కేటాయించారు.దోమకొండ అన్ రిజరవ్డ్ మహిళకు దక్కగా, డోంగ్లి షెడ్యూల్ క్యాస్ట్ మహిళకు, గాంధారి బిసి మహిళకు కేటాయించారు. కామారెడ్డి ఎస్సి కి కేటాయించగా, లింగంపేట్ బీసీకి కేటాయించారు, మాచారెడ్డి ఎస్టి మహిళకు, మద్నూర్ బీసీ సామాజిక వర్గానికి దక్కింది. మహమ్మద్ నగర్ బీసీ మహిళకు వెళ్లగా, నాగిరెడ్డిపేట్ ఎస్సీ మహిళకు రిజర్వ్ అయింది. నస్రుల్లాబాద్ అన్ రిజర్వుడు గా కేటాయించగా, నిజాంసాగర్ బీసీ మహిళకు కేటాయించారు.పాల్వంచ బిసి వర్గానికి పోగా, పెద్ద కొడపుగల్ బీసీకి కేటాయించారు. పిట్లం అన్ రిజర్వుడు మహిళకు కేటాయించగా, రాజంపేట ఎస్టి కి దక్కింది. రామారెడ్డికి బీసీ మహిళకు, సదాశివ నగర్ అన్ రిజర్వుడు మహిళకు కేటాయించారు. తాడ్వాయి అన్ రిజర్వుడు కాగా, ఎల్లారెడ్డికి అన్ రిజర్వుడు మహిళలకు కేటాయించారు . జడ్పిటిసి స్థానాలతో పాటు మండల పరిషత్ అధ్యక్షుల స్థానాల రిజర్వేషన్లు కూడా ఎన్నికల కమిషన్ రిజర్వేషన్లను ప్రకటించింది.బాన్సువాడ బిక్కనూర్ బీసీలకు కేటాయించగా, బిబిపేట్ బీసీ మహిళకు బిచ్కుంద అన్ రిజరవ్డ్ మహిళకు, బీర్కూర్ అన్ రిజరవ్డ్ మహిళకు, దోమకొండ అన్ రిజర్వుడు , డోంగ్లి ఎస్సీ మహిళకు, గాంధారి బీసీకి కేటాయించారు. జుక్కల్ ఎస్సీకి, కామారెడ్డి ఎస్టీ మహిళలకు, లింగంపేట్ బీసీకి వర్గానికి దక్కింది. మాచారెడ్డి ఎస్ టి మహిళ కు రాగా, మద్నూర్ బీసీ కి వెళ్ళింది. మహమ్మద్ నగర్ బిసి మహిళకు, నాగిరెడ్డిపేట్ ఎస్సీకి కేటాయించారు.నస్రుల్లాబాద్ అన్ రిజరవ్డ్ మహిళకు, నిజాంసాగర్ బీసీ మహిళకు కేటాయించగా పాల్వంచ బిసి మహిళ ఖాతాలోకి వెళ్ళింది. పెద్ద కోడప్గల్ బిసి మహిళకు, పిట్లం అన్ రిజర్వ్ కేటాయించగా, రాజంపేట ఎస్టికి కేటాయించారు. రామారెడ్డికి బీసీ మహిళకు సదాశివ నగర్ కు అన్ రిజర్వుడు కేటాయించగా, తాడ్వాయికి అన్ రిజర్వ్ మహిళకు, ఎల్లారెడ్డి అన్ రిజర్వుడుకు కేటాయిస్తూ ఎన్నికల కమిషన్ రిజర్వేషన్లను ప్రకటించింది.గత ఏడాదికాలంగా చాలా చోట్లలో తామే జడ్పిటిసిలుగా, సర్పంచులుగా పోటీలో నిలిచి గెలుపొందుతామని ఆశతో ఆయా ప్రాంత ప్రజలను మచ్చిక చేసుకునేందుకు పెద్ద మొత్తంలో ఖర్చు చేసుకున్నారు. ఆలయాలకు విరాళాలు ఇవ్వడం, పర్వదినాల్లో అన్నదానాలు పెట్టడం, సమస్యల్లో ఉన్నవారికి ఆర్థికంగా ఆదుకోవడం, పెళ్లిళ్లకు ఇతరత్రా కార్యక్రమాలకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు ఆశావాహులు లక్షల్లో ఖర్చు చేసుకున్నారు.ప్రస్తుతం రిజర్వేషన్ల దెబ్బ వారి ఆలోచనలు బెడిసి కొట్టింది. సామాజిక వర్గం ప్రకారం పురుషులకు రిజర్వ్ అవుతాయి అనుకున్న స్థానాలు మహిళలకు రిజర్వు కావడం, బీసీ వర్గానికి దక్కుతాయనుకున్న ప్రాంతాలు ఎస్సీ కోటాలోకి వెళ్లిపోవడం, తమ వర్గానికి వస్తాయనుకున్న ప్రాదేశిక నియోజకవర్గం జనరల్ గా రిజర్వ్ కావడంతో వారి ఆశలపై రిజర్వేషన్లు నీళ్లు చల్లాయి. ఇంతకాలం తమ తమ స్థానాల్లో పట్టు సాధించి అభ్యర్థులుగా ఉంటాం అనుకున్న వారు పోటీకి దూరం కాగా బరిలోకి దిగేందుకు ముందుకు వస్తున్నాయి. ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని వారు కూడా ఈసారి స్థానికం పంచాయతీ పోరులో అభ్యర్థులుగా నిలబడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రజా సమస్యలు, సామాజిక స్పృహ, ప్రగతి అనే అంశాలపై ఏమాత్రం అవగాహన లేని వారు కూడా రిజర్వేషన్ల ప్రక్రియతో ఎన్నికల్లో నిలబడే ఛాన్స్ వచ్చింది.వారిని బరిలోకి దింపి గెలిపించుకోవాలన్న తహతహ ప్రధాన పార్టీ నేతలు తొలగిసలాడుతోంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల్లో స్థానిక సమరం ఈసారి వాడి వేడిగా సాగనుంది. రాజకీయం రసవత్తరంగా మారి పంచాయితీ పోరులో తాజా మాజీ ఎమ్మెల్యేలు సైతం తమ సత్తాను చాటుకునే పంతంతో ముందుకు కదులుతున్నారు. కామారెడ్డి గంప గోవర్ధన్, ఎల్లారెడ్డి సురేందర్, నిజామాబాద్ రూరల్ బాజిరెడ్డి గోవర్ధన్, జుక్కల్ హనుమాన్ షిండే మాజీ ఎమ్మెల్యేలు తమ తమ నియోజకవర్గాలలో పంచాయితీ ఎన్నికలను సవాల్ గా తీసుకుంటున్నారు.ఈ స్థానిక సమరంలోనే తమ పట్టు సాధిస్తే రాబోయే ఎన్నికలకు తమకు అనుకూల వాతావరణం కల్పించుకునే అవకాశం ఉంటుందన్న ఆలోచనతో అడుగేస్తు న్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో స్పీకర్ గా కొనసాగి అదే పార్టీ జెండాపై ఎమ్మెల్యేగా గెలిచిన పోచారం శ్రీనివాస్ రెడ్డి తదుపరి కాంగ్రెస్ పార్టీలో చేరిపోవడంతో బాన్సువాడ సెగ్మెంట్లో రాజకీయం వేడి హాట్ హాట్ గా కొనసాగుతోంది.ఈ నియోజకవర్గంపై ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్, నిజామాబాదు రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధనలు దృష్టి సారించారు. ఇరువురు నాయకులు సెగ్మెంట్లో తమ తమ అనుచర గణాన్ని పెంచుకునే దిశగా చర్యలకు ఉపక్రమిస్తున్నారు.గత ఏడాది కాలంగా ఇరువురు మాజీలు తమ ఉనికిని పదులపరుచుకునేందుకు వివిధ కార్యక్రమాల రూపంలో మేమున్నామనే ధీమాను కనబరుస్తూ వచ్చారు. అదే తరుణంలో స్థానిక సమరం, పంచాయతీ ఎన్నికలు రావడంతో కామారెడ్డి జిల్లా నియోజకవర్గాల దృష్టింత బాన్సువాడ సెగ్మెంట్ పైనే పడింది.

ఏదేమైనా ఇటు పండుగల వాతావరణం... అటు ఎన్నికల వేడి... ఓటర్లకు మరింత సంబరాన్ని ఇచ్చే విధంగా తయారయింది.

# పువ్వులను పూజించడం తెలంగాణ గొప్ప సంస్కృతి

## జిల్లా ఎస్పీ:.రావుల గిరిధర్



వనపర్తి. పోలీసులకు వారి కుటుంబ సభ్యులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు. సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దంపట్టే ఆటపాటలు, కోలాటాలతో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు. కన్నుల పండుగగా వనపర్తి జిల్లా పోలీసు కుటుంబం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు.

బతుకమ్మ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ సతీసమేతంగా హాజరై వేడుకలను ప్రారంభించారు×బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మీయతను ప్రతిబింబించే పండుగని ఇలాంటి వేడుకలు సాంప్రదాయ విలువలను కాపాడటమే కాకుండా కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

అన్నారు. సోమవారం రోజు వనపర్తి జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీసుకార్యాలయంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ జిల్లా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ వారి సతీమణి బండి అపర్ణ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి బతుకమ్మ ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు.ఈ బతుకమ్మ వేడుకలలో జిల్లాలోని అన్ని పోలీస్టేషన్ల అధికారులు, సిబ్బంది, మహిళ అధికారులు, వారి కుటుంబసభ్యులతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళా ఉద్యోగులు వివిధ రకాల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను ఒకేచోట చేర్చి, రంగురంగుల చీరలతో బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలతో ఆడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా సందడి చేశారు..ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే పండుగని ఇలాంటి వేడుకలు సాంప్రదాయ విలువలను కాపాడటమే కాకుండా, కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయని ఎక్కడైనా దేవుళ్లకు పూలు పెట్టి కొలుస్తాము, కానీ పువ్వులనే దేవతగా కొలిచే సాంప్రదాయం ఒక తెలంగాణలో మాత్రమే ఉందన్నారు. తెలంగాణ సంస్కృతికి చారిత్రక చిహ్నం బతకమ్మని మరియు తెలంగాణ సంస్కృతికి అద్ద పట్టే బతుకమ్మ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతున్నాయని తెలిపారు. పోలీసు వారి కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ ఆడటం ఇంత మంది కుటుంబ సభ్యులను కలిసినందుకు వారితో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నందుకు ఆనందంగా ఉందని ఎస్పీ అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ పోలీసు సిబ్బంది,వారి కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ ఆడుతూ సాంప్రదాయ ఉత్సాహాన్ని పంచుకున్నారు. మహిళా పోలీసు సిబ్బంది అందరూ రంగురంగుల చీరలతో బతుకమ్మలను అలంకరించి పాటలు పాడుతూ ఆనందోత్సాహాలతో వేడుకను జరిపారు. అనంతరం అందంగా, సాంప్రదాయ శైలిలో బతుకమ్మలను రూపొందించిన వారికి ప్రత్యేక బహుమతులను ప్రదానం చేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ సతీమణి తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు, బండి అపర్ణ వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వర రావు, కార్యాలయం ఏవో, సునందన, వనపర్తి సిఐ, కృష్ణయ్య, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూర్ సీఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ,నరేష్,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, మహిళా ఎస్సైలు, స్వాతి, రాణి, రజిత,దివ్య. హిమబిందు, జిల్లాలోని ఎస్సైలు, మహిళ పోలీసు సిబ్బంది పోలీసుకార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయుధ పూజా కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకుడు ఉండే కోటి అంజి.

.వనపర్తి జిల్లా కేంద్రంలోని వనపర్తి పట్టణంలోని 23వ వార్డులోని వల్లబ్ నగర్ గౌతమ్ మోడల్ హైస్కూల్లో నిర్వహించిన విజయదశమి పండుగ రాష్ట్రీయ స్వయక్ సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్ఎస్ఎస్ కార్యకర్తల ఆయుధ పూజాలు పాల్గొన్న 23 వార్డు ఆర్ఎస్ఎస్ కార్యకర్త ఉండే కోటి అంజి పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సుమిత్రమ్మ,సంధ వెంకటేష్, చంద్రశేఖర్, ఉండే కోటి వెంకటేష్, ఉండే కోటి దీక్షిత్ రాజ్, జ్ఞానేశ్వర్, ఉండే కోటి కౌసల్య, వేదశ్రీ, నాగరాజు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు

# నరసరావుపేటలో అట్టహాసంగా సామాజిక పెన్షన్ల పంపిణీ

## ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చదలవాడ



నరసరావుపేట, రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద అక్టోబర్ 1న ప్రారంభమైన సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నరసరావుపేట నియోజకవర్గంలో పండుగలా మారింది. తెల్లవారుజాము నుంచే అధికారులు, ప్రజాప్రతినిధులు ఇంటింటికీ తిరిగి వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పెన్షన్లను స్వయంగా వెళ్లి లబ్ధిదారులకు అందజేశారు. వాలంటీర్ల సహకారం లేకుండానే ఈ పంపిణీ విజయవంతంగా జరిగిందని, ఇది కూటమి ప్రభుత్వ నిబద్ధతకు మరో ఉదాహరణ అని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. నియోజకవర్గంలోని దాదాపు 6 వేల మంది ప్రయోజనాలకు మొత్తం రూ.5 కోట్ల పెన్షన్ మొత్తాన్ని పంపిణీ చేశామని ఎమ్మెల్యే అరవింద బాబు అన్నారు. ప్రతి ఒక్కరికీ నెలవారీ పెన్షన్లు ప్రజల జీవనోపాధికి బలమైన మద్దతుగా నిలుస్తున్నాయి అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 63.50 లక్షల మందికి రూ.2,745.50 కోట్లు విడుదల చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం అద్భుతంగా సాగుతోంది అని అన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో కూడా ఇదే ఉత్సాహంతో పంపిణీ పూర్తి చేశాం అని ఆయన అన్నారు.నరసరావుపేట పట్టణంలోని 28వ, 30వ వార్డుల్లోని ఏనుగు బజార్ ప్రాంతంలో ప్రత్యేకంగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, అక్కడి ప్రజల ఇళ్లకు వెళ్లి పెన్షన్ అందజేశారు. ప్రతి ఒక్కరినీ సంతోషపడేలా చేశాం అన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువుల ముఖాల్లో కనిపించిన సంతోషం మాకు అతి పెద్ద పురస్కారం అని అన్నారు. రాష్ట్రంలో వాలంటీర్ల సహాయం లేకుండా ఈ పంపిణీ విజయవంతమవడం మా ప్రభుత్వం సామర్థ్యానికి నిదర్శనం అని ఎమ్మెల్యే అరవింద్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, స్థానిక అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు కలిసి ఇంటింటికీ తిరిగి ప్రజలతో మమేకమై మాట్లాడుతూ పెన్షన్లు పంపిణీ చేశారు అని అన్నారు. ప్రజల సంక్షేమానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది అని ఎమ్మెల్యే అన్నారు. ఈ పెన్షన్ పథకం ద్వారా మా నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి మద్దతు అందుతోంది అని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని అని ఎమ్మెల్యే అరవింద బాబు నరసరావుపేట నియోజకవర్గ

# దుర్గం చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే పనులు త్వరగా పూర్తి చేయాలి:

## జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్






**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, అక్టోబర్ 1, 2025:దుర్గం చెరువును తెలంగాణలో ఒక ప్రధాన పర్యాటక గమ్యస్థానంగా అభివృద్ధి చేయడానికి చేపట్టిన పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఇంజనీరింగ్ అధికారులు, ఎస్ఎన్‌డిపి, లేక్స్ విభాగాలతో రహేజా ఐటీ పార్క్ (హైదరాబాద్) ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులకు సూచించారు. బుధవారం కమిషనర్ ఆర్.వి. కర్ణన్ దుర్గం చెరువును పరిశీలించి, చెరువు ప్రొటెక్షన్ పనులతో పాటు ప్రతిపాదిత అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు.

చెరువులోకి మురుగు నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భారీ వర్షాల సమయంలో పరిసర కాలనీలు ముంపు బారిన పడకుండా ఉండేందుకు చెరువు నీటి మట్టాన్ని FTL కంటే తక్కువగా ఉంచాలని లేక్స్ విభాగానికి ఆదేశాలు ఇచ్చారు. కమిషనర్ ప్రోత్సాహంతో రహేజా ఐటీ పార్క్ సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (%జూ=%) పథకం కింద దుర్గం చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులకు నిధులు సమకూర్చడానికి ముందుకొచ్చింది. రెండు సంవత్సరాల పాటు చెరువును సంరక్షించడానికి ఆ సంస్థ బాధ్యత తీసుకుంది. ఇందులో భాగంగా చెరువు చుట్టూ కంచె ఏర్పాటు, నిరంతర శుభ్రపరిచే చర్యలు, నీటిమొక్కలు, తేలియాడే వ్యర్థాలను తొలగించడం, అలాగే వాకింగ్ ట్రాక్, సైక్లింగ్ ట్రాక్, ల్యాండ్‌స్కేపింగ్, పచ్చదనం ఏర్పాటుతోప్రజలకు సౌకర్యాలు కల్పించనున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆర్.వి. కర్ణన్, రహేజా ప్రతినిధులను పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. అలాగే ఎస్ఎన్‌డిపి, లేక్స్ విభాగాలను కూడా లేక్ ప్రొటెక్షన్,అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

క్షేత్ర పరిశీలనలో జిహెచ్ఎంసి కమిషనర్ వెంట హెచ్.ఎమ్.డబ్ల్యూ.ఎస్.ఎస్.బి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ బోర్కడే హేమంత్ సహదేవ్ రావు, జీహెచ్ఎంసీ ఎస్.ఇ. శంకర్ నాయక్, రహేజా గ్రూప్ నుండి బాలరాజు, జీహెచ్ఎంసీ ఇ.ఇ. శిరీష, సీజీఎం (ఎస్‌టిపి) పద్మజ, లేక్స్ విభాగం డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జగదీష్ లు ఉన్నారు.

# తెలంగాణ తల్లి ఫ్లైఓవర్ పేరులో మార్పు లేదు:

## స్పష్టం చేసిన జిహెచ్ఎంసి ప్రాజెక్ట్స్ వింగ్

హైదరాబాద్, అక్టోబర్ 01, 2025: తెలంగాణ తల్లి ఫ్లైఓవర్ పేరులో ఎలాంటి మార్పు లేదని జిహెచ్ఎంసి ప్రాజెక్ట్స్ వింగ్ తెలిపింది.
ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన జారీ చేసింది.
జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఇప్పటికే ఈ ఫ్లైఓవర్ కు తెలంగాణ తల్లి ఫ్లైఓవర్ గా నామకరణం చేస్తూ అమోదం తెలిపింది.
ఫ్లై ఓవర్ కు ఒకవైపు బోర్డ్ ఏర్పాటు పనులు పూర్తి అయ్యాయి. రెండోవైపు బోర్డు ఏర్పాటుకు ఫౌండేషన్ క్యూరింగ్ జరుగుతున్నది.
క్యూరింగ్ పీరియడ్ పూర్తి కాగానే రెండు రోజుల్లో రెండో సైడ్ బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రాజెక్ట్స్ వింగ్ తెలిపింది.
అప్పటి వరకూ ఇప్పటికే ఏర్పాటు చేసిన బోర్డును కప్పి ఉంచామని స్పష్టతనిచ్చింది.
రెండింటిని కలిపి ఒకేసారి ప్రారంభిస్తామని జీహెచ్ఎంసీ ప్రాజెక్ట్స్ వింగ్ ప్రకటనలో తెలిపింది..

# దుర్గాష్టమి పూజ నిర్వహించిన మేయర్



హైదరాబాద్, అక్టోబర్ 01, 2025: విజయదశమిని పురస్కరించుకొని బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్ లో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి దంపతులు దుర్గాష్టమి పూజ నిర్వహించారు.
అదనపు కమిషనర్ లు రఘు ప్రసాద్, కే వేణుగోపాల్, విజిలెన్స్ డీఎస్పీ నరసింహా రెడ్డి, కార్యదర్శి సత్యనారాయణ, ఓఎస్డి విజయ్ కృష్ణ, అఖిల్,పేషీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
అధికారులు, సిబ్బంది కి మేయర్ దసరా శుభాకాంక్షలు తెలిపారు.
అమ్మవారి ఆశీస్సులు నగర ప్రజలందరిపై ఉండాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రార్థించారు.

# దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన మేయర్ , డిప్యూటీ మేయర్, కమిషనర్

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** రేపు దసరా పండుగను పురస్కరించుకుని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కమిషనర్ ఆర్ వి కర్ణన్ లు గ్రేటర్ హైదరాబాద్ నగర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.
క్రౌర్యం పై శౌర్యం, అసురత్వం పై దైవత్వం, అమానుషం పై మానవత్వం, స్వార్థం పై పరమార్థం, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకే విజయదశమి పండుగ నగర ప్రజల జీవితాల్లో ఆనందపు వెలుగులు నింపాలని వారు ఆకాంక్షించారు.

# హైదరాబాద్ - మాదన్నపేటలో దారుణం వృద్ధురాలిపై కానిస్టేబుల్ కుటుంబం దాడి

హైదరాబాద్ కుక్కను తీసుకొచ్చి తమ ఇంటి ముందు మలవిసర్జన చేయిస్తున్నారని ప్రశ్నించిన వృద్ధురాలిపై కానిస్టేబుల్ కుటుంబసభ్యులు దారుణంగా దాడి చేసారు. తన ఇంటి ముందు, పోలీస్ కానిస్టేబుల్ కుక్కకు మలవిసర్జన చేయిస్తున్నాడని వృద్ధురాలు ప్రశ్నించింది. దీంతో సదరు కానిస్టేబుల్ తన భార్య, సోదరిని పిలిచి వృద్ధురాలి మీద దాడి చేయించాడు. 60 ఏళ్ల వృద్ధురాలు అని కూడా చూడకుండా పిడిగుద్దులు గుద్దుతూ, కర్రతో దాడి చేసారు. బాధితురాలు మాదన్నపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణలో పింక్ బుక్ లేదు, రెడ్ బుక్ లేదు, బ్లూ బుక్ లేదు మాకు తెలిసిందల్లా ఖాకీ బుక్ మాత్రమే

హైదరాబాద్ సోషల్ మీడియాలో ఇష్టమొచ్చినట్లు కుటుంబ సభ్యులను కించపరిచేలా పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవుని డీజీపీ శివధర్ రెడ్డి హెచ్చరించారు. డీజీపీ గా నియమించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు. ఏ లక్ష్యంలో నన్ను నియమించారో అందుకు అనుగుణంగా పనిచేస్తామని అన్నారు. తెలంగాణలో పింక్ బుక్ లేదు, రెడ్ బుక్ లేదు, బ్లూ బుక్ లేదు. మాకు తెలిసిందల్లా ఖాకీ బుక్ మాత్రమే నని అన్నారు. లోకల్ బాడీ ఎన్నికలు మాకు మొదటి చాలెంజ్. శాంతియుతంగా ఎన్నికలు పూర్తి చేయడానికి సన్నద్ధం అవుతున్నాము . పోలీస్ శాఖలో 17000 ఖాళీలు ఉన్నాయి..ఆ నియామకాలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటాం. బేసిక్ పోలీసింగ్ తో సాంకేతికను ఉపయోగించుకుని మరింత సమర్థవంతంగా పని చేస్తాము. మావోయిస్టులు పొలిట్ బ్యూరో మల్లోజుల వేణు గోపాల్ ఇటీవల ఒక ప్రకటన రిలీజ్ చేశారు. బయటకు రావడానికి, ఆయుధాలు వదిలి పెట్టడానికి నిర్ణయం తీసుకున్నాం అని ప్రకటన రిలీజ్ చేశారు. జనరల్ సెక్రటరీ బసవరాజు ఉన్నపుడే ఆ నిర్ణయం జరిగింది.. అని వేణుగోపాల్ ప్రకటనలో పేర్కొన్నారు . వేణుగోపాల్ ఇచిన స్టేట్ మెంట్ జగన్ ఖండించారు . ప్రజా పోరాట పంథా సక్సెస్ అవట్లేదు అని మావోయిస్టులే అంటునారు. పోలీసులు వేధిస్తారని అని భయం లేకుండా ఎలాంటి సంశయం లేకుండా మావోయిస్టుల జన జీవన స్రవంతి లోకి రావాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.
చాలా మంది ఇప్పటికే పార్టీ నుండి బయటకు వస్తున్నారు..రీసెంట్ సెంట్రల్ కమిటీ మెంబర్ సుజాతక్క కూడా లొంగిపోయారు . మావోయిస్టుల లతో మాకు ఇక్కడ సమస్య లేనపుడు వాళ్ళతో చర్చలు అనవసరం .సైబర్ సెక్యూరిటీ, ఈగల్ టీం లకు పూర్తి సహకారం ఉంటుంది. బేసిక్ పోలింగ్ ఢ విజువల్ పోలీసింగ్ మానిటరింగ్ సిస్టమ్ ఇంప్రూవ్ చేస్తామని అన్నారు.

# పెరుమాళ్ళపల్లి లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



వెదురు కుప్పం, చిత్తూరు జిల్లా గంగాధరనెల్లూరు నియోజకవర్గం వెదురు కుప్పం మండలం పెరుమాళ్ళపల్లి గ్రామం నందు గత నెలలో చిన్న ముత్తయ్య అనే వ్యక్తి మరణించడంతో భార్య రెడ్డమ్మకు తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెదురు కుప్పం క్లస్టర్ ఇంచార్జి, మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, స్థానిక మాజీ ఎంపీటీసీ మోహన్ మురళి, సర్పంచ్ శశికళ ఆనంద రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు బోడిరెడ్డి.రామకృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి దనంజుయులు, సోషల్ వెల్ఫేర్ గుణశేఖర్, టిడిపి నాయకులు శ్రీనివాసులు, తిరుమలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకెన్ డ్రైవ్ చేసేవాళ్లు టెర్రరిస్టులు హైదరాబాద్ సీపీ సజ్జనార్




హైదరాబాద్ సీపీగా బాధ్య తలు తీసుకున్నాక సజ్జనార్ చేసిన కామెంట్స్ వైరలవుతున్నాయి. 'డ్రంకెన్ డ్రైవ్ చేసేవాళ్లు టెర్రరిస్టులతో సమానం. తాగిన మత్తులో వాహనం నడిపి ఎంతమందిని చంపుతారో, వాళ్లే చనిపోతారో తెలియదు. అందుకే అలాంటి వాళ్లను వదిలే ప్రసక్తే లేదు' అని సజ్జనార్ హెచ్చరించారు.
ఆయన సరిగ్గా మాట్లాడారని, డ్రంకెన్ డ్రైవ్ చేసేవాళ్లను వదలొద్దని నెటిజన్లు సపోర్ట్ చేస్తున్నారు.

# కర్బలా మైదానంలో ఘనంగా బతుకమ్మ

సికింద్రాబాద్.. మాజీమంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు జరిగాయి.హైడ్రా పోలీస్ స్టేషన్ సమీపంలోని కర్బలా మైదానంలో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.బతుకమ్మ పండుగ నేపథ్యంలో కర్బలా మైదానానికి భారీగా తరలి వచ్చిన మహిళలు, యువతులు ఆడి పాడారు.బతుకమ్మ పాటలతో హుస్సేన్ సాగర్ తీరం కోలాహలంగా మారింది.
అనంతరం తలసాని శ్రీనివాస్ యాదవ్ మహిళలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.

## హీరోయిన్ డింపుల్ హయతీ పై కేసు నమోదు

ప్రముఖ హీరోయిన్ డింపుల్ హయతీకి బిగ్ షాక్ తగిలింది. ఆమెపై ఫిల్మ్ నగర్లో కేసు నమోదైంది. పనిమనిషి ఇచ్చిన ఫిర్యాదుతో హీరోయిన్పై పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే ఆమె భర్తపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. ఇంట్లో పనిచేయించుకుని డబ్బులు ఇవ్వలేదని ఒడిశాకు చెందిన పనిమనిషి ఫిర్యాదు చేసింది. తన నగ్న వీడియోలు తీసేందుకు యత్నించారని పనిమనిషి ఆరోపిస్తోంది. హయతీతో పాటు ఆమె భర్త కూడా చిత్ర హింసలకు చేశారని పనిమనిషి ఫిర్యాదులో పేర్కొంది.

## బీసీలు హక్కులు కోసం సాధన కోసం రాష్ట్ర ప్రజలంతా ఒక్కటి కావాలి

### మాజీ ఎంపీ వి. హనుమంతరావు పిలుపు




హైదరాబాద్ అక్టోబర్ 1 (ప్రజాబలం ప్రతినిధి )బీసీలు హక్కులు కోసం సాధన కోసం రాష్ట్ర ప్రజలంతా ఒక్కటి కావాలని అంత ఒక్కటి కావాలని, మాజీ ఎంపీ వి. హనుమంతరావు పిలుపునిచ్చారు.బుదవారం గాంధి భవన్ లో ఫిషరీష్ కార్పొరేటర్ చర్మెన్ మెట్టుసాయి కుమార్ తో కలిసి మాట్లాడారు.ఎన్నికలు రాకముందే రాహుల్ గాంధీ 4500 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు.దేశంలో గల బడుగు బలహీన వర్గాలు కోసం తెలుసు కున్నారన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కుల , జనగణన చేసి బీసీలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.కామారెడ్డి లో బహిరంగ సభలో 42% బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ చెప్పింది ...సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధి తో అమలు కూడా చేస్తున్నామన్నారు.బీసీలకు కొంతమంది నాయకులు అడ్డుకుంటున్నారు.. కోర్టులో పిటీషన్ దాఖలు చేశారు.రాష్ట్ర మంత్రి పొన్నం , టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్ బీసీలకు ప్రత్యేక కార్యాచరణ తో వెళు _న్నారు.అసెంబ్లీ లో బీజేపీ , బిఆర్ఎస్ మద్దతు తెలుపుతాయి. బయట ధర్నాలు చేస్తాయి.అక్టోబర్ 8న హైకోర్టు లో విచారణ ఉన్న నేపథ్యంలో అందరూ కూడా బయటకు రావాలన్నారు.గతం లో ఇచ్చిన 27% నే అమలు అవ్వడం లేదు.42 % కోసం బీసీలు బయటకు రాకపోతే భవిష్యత్తు లో ఇలాంటి అవకాశాలు మళ్ళీ మళ్ళీ రాదు.బీసీలు అంతా ఐక్యంగా ఉండాలి.రానున్న ఎన్నికల్లో బీసీల కే ఎక్కువ ప్రాధాన్యత ఉంది.ఈ అవకాశం ను బీసీలు సొంతం చేసుకోవాలి.స్థానిక ఎన్నికలు , విద్య , ఉద్యోగం అన్ని అంశాలు లో బీసీలు కు రిజర్వేషన్లు అమలు కావాలి.బీసీలు హక్కులు కోసం సాధన కోసం అంత ఒక్కటి కావాలి

## మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా జింఖానా మైదానంలో

### వాసవి క్లబ్స్ లక్ష బెలూన్ల ప్రదర్శన



**హైదరాబాద్, అక్టోబర్ 1 (ప్రజాబలం ప్రతినిధి )**తెలంగాణ రాష్ట్రంలో మాదక ద్రవ్యాల వ్యాప్తిని నిరోధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బహుముఖ చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ జి. వివేక్ వెంకట స్వామి అన్నారు.సికింద్రాబాద్ జింఖానా మైదానంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో "సే నో టు డ్రగ్స్" పేరుతో నిర్వహించిన లక్ష బెలూన్ల ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ వినూత్న ఆలోచన సమాజానికి అవగాహన కలిగించేందుకు ఎంతో ఉపయోగపడుతుందని మంత్రి అభినందించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ మాట్లాడుతూ %-%అక్టోబర్ 1న వాసవి క్లబ్ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని, డ్రగ్స్ అనే సామాజిక వ్యాధికి వ్యతిరేకంగా ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.మత్తుమందుల వినియోగం తెలంగాణలో ఆందోళనకర స్థాయిలో ఉందని, రాష్ట్రంలో సుమారు 64 వేల మంది ఇంజెక్షన్ రూపంలో హానికర మత్తుమందులను వాడుతున్నారని, అలాగే 15 లక్షల మంది గంజాయి వంటి పదార్థాలకు బానిసలయ్యారని నివేదికలు చెబుతున్నాయని వివరించారు.ప్రజల్లో విస్తృతమైన అవగాహన కోసం లక్ష బెలూన్ల ప్రదర్శన నిర్వహించామని తెలిపారు.

## ఘనంగా ఏలూరి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

### సేవాభావంతో ఆసుపత్రి పేషెంట్లకు బ్రెడ్ పండ్ల పంపిణీ



**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్01 (ప్రజాబలం)** ఖమ్మం టీజీవో రాష్ట్ర అధ్యక్షులు మరియు టిజీఈజేఏసీ రాష్ట్ర (జాయింట్ యాక్షన్ కమిటీ) సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ కమిటీ మరియు ఖమ్మం గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి టిఎన్జీవోస్ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ఖమ్మం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న రోగులకు టీఎన్జీవో జిల్లా కమిటీ మరియు హాస్పిటల్ కమిటీ సభ్యులు ఏలూరి ద్వారా బ్రెడ్ తాజా పండ్లు పంపిణీ చేసి.వారి ముఖాల్లో ఆనందాన్ని నింపారు ఈ కార్యక్రమం ఏలూరి గారి సమాజ సేవా స్ఫూర్తిని ఉద్యోగుల సంక్షేమం పట్ల ఆయన అంకితభావాన్ని





మరోసారి ప్రతిబింబించింది సేవలో అంకితం పోరాటంలో అగ్రగామి ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ ఉద్యోగుల హక్కుల కోసం అవిశ్రాంతంగా పోరాడుతున్న ఏలూరి శ్రీనివాసరావు గారిని ఉద్యోగ సంఘాల నాయకులు హృదయపూర్వకంగా అభినందించారు. ఆయన నాయకత్వంలో తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ మరింత బలోపేతమై ఉద్యోగుల సంక్షేమం కోసం అనేక విజయాలను సాధిస్తోందని పేర్కొన్నారు ఏలూరి శ్రీనివాసరావు మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించి ఉద్యోగుల సేవలో మరింత శ్రేష్ఠమైన కృషి చేయాలని ఆకాంక్షించారు ప్రభుత్వ ఆసుపత్రి లో కేక్ కట్ చేసి నిత్యం పేద ప్రజలకు అత్యుత్తమ సేవలు అందిస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది మధ్య ఆనందోత్సాలతో జన్మదినోత్సవ వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో టీఎన్జీఓస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శి జైపాల్ దుర్గా ప్రసాద్ లలిత కుమారి,పెద్దినేని రాధాకృష్ణ ప్రభాకర చారి ఆంజనేయులు రుక్మారావు సుబ్బమ్మ ముఖిద్ టీఎన్జీవో సభ్యులు ఉద్యోగ సంఘాల నాయకులు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

## అధికారుల నిర్లక్షానికి బలైన అవుట్డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ సభ్యుడు

### స్పందించిన అవుట్డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్

### బాదితుడు నరసింహ కుటుంబానికి కు రూ.5 లక్షల ఆర్దిక సహాయం




**హైదరాబాద్ అక్టోబర్ 1 (ప్రజాబలం ప్రతినిది )**బీ అధికారుల నిర్లక్షానికి అవుట్డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ సభ్యుడు నరసింహ బలైనపోయారు.దీనిని అవుట్డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. స్పందించిన అవుట్డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ బాదితుడు నరసింహ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్దిక సహాయం అందించి బాసటగా నిలిచారు.తెలంగాణ అవుట్డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ కు చెందిన నరసింహ (37 ) ఇటీవల ప్రభుత్వ నిర్ణయాల వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని ప్రాణాలు కోల్పోయారు. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ యొక్క కమీషనర్ మరియు డైరెక్టర్(%జణహీూ%)సర్కులర్ వలన (ప్రస్తుతం ఉన్న హోర్డింగ్స్ పై టాక్సులు తీసుకోకపోవడం) . ఈ కారణం తో మా సభ్యుడి వద్ద ఉన్న నాలుగు హోర్డింగ్స్ లో ఒకదాన్ని హైడ్రా అధికారులు తొలగించారు. మిగతా హోర్డింగ్స్ కూడా తొలగించబడతాయన్న భయంతో, ఆయనే స్వయంగా మిగతా మూడు హోర్డింగ్స్ ను తొలగించాల్సి వచ్చింది. ఈ పరిస్థితుల వలన ఆయనకు జీవనాధారమైన ఆదాయం పూర్తిగా కోల్పోయి, భూమి యజమానులకు రెంట్లు చెల్లించలేని పరిస్థితి ఏర్పడింది. అప్పులు ఎక్కువై, ఆర్థిక ఇబ్బందులు తీవ్రమయ్యాయి.అతని కుటుంబసభ్యులు తో కొన్ని రోజుల నుంచి నాకు గుండె దడగా ఉంది ఎం అవుతుంది అర్థం అవట్లేదు అని అతని బాధ చెప్పుకోవటం జరిగింది.ఈ ఒత్తిడితో ఆయనకు రక్తపోటు పెరగడం వల్ల మెదడులో రక్తం గడ్డ కట్టి, 18-09-2025న హయత్ నగర్‌లోని సన్‌రైజ్ హాస్పిటల్‌లో చికిత్స కోసం చేరారు. అయితే, చికిత్స పొందుతున్న సమయంలో %వవ% నెల 20 న కన్నుమూశారు.ఈ ఘటన ప్రభుత్వ నిర్ణయాల వల్ల నేరుగా జరిగిన దురదృష్టకర పరిణామంగా నిలిచింది.తెలంగాణ అవుట్డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ తరఫున నరసింహ గారి కుటుంబ సభ్యుల పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, వారికి ఆర్థిక సహాయంగా ?4,00,000/- ఫిక్స్ డిపాజిట్,లక్ష రూపాయల నగదును కుటుంబ సబ్యులకు అందజేశారు. నరసింహకు భార్య మరియు ఇద్దరు పిల్లలు ఉన్నారు

## రోడ్డు ప్రమాద బాధితుని వైద్యానికి వెస్సో సహాయం




**యాదాద్రి భువనగిరి అక్టోబర్ 1 (ప్రజాబలం ప్రతినిది )**బీయాదాద్రి జిల్లా నారాయణపూర్, హజారే గడ్డ కాలనీ నివాసి పోలోజు పుల్లయ్య చారి(57) వృత్తి రీత్యా కార్పెంటర్. కొద్ది రోజుల క్రితం పనులు ముగించుకుని ఇంటికి బైక్ మీద తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఆయనకు తల తో పాటు, శరీరానికి అనేక గాయాలు కావడంతో ఆయనను కుటుంబ సభ్యులు దగ్గరలోని లైఫ్ కేర్ హాస్పిటల్ లో చేర్పించి, పలు శస్త్ర చికిత్సలు చేయించారు. ప్రస్తుతం ఆయన కోమా లో ఉండి, ఐసీయూ లో వెంటిటేటర్ పై చికిత్స పొందుతున్నారు.పుల్లయ్య కు భార్య, ఒక వివాహిత కుమార్తె, చదువుకుంటున్న ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబానికి ఆయన ఒక్కరే సంపాదనపరులు. పుల్లయ్య ప్రాణాపాయ స్థితిలో ఉన్న కారణంగా వారి కుటుంబ సభ్యులు తీవ్రమైన కష్టాల్లో ఉన్నారు. బంధువులు, స్నేహితుల సహకారంతో ఇప్పటి వరకు దాదాపు రూ.5 లక్షలు వారి వైద్యానికి ఖర్చు చేశారు. ఆయన కోలుకోవడానికి, చికిత్స కొరకు చాలా ఎక్కువ ఖర్చు అయ్యే అవకాశం ఉందని కుటుంబ సభ్యులు తెలియ జేశారు.శ్రీశ్రీశ్రీ విశ్వకర్మ ప్రగతి సంఘం ఎల్బీనగర్ అధ్యక్షులు పోలోజు కంచయ్య చారి మరియు గౌరవ దాత పోలోజు రవీంద్రచారి, సరూర్ నగర్, హైదరాబాద్, వారి ద్వారా ఆర్థిక సహాయం కొరకు పుల్లయ్య చారి కుటుంబ సభ్యులు వెస్సో ట్రస్ట్ ను అభ్యర్థించారు. వెస్సో ట్రస్టీలు పుల్లయ్య చారి కి ఆర్థిక సహాయంగా 40 వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా వెస్సో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ అనుకోని ఆపద తో జీవన్మరణ పోరాటం చేస్తూ, వైద్య ఖర్చుల నిమిత్తం ఇబ్బందులు పడుతున్న, పుల్లయ్య చారి కి ఆర్థిక సహాయం చేసి ఆదుకున్న గౌరవ దాతలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

## దుర్గమాత అమ్మవారిని దర్శించుకుని ఎంపీ ఈటల రాజేందర్ ప్రత్యక పూజలు



**మేడ్చల్ (హైదరాబాద్ )అక్టోబర్ 1 (ప్రజాబలం ప్రతినిధి )**లబీమేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం యాదగిరిపల్లి గ్రామంలో దుర్గమాత అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ ఈటల రాజేందర్ ప్రత్యక పూజలు నిర్వహించి హారతి ఇచ్చారు. మహిళలు ఈటలకు సాదర స్వాగతం పలికారు.అందరికీ ఈటల రాజేందర్ దసరా శు భాకాంక్షలు తెలిపాఎరు.%వవ% కార్యక్రమం లో బీజేపీ నాయకులు విక్రమ్ రెడ్డి, ఏనుగు సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

### బొబ్బిలి రాజవంశీయుల చేతుల మీదుగా అంగరంగ వైభవంగా...ఆయుధపూజ..

విజయనగరం బొబ్బిలి రాజ వంశీయులు ప్రతి ఏటా జరిపే ఆయుధ పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా రాజ దర్బార్ లో జరిగింది.బొబ్బిలి రాజవంశీయులు సుజయ్ నాయన,రామ్ నాయన,బేబీ నాయన మరియు వారి వారసులు కలిపి,ఆయుధ పూజ నిర్వహించారు.బొబ్బిలి యుద్ధంలో వాడిన ఆయుధాలకు పూజలు నిర్వహించారు.బొబ్బిలి చిట్ట చివరి రాజు ఆర్ ఎస్ ఆర్ కె రంగారావు వారి చిత్రపటానికి,స్వర్గీయ కుమార్ రాజా గోపాలకృష్ణ రంగారావు వారి చిత్రపటానికి మరియు రాజవంశీయుల గురువర్యులు చిన్న జీయర్ స్వామివారి చత్రపటానికి పూజలు నిర్వహించారు.బొబ్బిలి మరియు చుట్టుపక్కల నియోజకవర్గాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు మరియు ప్రజలు ఈ పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

## రాజమండ్రి - తిరుపతి విమాన సర్వీసును ప్రారంభించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.

అక్టోబర్ 01 : రాజమండ్రి నుండి తిరుపతికి నూతన విమాన సర్వీసును కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు బుధవారం నాడు ప్రారంభించారు. న్యూ డిల్లీ లోని కేంద్ర పౌర విమానయాన శాఖ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగుబాటి పురందేశ్వరి పాల్గొన్నారు. ఇదే సందర్భంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ తో పాటు స్థానిక ఎమ్మెల్యేలు రాజమండ్రి నుండి వర్చువల్ విధానంలో ఈ ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొన్నారు. జెండా ఊపి నూతన సర్వీసును ప్రారంభించారు. ఈ నూతన విమాన సర్వీసు వల్ల.. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరుని ఆశీస్సులతో, ఆంధ్రప్రదేశ్ ఆధ్యాత్మిక రాజధాని తిరుపతి ఇప్పుడు సాంస్కృతిక రాజధాని రాజమండ్రితో నేరుగా కలిసిందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. విజయదశమి పండుగ పర్వదినాన ప్రారంభమైన ఈ విమాన సర్వీసుకు విశేష స్పందన లభించిందని తెలిపిన రామ్మోహన్ నాయుడు.. సర్వీసుకు సంబంధించి అన్ని విమానాల్లో 100 శాతం బుకింగ్స్ జరగడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన అలయెన్స్ ఎయిర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు సంబంధించి షెడ్యూల్ ను విడుదల చేశారు. ఏటీఆర్ 72 విమానం ఉదయం 09:25 గంటలకు తిరుపతి నుండి రాజమండ్రి చేరుకుని, తిరుగు ప్రయాణాన్ని ఉదయం 10:15 గంటలకు ప్రారంభిస్తుంది. అక్టోబర్ 2 నుండి ప్రతీ వారం మంగళవారం, గురువారం, శనివారం రోజుల్లో సేవలు ఉంటాయి. కొత్త సమయాల ప్రకారం ఉదయం 09:25కు తిరుపతి నుండి రాజమండ్రికి విమానం బయలు దేరి, ఉదయం 09:50కు తిరుగు ప్రయాణం సాగుతుంది. ఈ కొత్త ఎయిర్ కనెక్టివిటీ ప్రాంతీయ అనుసంధానాన్ని పెంపొందించడంతో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనార్థం తిరుమలకు వెళ్లే అనేక మంది భక్తులకు ఉపయోగపడనుందని స్పష్టం చేశారు.గత సంవత్సరం ఆరు నెలల వ్యవధిలో ఎన్డీఏ ప్రభుత్వ కృషితో విమానయాన రంగాన్ని విస్తరిస్తూ వేగంగా ఎదుగుతున్నామని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విమాన సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ దిశలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నాయకత్వం తనకు ఎప్పుడూ ప్రేరణ ఇస్తుందని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు.

## విజయదశమి పర్వదిన సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి, మీడియా మిత్రులకు శుభాకాంక్షలు

### కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్




బద్వేలు విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ప్రజలకు, పోలీస్ సిబ్బందికి, మీడియా మిత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే విజయదశమి వేడుకను ఇంటిల్లిపాదీ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఈ దసరా పండుగ అందరికీ విజయాలు చేకూర్చాలని, చేపట్టిన ప్రతీ కార్యం సఫలీకృతం కావాలని కోరుటుంటున్నట్లు తెలిపారు. ప్రజలకు అమ్మవారి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని, అన్ని వర్గాలవారు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో జీవించాలని అభిలషించారు.

## 10వేల మందితోనే బతుకమ్మ నిర్వహణ మహిళలకు అవమానం

హైదరాబాద్, అక్టోబరు 1 బతుకమ్మ వేడుకల్లో గిన్నిస్ రికార్డ్ కోసం విచిత్ర వింత పోకడలకు పోవటం దురదృష్టకరమని.. మొదటి నుంచి తెలంగాణ సాంస్కృతిని కాపాడుకునేందుకు ఆరాట పడిన సంస్థ జాగృతి అని కవిత తెలిపారు. హైదరాబాద్ లో మీడియా సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. కేవలం పదివేల మందితో ప్రభుత్వం నిర్వహించిన బతుకమ్మ పండుగ మహిళలను అవమానించినట్లే ఉందని.. వచ్చే సంవత్సరం జాగృతి ఆధ్వర్యంలో లక్ష మందితో బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తామని ప్రకటించారు. గిన్నిస్ రికార్డ్ తో ఇది మహిళల పండుగ అని నిరూపిస్తామన్నారు. ప్రభుత్వం మళ్లీ చేస్తే ఆ మరుసటి సంవత్సరం దాన్ని మించి చేస్తామన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా చింతమడక నుంచి లండన్ వరకు పలు ప్రాంతాలు తిరిగానన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి బతుకమ్మ లేకుండా చేశారని..తెలంగాణ ద్రోహి తెలంగాణ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని మండిపడ్డారు. జై తెలంగాణ అనని సీఎం బతుకమ్మ నిమజ్జనంలో పాల్గొన్నారని విమర్శించారు. రికార్డ్ కోసం బతుకమ్మ చేశారు. ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఈ పండుగను నిలబెట్టుకున్నారు. మేము ఎప్పుడు రికార్డుల కోసం పండుగ నిర్వహించ లేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే కోటి బతుకమ్మలా జాతర చేశామని.. బొడ్డెమ్మ ల నుంచి కోటి బతుకమ్మల వరకు 28 రోజుల పాటు చేశాం. రికార్డుల కోసం కాదన్నారు. తెలంగాణ సాధన కోసం మాత్రమే చేశామని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం కూడా ఆ విధంగా నిర్వహించి... బతుకమ్మకు బతుకమ్మ చీరలు ఇచ్చి ఉంటే బాగుండేదన్నారు. మహిళలకు ఏదైనా మంచి జరిగేలా కార్యక్రమం చేయాల్సి ఉందని.. కానీ చేయలేదన్నారు. తెలంగాణ తల్లి బొమ్మ ఎవరు పెట్టారంటే తెలంగాణ ప్రజలు అని మత్రమే రావాలి. రేవంత్ రెడ్డి అని రాకూడదన్నారు. రాజకీయపరమైన రిజర్వేషన్ బిల్లు మీద మాత్రం సమస్యలు వస్తున్నాయని..కేసులు వేసిన వ్యక్తులు రేవంత్ రెడ్డి దగ్గర వ్యక్తులని చాలా మంది చెబుతున్నారన్నారు. వీళ్లేమో ఇలా కేసులు వేస్తారు..ఇక రాష్ట్రపతి వద్ద బిల్లును పాస్ చేయించాల్సిన బీజేపీ వాళ్లు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తారన్నారు. ఈటల రాజేందర్ ఎన్నికలకు వెళ్లవద్దు, డబ్బులు ఖర్చు పెట్టుకోవద్దు అని అంటారు. ఎన్నికల రిజల్ట్స్ వచ్చిన తర్వాత కూడా మేము క్యాన్సిల్ చేయిస్తామని అంటారు. ఈటల, బీజేపీ పార్టీ వాళ్లు కోర్టులా, జడ్జిలా అని ప్రశ్నించారు. మీ అధ్యక్షుడు జీవోను స్వాగతిస్తున్నా అంటాడు. ఈటల మాత్రం వేరేగా మాట్లాడుతారు. అసలు ఒక ఉద్యమకారుడిగా పేరున్న ఈటల ఇలా మాట్లాడవచ్చా? బీసీ బిడ్డ అయిన మీరు అలా మాట్లాడతారా తక్షణమే మీరు క్లారిఫికేషన్ ఇవ్వాలన్నారు. ఇక్కడున్న ఎనిమిది మంది ఎంపీలు వెళ్లి మోదీ కాళ్లు పట్టుకోని రిజర్వేషన్లు తెప్పించాలని సూచించారు. గ్రామ పంచాయితీల వారీగా మీ కులగణనను బయట పెట్టండి అని మేము డిమాండ్ చేస్తున్నామని.. ఇవ్వాళ బీజేపీ మీద బాధ్యత ఉంది. బీసీ బిల్లు పాస్ చేస్తారో లేదో చెప్పాలన్నారు. బీసీ లకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు వస్తే...ఆ తర్వాత చట్టసభల్లో రిజర్వేషన్ల కోసం పోరాడుతాం. రెండేళ్ల పాటు కాళేశ్వరం రిపేర్ చేయకుండా రైతులకు నీళ్లు ఇవ్వకుండా ప్రభుత్వం ఎండబెట్టింది. ఆ ఉసురు ఊరుకే పోదు. కచ్చితంగా కాంగ్రెస్ కు తగులుతుందని హెచ్చరించారు.

## కొత్తపల్లెలో రి సర్వే కార్యక్రమం



బేతంచర్ల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో రీ సర్వే సంబంధించి గ్రామ సభను ఆర్డీవో నరసింహులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 15 మంది రైతులకు నోటీసులు జారీ చేసి రీ సర్వే ద్వారా పట్టాలను పరిశీలించి సర్వే నిర్వహిస్తారని దీనికి రైతులందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల తాసిల్దార్ నాగమణి, డిప్యూటీ తాసిల్దార్, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు.

## వృద్ధుల ఆరోగ్యం పట్ల కుటుంబ సభ్యులు శ్రద్ధ వహించాలి



"నంద్యాల వృద్ధుల పట్ల వారి ఆరోగ్యం పట్ల కుటుంబ సభ్యులు కచ్చితంగా శ్రద్ధ వహించాలని వారి బాధ్యత వహించాలని బి.ఎం.ఎస్ డాక్టర్ వెంకటరమణ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ఆధ్వర్యంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారులు కార్యాలయ సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు 60 సంవత్సరాలు వయసుపైబడిన పురుషులు మహిళలు ఎక్కువ శాతం రక్తపోటు మధుమేహం హృదయ సంబంధిత కాలయ సంబంధిత మూత్ర సంబంధిత వ్యాధులు సమస్యలతో బాధపడుతుంటారని కుటుంబ సభ్యులు ద్వారా మానసిక ఆందోళన నలకు గురవుతున్నారని తెలిపారు మతిమరుపుతో వారి మాటలు ప్రవర్తనలో మార్పులు వస్తాయని కొందరు పక్షవాతం మెదడు సంబంధిత నరాల బలహీనత విపరీతమైన వల్లినొప్పులతో బాధపడుతుంటారని ఈ సమస్యలతో సొంతంగా వారి పనులు వారు చేసుకోలేక సొంతంగా ఆహారం తినలేక బాత్రూంలకు నడవలేక అనేక రకాల ఇబ్బందులకు గ్రూప్ వారిని ఇంట్లో కుటుంబ సభ్యులు మనవళ్లు మనవరాలు వయోవృద్ధులతో సరిగా మాట్లాడకపోవడం వలన మానసికంగా కుంగుబాటు కు గురవుతారని కావున కావున కుటుంబ సభ్యులు దగ్గరుండి వారి ఆలనా పాలన చూసుకోవాలని తెలిపారు అలాగేవృద్ధులు ఇంట్లో వాళ్లకు మార్గ దర్శకులు, వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం కుటుంబ సభ్యుల బాధ్యత అని డాక్టర్ ఆర్. వెంకటరమణ సార్ అన్నారు. ఈరోజు అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖధికారి డాక్టర్ ఆర్. వెంకటరమణ ఆధ్వర్యంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు, కార్యాలయం సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో డాక్టర్ వెంకటరమణ మాట్లాడుచు, 60 సంవత్సరముల వయసు పైబడిన పురుషులు, మహిళలు ఎక్కువ శాతం రక్త పోటు, మధుమేహం, హృదయ సంబంధ, కాలేయ సంబంధ, మూత్ర సంబంధ వ్యాధులు, సమస్యలతో బాధపడుతుంటారని, కొందరు కుటుంబ సభ్యుల ద్వారా మానసిక ఆందోళన లకు గురవుతుంటారని, మతి మరుపుతో వారి మాటలు, ప్రవర్తన లో మార్పులు వస్తాయని, కొందరు పక్షవాతము, మెదడు సంబంధ, నరాల బలహీనత, విపరీతమైన వళ్ళు నొప్పులతో బాధ పడుతుంటారని, ఈ సమస్యలతో స్వతగా వారి పనులు వారు చేసుకోలేక, స్వంతంగా ఆహారం తినలేక, బాత్రూం లకు నడవలేక అనేక రకాల ఇబ్బందులకు గురవుతారని, ఇంట్లో కుటుంబ సభ్యులు, మనుమళ్ళు, మనుమరాళ్లు వయో వృద్దులతో సరిగా మాట్లాడకపోవడం వలన మానసికంగా కుంగు బాటుకు గురవుతారని, ఇంట్లో ఉన్న అలాంటి వయో వృద్దులకు కుటుంబ సభ్యులు అండగా ఉండాలని, వారితో రోజు మాట్లాడటం, వారి అవసరాలు గురించి విచారించి తీర్చడం వలన వారు సంతోషంగా, ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమం కార్యాలయం సిబ్బంది రవీంద్ర నాయక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గుర్రప్ప లక్ష్మీనారాయణ హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ శివరాం నర్సప్ప జగ

## కుటమి ప్రభుత్వం ఇది మంచి ప్రభుత్వం

### వెదురుకుప్పం టిడిపి ఇన్చార్జి మురళీమోహన్ వెల్లడి

వెదురుకుప్పం మండలం యంపిడిఓ కార్యాలయంలో సూపర్ జి.ఎస్.టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో వెదురుకుప్పం టిడిపి ఇన్చార్జి మోహన్ మురళి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో కుటుమి ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం రాష్ట్రంలో సూపర్ సిక్స్ అమలు చేయడం సంతోషదాయకమన్నారు. దీనికే కుటమి ప్రభుత్వం ఇది మంచి ప్రభుత్వం అంటారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడివో నాగమణి, వ్యవసాయ అధికారి వనిత,వెటర్నరీ డాక్టర్ రాజేష్, సిరికల్చర్ అధికారి, రైతులు పాల్గొన్నారు







# అమ్మ పూజకు కార్తీక్ రెడ్డి అతిథి.



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 1 అక్టోబర్ 2025**మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పంచవటి కాలనీ రోడ్ నెంబర్ 10 లో గల శ్రీ లలిత సమేత కామేశ్వర ఆలయంలో గత తొమ్మిది రోజులుగా జరుగుతున్న శ్రీదేవీ నవరాత్రుల ఉత్సవాలకు జరుపుకుంటున్న సందర్భంగా భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర యువ నాయకుడు కార్తీక్ రెడ్డితో పాటు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న స్థానిక రామాలయం ట్రస్టు అధ్యక్షుడు భీమ్ రెడ్డి, కార్యదర్శి రామారావు, సభ్యుడు సురేందర్ రెడ్డి మరియు భక్తులు తది తరులు జగన్మాత పూజానంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి నారనీ, తత్ పర్యంతం కాలనీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ దంపతుల ఆధ్వర్య.లో విచ్చేసిన భక్తజనులందరికీ అన్న ప్రసాద వితరణ గావించడం జరిగినదనీ తెలియ పరిచడమయినది.

# మణికొండలో అలయ్ బలాయి: మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు.




**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 1 అక్టోబరు 2025**తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ హృదయ పూర్వక దసరా శుభాకాంక్షలు మనస్ఫూర్తిగా తెలిపిన వి ఆర్ 4 సహయోగ్ చారిటబుల్ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు, తదనంతరం ట్రస్టు యొక్క సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారము 4 అక్టోబర్ 2025 రోజున ఆహ్లాదకరమైన సాయంత్రపు వాతావరణములో 4 నుండి 7 వరకు జమ్మి పూజానంతరము మాయా జాల ప్రదర్శన, ధ్వన్యనుకరణ, కోలాటం ఆదిగా గల ఆట పాటలతో కూడిన హిందూ సాంప్రాదాయములో ప్రసిద్ధి గాంచిన దసరా సమ్మేళనములో భాగముగా మణికొండ అలయ్ బలాయి వేడుకలు అలకాపూర్ టవున్షిప్ మహాత్మాగాంధీ పార్కు సమీపాన గల ప్రొఫెసర్ జయశంకర్ పార్కులో నిర్వహించ బడునని, వి ఆర్ 4 సహయోగ్ చారిటబుల్ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు తెలుపడం జరిగినది, శుభ సందర్భ కార్యక్రమానికి ఇట్టి నిమంత్రణ పత్రాన్ని వ్యక్తిగత ఆహ్వానముగా భావించి బంధు మిత్రుల సమేతముగా హాజరు కావాలసినదిగా సాదరముగా సగౌరవముగా ఆహ్వానిస్తూ కార్యక్రమంలో భాగస్వాములై ఆనంద బరితులు కాగలరని వినమ్ర పూర్వక వినతి గావిస్తున్న మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు.

# జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు విజయదశమి అంటేనే విజయం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 1:**జిల్లా కలెక్టర్ మను చౌదరి దసరా (విజయ దశమి) పండగ విజయానికి ప్రతీకగా నిలుస్తుంది అని తెలిపారు. దసరా అనేది చెడును జయించి మంచిని సాధించడం, జ్ఞానం యొక్క విజయాన్ని చాటి చెప్పడం వంటి సంస్కృతులకు ప్రాధాన్యం వహిస్తుంది. మహిషాసురుని పై దుర్గా మాత సాధించిన విజయానికి గుర్తు గా అమ్మవారిని కొలుస్తూ తలుస్తూ దేవీ శరన్నవరాత్రులను వివిధ అలంకరణలతో అలంకరించి , అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారని,
ప్రజలందరికీ అమ్మవారి కరుణ కటాక్షాలు కలగాలని అమ్మవారి చల్లని చూపులు మన అందరిపై ఉండాలని , జిల్లా ప్రజలందరికీ అన్నింటా విజయం సిద్ధించాలని కోరుకుంటూ,
ఈ దసరా పండగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ

కలెక్టర్ మను చౌదరి జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు

# పేదింటి ఆణిముత్యం అందుకుంది పి హెచ్ డి సీటు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** తెలంగాణ రాష్ట్రంలోని ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించిన పి.హెచ్.డి 2025 ప్రవేశ పరీక్షలో వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామానికి చెందిన మల్యాల రంజిత, తండ్రి మల్యాల రాజయ్య సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో రాష్ట్రస్థాయిలో 51 ర్యాంకు సాధించి ,ఇంటర్వ్యూలో మెరిట్ సాధించి, ఉస్మానియా యూనివర్సిటీలో పి హెచ్ డి సీటును సాధించింది. భవిష్యత్తులో రంజిత ఇంకా మరెన్నో విజయాలు సాధించాలని తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

# అభివృద్ధికై పార్టీ మారిన ఎమ్మెల్యే మెట్రో సంగతేంటి ?



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 1 అక్టోబరు 2025**భారత రాష్ట్ర సమితి పార్టీ రాజేందర్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ మరియు రాష్ట్ర యువ నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి బుధవారం రోజున మణికొండ పురపాలక సంఘ పరిధిలో ఉన్న శ్రీ వెంకటేశ్వర కాలనీ సందర్శించి ఈ మధ్య కాలనీ సంక్షేమ సంఘం సమావేశంలో జరిగిన తోపులాటలో సంబంధం లేని వారిని ఎఫ్.ఐ.ఆర్లో చేర్చి ఇబ్బందులకు గురి అయిన కుటుంబాలను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. రాజేంద్రనగర్ అసెంబ్లీ నుంచి నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యే గా ఎన్నికైన ప్రకాష్ గౌడ్ ఒక పెద్ద మనిషిగా వ్యవహరించి రెండు వర్గాలను సమాధాన పరిస్తే బాగుండేదని, అట్లు వ్యవహరించక ఒక వైపు కొమ్ము కాయడం ఎంతవరకు సబబని ప్రశ్నిస్తూ, మొన్నటి శాసన సభ ఎన్నికలలో ఉపేందర్ నాథ్ రెడ్డి వర్గీయులు బి.ఆర్.ఎస్ పార్టీకి పనిచేసి ప్రకాష్ గౌడ్ గెలుపుకు తమ వంతు కృషి చేసినను పరిష్కారంగా తాను పార్టీ మారి తనకు మద్దతు తెలిపిన వారికి బహుమానముగా పోలీసు కేసుల పాలు చేయడం వింత కాగా ఇలాంటి పోలీస్ కేసులనేది కేవలం మణికొండకే పరిమితం కాదనీ, ఈ మధ్యకాలంలో శంషాబాద్ లో ఒక బీ.సీ నాయకుడి పై కూడా తప్పుడు సమాచారం మేరకు కేసులు పెట్టడం జరిగిందనీ కార్తీక్ రెడ్డి దుయ్యబట్టారు. కేసులు పెట్టినంత మాత్రాన మా కార్యకర్తలు బెదిరిపోయేది లేదని సమయం వచ్చినప్పుడు ప్రజలు ఇంతకు ఇంత బదులు అప్పచెపుతారని కావున పోలీసుల చేత బెదిరించడం అనేది మంచి సంస్కారం కాదని హితవు పలుకుతూ నియోజక వర్గ అభివృద్ధి కోరకు పార్టీ మారానని తెలిపిన ప్రకాష్ గౌడ్, అభివృద్ధిలో భాగమైన రాయదుర్గం నుండి హైదరాబాద్ ఎయిర్పోర్ట్ కొరకు మెట్రో రైల్ ను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేస్తే ఎందుకు ప్రశ్నించడం లేదనీ ? కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు అనుకూలిస్తే వచ్చే సంవత్సరానికి పూర్తయి పోయే పరిస్థితి ఉన్న మెట్రో రైల్ వచ్చి ఉంటే రాజేంద్రనగర్ అసెంబ్లీ పరిధిలో నివసించే మొత్తం ప్రజలకు ఎంతో ఉపయోగ కరముగా ఉండేదనీ, పై పెచ్చు స్థానికులు విపరీతంగా ఉన్న ట్రాఫిక్ సమస్య నుంచి బయట పడే వారని మరియు స్థానికుల ఆస్తి విలువలు గణనీయంగా పెరిగేవనీ, ఇంత పాటి ప్రజా సౌకర్యం చేయలేని శాసన సభ్యుడు ఉంటే ఏమిటి లేకుంటే ఏమిటని, ప్రజా ప్రజానార్థం ఎంతో ఉపయోగపడే మెట్రో రవాణా సంస్థ కొరకు రాబోయే కాలంలో ప్రజల సహకారంతో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టి రాష్ట్ర ప్రభుత్వాన్ని మెడలు వంచి ఒప్పించే దిశగా పనిచేస్తామని హెచ్చరిస్తూ హితవు పలికినారు. ప్రజాసౌకర్యార్థం కాలనీకి సంబంధించిన అరవై ఫీట్ ల రహదారి మార్గాన్నికి సంబంధించిన అడ్డంకులను తొలగించి ప్రజలు వాడుకోవడానికి వీలు కల్పించాలని శాసన సభ్యునీ మరియు మునిసిపల్ చైర్మన్ ను పలుమార్లు అడిగినను కేవలం కాకమ్మ కథలు చెప్పడం పరిపాటుకాగ స్థానికుల సహకారంతో అట్టి రహదారి మార్గాన్ని సుగమనం చేయడంలో అధ్యక్షునిగా తన పాత్ర అందరికీ తెలిపిన విషయం అని ఉపేంద్రనాథ్ రెడ్డి తెలుపుతూ పై పెచ్చు తామేమో సాధించామని అట్టి రహదారిన్ని ప్రారంభోత్సవం చేయడం వింతగా ఉన్నదని, మణికొండలో ఖబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ స్థలాలను కాపాడ వలసిన బాధ్యతను గుర్తు చేస్తు అందు కొరకై నడుం బిగించి పనిచేయమని డిమాండ్ చేయడం జరిగినది.

# జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/విజయదశమి పర్వదినం సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ,జిల్లా ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు,చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండుగ ప్రతి ఇంటిలో ఆనందోత్సాహాలను నింపాలని, చేపట్టిన కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆమె ఆకాంక్షించారు,మాత దుర్గాదేవి కృపతో అందరూ ఆరోగ్యవంతంగా,సుఖసంతోషాలతో,సిరిసంపదలతో జీవించాలని కలెక్టర్ కోరారు. ఈ విజయదశమి ప్రతి ఒక్కరికి విజయాలు చేకూర్చాలని అభిలాషించారు,అందరూ శాంతియుత, ఆనందోత్సాహాల మధ్య దసరా పండుగను జరుపుకోవాలని ఆమె సూచించారు.

# దుర్గామాతను ఆరాధించడం ద్వారా సమాజానికి శాంతి, సుభిక్షం కలుగుతుంది ,ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/సదాశివపేట పట్టణంలో చిన్న బసవేశ్వర్ మందిరంలో శ్రీ మాత్రే అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరత్నాల సందర్భంగా దుర్గామాత మండపం వద్ద ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించి హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు,శ్రీ మాత్రే అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే ని శాలువాతో సన్మానించారు,నవరాత్రుల పర్వదినాల్లో దుర్గామాతను ఆరాధించడం ద్వారా సమాజానికి శాంతి, సుభిక్షం కలుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు, ప్రజలు ఐక్యంగా ఉండి మాత అశీస్సులు పొందాలని ఆకాంక్షించారు,కార్యక్రమంలో జీర్లపల్లి వెంకన్న, అజయ్,పెద్ద గౌడ్,ఉల్లిగడ్డల నాగరాజు, పాండురంగ రెడ్డి, కంది మల్లేశం,ఉన్నారు.

# ఆరోగ్య శిబిరం ప్రారంభించిన మాజీ కౌన్సిలర్ సురేందర్ గౌడ్



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 01 (ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా** : కేంద్ర ప్రభుత్వం మహిళల సమస్యల ఆరోగ్యం కోసం, చేపట్టిన స్వస్తు వారి, స్వశక్తి పరివార్ అభియాన్ పథకం కింద, దేశవ్యాప్తంగా వైద్య ఆరోగ్య శిబిరాల, నిర్వహణలో భాగంగా, జోగిపేట పట్టణంలో మంగళవారం, (ఎం ఎన్ ఆర్ ) ఆసుపత్రి వారు, ప్రత్యేక ఆరోగ్య శిబిరమును, పట్టణ మాజీ కౌన్సిలర్ సురేందర్ గౌడ్ చేతుల మీదుగా, ప్రారంభించడం జరిగింది, ఈ ఆరోగ్య శిబిరంలో ముఖ్యంగా మహిళలకు, షుగర్, నోటి,రొమ్ము, గర్భాశయం, క్యాన్సర్, మరియు టీబీ, వంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుం దని, (ఎంఎన్ఆర్) యాజమాన్యం తెలిపింది,, ఈ ఆరోగ్య శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో, మాజీ కౌన్సిలర్ సురేందర్ గౌడ్ మాట్లాడుతూ, జోగిపేట పట్టణంలో మినీ ఆసుపత్రి వారు నిర్వహిస్తున్నందున, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, మహిళల్లో, చిన్న పిల్లల్లో, గల ఆరోగ్య సమస్యల పట్ల, వారికి అవగాహన కల్పించి,, వారికి మెరుగైన వైద్యం కల్పించాలని ఆయన అన్నారు, ఈ ఆరోగ్య శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకొని, వారి ఆరోగ్య సమస్యలకు పరిష్కారం చేసుకోవాలన్నారు, పేదవారి ఆరోగ్యం కోసం ఇలాంటి కార్యక్రమాలు, నిర్వహిస్తున్నందుకు ( ఎంఎన్ఆర్ ) యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రంగ సురేష్, ప్రదీప్ గౌడ్, మాజీ కోఆప్షన్ మెంబర్ అల్లే శ్రీకాంత్, ఆత్మ కమిటీ సభ్యులు యాదయ్య, నాయకులు గుర్రపు కృష్ణ, బేగరీ అనిల్, లక్ష్మణ్, మరియు (ఎం ఎన్ ఆర్ )కార్పొరేట్ మేనేజర్, వెంకట్ చౌదరి, డాక్టర్స్ భరత్ తేజ్, డాక్టర్ యామిని, అరుణ,సౌభాగ్య లక్ష్మి, స్త్రీల వైద్యం నిపుణులు, పిల్లలు డాక్టర్లు శ్రేయ,మధు,చందన, నేహిక, మరియు ఎమ్మెన్నార్ సిబ్బంది పాల్గొన్నారు

# దుర్గామాత ఆశీస్సులతో ప్రజలు అంతా సుఖ సంతోషాలతో ఉండాలి



**సనత్ నగర్ ( ప్రజాబలం ప్రతినిధి నరేష్) అక్టోబర్ 1** దుర్గామాత ఆశీస్సులతో ప్రజలు అంతా సుఖ సంతోషాలతో ఉండాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే ఆకాంక్షించారు. దేవీ నవరాత్రులలో భాగంగా ఆయన బుధవారం ఆమీర్ పేట డివిజన్ లోని బాపూ నగర్ లో బస్తీ అధ్యక్షుడు హరిసింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఎమ్మెల్యే ను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, నామన సంతోష్ కుమార్, గోపిలాల్ చౌహాన్, వనం శ్రీనివాస్, కూతురు నర్సింహ, గుడిగే శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఉన్నారు.



సనత్ నగర్ లో....

డివిజన్ లోని సి టైప్ క్వార్టర్స్ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకుని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మ పోటీలలో విజేతలకు ఎమ్మెల్యే బహుమతులు అందజేశారు. అనంతరం నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా సాయిబాబా నగర్ లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని కూడా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకుని అమ్మవారికి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, అమీర్ పేట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, నాయకులు రాజేష్ ముదిరాజ్, పీయూష్ గుప్త, ఫలహారం బండి మధు, అర్జున్ గౌడ్, సీనియర్ సిటిజన్స్ పార్థసారధి, అనంత రెడ్డి, మానిక్ పాటిల్, సహదేవ్ గౌడ్, సంజయ్ గౌడ్, కుమార్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తన నియమావళిని అందరూ పాటించాలి.

## ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలపై ప్రత్యేక సమావేశం.





**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** బుధవారం రోజున వేములవాడ అర్బన్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎం సి సి) సమావేశం నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా అమల్లోకి వచ్చే ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు. ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన వెంటనే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వస్తుందని, ఎన్నికల ప్రక్రియలో న్యాయం, పారదర్శకత, శాంతి భద్రత కోసం ఇది అవసరమని వివరించారు.

పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, పోలీసులు, మీడియా ప్రతినిధులు తదితరులు హాజరై ఈ సమావేశంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకలను స్పష్టంగా తెలియజేశారు. ఓట్ల కోసం డబ్బు, బహుమతులు, మద్యం పంచ రాదు, అధికారిక వనరులు ఉపయోగించరాదు, మతం, కులం, స్వార్థం పేరుతో ఓట్లు అడగరాదు, ఓటర్లకు ప్రలోభాలు చూపరాదు, ఎన్నికల ప్రచారం శాంతియుతంగా జరగాలని అధికారులు స్పష్టం చేశారు. ప్రత్యర్థులపై వ్యక్తిగత విమర్శలు చేయకుండా ఆరోగ్యకరమైన ఎన్నికల వాతావరణ కొనసాగించాలని అధికారులు సూచించారు. ఇట్టి సమావేశంలో వేములవాడ అర్బన్ మండల ఎంపీడీవో, వేములవాడ అర్బన్ తాసిల్దార్, స్థానిక ఎస్సై, వివిధ పార్టీల రాజకీయ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ లో విద్యుత్ షాక్‌తో ఉద్యోగి మృతి

**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం అక్టోబర్ 1** హుజురాబాద్ పట్టణ శివారులోని 132 కేవీ సబ్‌స్టేషన్‌లో దుర్ఘటన చోటు చేసుకుంది. ఆర్టీజియన్ గ్రేడ్-2 అసిస్టెంట్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న బోడ శంకర్ రెడ్డి (40) ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందారు.మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన శంకర్ రెడ్డి బుధవారం సబ్‌స్టేషన్ బోర్నపల్లి లో పనులు చేస్తుండగా విద్యుత్ స్తంభంపై ఎక్కిన క్రమంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా తీవ్ర షాక్‌కు గురై అక్కడికక్కడే మరణించారు. మృతుడికి భార్య స్వాతి , ఇద్దరు కుమారులు రామ్ చరణ్,బబ్లూ ఉన్నారు. ఆర్టీజియన్ ఉద్యోగి అకాల మరణంతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనపై సంబంధిత అధికారులు విచారణ జరుపుతున్నారు.

# లిక్కర్ వాహానానికి విద్యుత్ షాక్

హైదరాబాద్ రామంతాపూర్ లో కరెంట్ షాట్ ఆరుగురు వ్యక్తులు చనిపోయినా కూడా విద్యుత్ అధికారుల తీరు మారలేదు. రామంతపూర్ స్వీట్ నెంబర్ 8 లో లిక్కర్ డీసీఎం లో షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగాయి. కరెంట్ వైర్ లు కిందికి ఉండడం తో లిక్కర్ డీసీఎం పక్కా నుండి వెళ్ళడం తో ప్రమాదం జరిగింది. స్థానికుల సమాచారంతో ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలను అదుపు చేసారు. లిక్కర్ డీసీఎం లో ఉన్న లిక్కర్ బాటిల్స్ కొంతవరకు తగలబడ్డాయి....

# ప్రియుడి కోసం భర్తను చంపి

గుంటూరు, అక్టోబరు 1 వివాహేతర సంబంధాలు హత్యలకు దారితీస్తున్నాయి. పచ్చని కాపురంలో చిచ్చుపెడుతున్నాయి. తల్లిదండ్రుల్లో ఒకరు హత్యకు, మరొకరు జైలుకు వెళ్తుండటంతో పిల్లలు అనాథలు అవుతున్నారు. ఓ మహిళ ఆస్తి కోసం భర్తను ప్రియుడితో కలిసి హత్య చేయించింది. భర్త రోడ్డు ప్రమాదంలో చనిపోయాడని అందర్నీ నమ్మించే ప్రయత్నం చేసి, చివరికి అడ్డంగా దొరికిపోయింది. గుంటూరు ఎస్పీ వకుల్ జిందాల్ కేసు వివరాలు మీడియాకు వెల్లడించారు.సత్తెనపల్లి పట్టణానికి చెందిన లక్ష్మికి 15 సంవత్సరాల కిందట గుంటూరు రూరల్ మండలంలోని పెదపలకలూరుకు చెందిన ఆటో డ్రైవర్ గోవిందరాజుతో వివాహం జరిగింది. గోవిందరాజు కొన్నేళ్ల కిందట మద్యానికి అలవాటు పడ్డాడు. నిత్యం తాగి గొడవపడుతున్నాడని ఆరేళ్ల నుంచి లక్ష్మి తన భర్తకు దూరంగా ఉంటోంది. క్యాటరింగ్ పనులు చేస్తున్న పెర్నేటి వెంకటేశ్వర్లు (వెంకట్)తో మూడేళ్ల నుంచి సహజీవనం చేస్తోంది. ఈ క్రమంలో ఆస్తి కోసం భర్తను హత్య చేయాలని ప్లాన్ చేసిందితన భర్త గోవిందరాజుకు కోటిన్నర విలువైన ఇళ్లు, స్థలాలు ఉన్నాయని, అతడ్ని హత్య చేస్తే అవి మన సొంతం అవుతాయని ప్రియుడు వెంకటేశ్వర్లుకు చెప్పింది. లక్ష్మి ప్లాన్ తెలుసుకున్న ప్రియుడు వెంకట్ తన స్నేహితుడు షేక్ ఖాసిం సైదాతో కలిసి గోవిందరాజు హత్యకు ప్లాన్ చేశాడు. సెప్టెంబరు 18న గోవిందరాజుకు మద్యం తాగించి, సాతులూరులోని పెదరెడ్డిపాలెం సమీపంలో అతడిపై దాడిచేశారు. మొలతాడు తెంచి మెడకు బిగించి ఊపిరాడకుండా చేశారు. గోవిందరాజు స్పృహ తప్పడంతో చినిపోయాడనుకున్నారు. లక్ష్మి తన లవర్ వెంకటేశ్వర్లుకు ఫోన్ చేసి రోడ్డు ప్రమాదంలాగ చూపించాలని చెప్పింది. తరువాత గోవిందరాజును ఆటోలో తీసుకెళ్లి అబ్బూరులో రోడ్డు పక్కన పడేశారు. కొన ఊపిరి ఉన్నట్లు గుర్తించిన నిందితులు ఇనుప రాడ్‌తో కొట్టి, గొంతు పిసికి హత్య చేశారు. పెరేచర్ల-పలకలూరు రోడ్డు పక్కన మృతదేహాన్ని పారేసి వెళ్లిపోయారు. సెప్టెంబర్ 19న సమాచారం అందడంతో పోలీసులకు అక్కడికి చేరుకుని పరిశీలించారు. మొదట రోడ్డు ప్రమాదంగా భావించిన పోలీసులు, గోవిందరాజు మృతదేహాన్ని చూసి ఇది హత్యగా నిర్ధారించారు. మృతుని నాలుక బయటపెట్టి ఉందని హత్య అని భావించి మృతుడి భార్యను అదుపులోకి తీసుకుని విచారించగా నిజాలు వెల్లడయ్యాయి. ఆస్తి కోసం గోవిందరాజును హత్య చేసినట్లు అంగీకరించింది. హత్యకు ప్లాన్ చేసిన లక్ష్మిని, మరో ఇద్దరు నిందితుల్ని అరెస్ట్ చేశారు.

# అనంతపద్మనాభుడి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి: మెతుకు ఆనంద్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్ 1( ప్రజాబలం)**వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్,పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే లిడాక్టర్ మెతుకు ఆనంద్,దంపతులు దసరా బ్రహ్మోత్సవాల్లో భాగంగా వికారాబాద్ పట్టణం, ఆలంపల్లి లోని అనంతపద్మనాభ స్వామి ఆలయంలో నిర్వహించిన స్వామి వారి ప్రత్యేక పూజ, మంగళహారతిలిమరియు లిపెరుగు బసంతంలివేడుకల్లో పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలులిసమర్పించారు. ఈ సందర్భంగా ప్రజలు అన్ని కష్టాల నుండి బయటపడి, ఆరోగ్యం,



సంపద, ఆనందం మరియు శాంతి లభించేల చూడాలని ఆ పద్మనాభుడిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# దహన సంస్కారాలకు 15 వేల ఆర్థిక సాయం అందజేత.

## మానవత్వం ఇంకా మిగిలే ఉంది అని నిరూపిస్తున్న గొప్ప మనసున్న దాతలు.

## మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్.

**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** వేములవాడ రూరల్ మండలం బాలరాజు పల్లి గ్రామానికి చెందిన అక్కనపల్లి ప్రశాంత్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి తుదిశ్వాస విడిచాడు. దహన సంస్కారాలకు కూడా డబ్బులు లేని నిరుపేద కుటుంబం. మీ వంతు ఏదైనా సహాయం అందించండి





అని ప్రశాంత్ కుటుంబ సభ్యులు కోరడంతో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ మరియు ఇతర వాట్సాప్ గ్రూప్ లలో పోస్ట్ చేయడంతో దాతలు మానవత్వంతో స్పందించి, అందించిన విరాళాలకు ట్రస్టు ద్వారా మరికొంత డబ్బు కలిపి మృతుని తండ్రి మల్లయ్యకు 15000 రూపాయల దహన సంస్కారాలకు అందజేయడం జరిగిందని మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు.

మృతుని బంధువు నేదూరి రమేష్ మాట్లాడుతూ సమాచారం అందించిన మూడు గంటల లోపే ట్రస్ట్ వారు స్పందించి వాట్సప్ గ్రూపులలో పోస్ట్ చేసి దాతల నుండి విరాళాల రూపంలో జమ చేసిన రూపాయలను బుధవారం రోజున 15 వేల అందించిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ వారికి బాలరాజు పల్లి గ్రామం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు.

ఈ కార్యక్రమంలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు వేణు మాట్లాడుతూ దాతలు గొప్ప మనసుతో స్పందించి సహాయం అందించిన దాతలు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, వేణు, మొహమ్మద్ అబ్దుల్ రఫీక్, నే దూరి రమేష్, నే దూరి దేవరాజు, నే దూరి రాజు, నే దూరి బాబు, నే దూరి నరసయ్య పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో భక్తుల సందడి.

## విజయదశమి సందర్భంగా కిక్కిరిసిన భక్తులు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి బుధవారం రోజున భక్తుల రద్దీ పెరిగింది. బతుకమ్మ, దసరా పండుగ సెలవు రోజులు కావడంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి స్వామివారి దర్శనానికి వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. గర్భాలయ సన్నిధిలో భక్తులు కిక్కిరిసిపోవడంతో సామాన్య భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వెంటనే స్పందించిన రాజన్న ఆలయ కార్యనిర్వాహణాధికారి రమాదేవి స్వయంగా క్షేత్రస్థాయిలో క్యూలైన్లను పరిశీలించి దర్శనం కొరకు గంటల తరబడి వేచి ఉన్న భక్తులను త్వరితగతిన దర్శనమయ్యేలా తక్షణ చర్యలు చేపట్టింది. ఒకానొక సమయంలో ఆలయ కార్యనిర్వాణా అధికారి భక్తులను ముందుకు వెళ్లాలని సూచించి భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూసింది. అలాగే దర్శనం అనంతరం బయటకు వెళ్లే దారి నుండి దైవ దర్శనానికి ఎదురుగా ఎవరు లోనికి రాకుండా చూడాలని ఆలయ సిబ్బందితోపాటు ఎస్పీఎఫ్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేసింది. ఇట్టి చర్యతో క్యూ లైన్ లో ఉన్న భక్తులకు దర్శనం వేగవంతం అయింది.

# స్థానిక పోరులో కాంగ్రెస్ దే పై చేయి

- నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు.
- బీసీలను మోసం చేస్తున్న పార్టీలు బీజేపీ,బీఆర్ఎస్.
- ప్రభుత్వ పథకాలే మాకు ప్రాధాన్యం.
- హుజూరాబాద్ నియోజకవర్గంలోనీ అన్ని స్థానాలు గెలుస్తాం.



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు రక్ష అని ప్రణవ్ అన్నారు.రానున్న మూడు సంవత్సరాల్లో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి,ప్రజా పాలనను మరింత ముందుకు తీసుకెళ్తామని అన్నారు.

**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి అక్టోబర్ 1** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు,కామారెడ్డి డిక్లేరేషన్ లో చెప్పినట్టు బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేశామని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజూరాబాద్ లోని 5 ఎంపీపీ,5 జడ్పీటీసీ స్థానాలు,గ్రామాల్లో ఎంపీటీసీ,సర్పంచ్,వార్డు మెంబర్ స్థానాలను గెలుచుకుంటామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ధీమా వ్యక్తం చేశారు.బుధవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.ఆ దుర్గామాత ఆశీర్వాదం వలన ప్రతి ఒక్కరు ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.పదేళ్ల బిఆర్ఎస్,బీజేపీ పాలనకు 20 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని,20 నెలల్లో రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లలు, 200 యూనిట్ల ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, సన్నబియ్యం,రైతులకురుణమాఫీ, 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమచేశామని ఇది ప్రజా ప్రభుత్వ పని తీరుకు నిదర్శనం అని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో బీజేపీ,బిఆర్ఎస్ బీసీ డిక్లరేషన్ పట్ల ద్వంద్వ వైఖరి బయటపడుతుందని బయటికి మద్దతు ప్రకటిస్తూనే లోపయికారి ఒప్పందాలు కుదుర్చుకున్నాయని కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ 8 మంది ఎంపీలు ఉన్నా కూడా,రాష్ట్రపతి దగ్గర పెండింగ్లో ఉన్న బిల్లు గురించి మాట్లాడి ఎందుకు ఆమోదించడంలేదని ప్రశ్నించారు. పదేళ్ల పాటు పాలించిన బీఆర్ఎస్ పార్టీ కూడా రిజర్వేషన్ పెంచలేదని అన్నారు. ఇప్పుడు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉన్న కాంగ్రెస్ పార్టీకి క్రెడిట్ వస్తుందని ఇలా మాట్లాడుతున్నారని అన్నారు.స్థానిక పోరులో కాంగ్రెస్ పార్టీదే పై చేయి అని స్పష్టం చేశారు.

ఎమ్మెల్సీగా,విప్ గా,ఎమ్మెల్యేగా హుజురాబాద్ కి కౌశిక్ రెడ్డి చేసింది శూన్యం..

పార్టీ ఇంచార్జిగా తాను హుజూరాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ఇప్పటికే పలుమార్లు చెప్పానని,దానికి అనుకూలంగా ఎస్డిఎఫ్ నిధులతో ప్రిసైడింగ్ కాపీలు ఇచ్చామని, హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలకు చెరో 15కోట్లు మంజూరు చేపించామని, ఆ నిధుల ద్వారా పట్టణాల్లోని సీసీ రోడ్,డ్రైనేజ్ వ్యవస్థ అభివృద్ధికి శ్రీకారం చూపెడుతామని అన్నారు.ఉప ఎన్నికల తర్వాత నియోజకవర్గానికి కౌశిక్ రెడ్డి చేసింది,తీసుకొచ్చింది సున్నా అని,ఏం నిధులు తీసుకొచ్చారో తెలపాలని డిమాండ్ చేశారు. పదేళ్లలో ఒక్క డబుల్ బెడ్ రూం ఇళ్లు ,రేషన్ కార్డు ఇయ్యనందుకు బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలా అని ప్రశ్నించారు?

ప్రజా పాలనలో ప్రజా ఆశీర్వాదం కాంగ్రెస్ నాయకులపై ఉంటుంది.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా అభివృద్ధి దిశగా,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రతి ఇంటికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నామని,వాటి అమలులే

## ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలి

## మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 01 :** మంచిర్యాల 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలలో రాజకీయ పార్టీలు,అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలని బుధవారం మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.ఆ క్రమంలో చూస్తే..జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి అధికారులు,రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడుతూ..పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి తూ.చ.తప్పకుండా అమలు చేయాలని తెలిపారు.సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని 16 జెడ్ పి టి సి,129 ఎం పి టి సి స్థానాలకు 2 విడతలలో,306 సర్పంచ్,2 వేల 680 వార్డు సభ్యుల స్థానాలకు 3 విడతలలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని,నోడల్ అధికారులు,రిటర్నింగ్,సహాయ రిటర్నింగ్,ప్రిసైడింగ్,సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల సంబంధిత శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు.మండల స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కొరకు మండల తహసిల్దార్లను నోడల్ అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు.

## జోగిపేట లోని శ్రీ దుర్గాభవాని మండపంలో మాజీ శాసనసభ్యులు

## చంటి క్రాంతి కిరణ్ పూజలు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 01 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా, అందోల్ మండల కేంద్రమైన జోగిపేటలో పబ్బతి హనుమాన్ దేవాలయం వద్ద, స్నేహ,సిరి,మాత, యూత్ ఆధ్వర్యంలో నెల కల్పిన, శ్రీ భవాని మాత మంటపంలో, మంగళవారం మాజీ శాసనసభ్యులు, చంటి క్రాంతి కిరణ్, మాజీ డిసిసిబి వైస్ చైర్మన్, పి, జయపాల్ రెడ్డి, పూజా కార్యక్రమాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బీ ఆర్ఎస్ నాయకులు డి,బి, నాగభూషణం, మాజీ ఎంపీపీ,బాలయ్య, పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మీకాంతరెడ్డి, నాయకులు లింగ గౌడ్, చాపల వెంకటేశం, మాచర్ల విజయకుమార్, శంకరయ్య, జి,శ్రీనివాస్,కరుణాకర్, షటికే రాజు,దాసరి దుర్గేష్, మొగులయ్య దిలీప్ జెన్, రమణ నీరుడి లక్ష్మణ్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు, వీరికి ఉత్సవ కమిటీ నిర్వాహకులు, పులుగు గోపాల్ సన్మానం చేశారు, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, భవాని మాత, దుర్గాదేవి, చల్లని కృపాకటాక్షాలు, అందోల్ నియోజకవర్గం ప్రజలపై ఉండాలని, అమ్మవారిని కోరుకున్నారు, స్నేహ,సిరి, మాత యూత్, సభ్యులు ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు, మాత యూత్ సభ్యులు పాల్గొన్నారు, ఈరోజు అమ్మవారు దుర్గ భవాని దేవి అలంకరణలో, భక్తులకు దర్శనం ఇచ్చారు, ప్రతిరోజు భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యి, అమ్మవారి దర్శనం చేసుకుని, తీర్థప్రసాదాలు, అన్న ప్రసాదాలు స్వీకరిస్తున్నారు...






Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449 Email;prajaabalamnews@gmail.com